ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

15-9-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 226, పేజీలు : 10+4 వెల : 6.50


బ్రిటన్ రాణి అంత్యక్రియలకు హాజరుకానున్న రాష్ట్రపతి 5లో

ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి కుట్ర మంతనాలు: కేజ్రీవాల్

# ఆ భూములు 'ఉదాసీన్'వే



## కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ఉన్న 540.30 ఎకరాలపై పూర్తి హక్కు మఠానిదే: సుప్రీం కోర్టు

### రూ.15 వేల కోట్ల భూమిపై ఇక దేవాదాయ శాఖదే అధికారం: తుది తీర్పు వెల్లడించిన అత్యున్నత న్యాయస్థానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం నడిబొడ్డున కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఉన్న అత్యంత విలువైన 540.30 ఎకరాల స్థలంపై పూర్తి హక్కులు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఉదాసీన్ మఠంవే అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ భూముల విలువ రూ.15వేల కోట్లు. ఉదాసీన్ మఠం వర్సెస్ గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ కేసులో ఈ మేరకు సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. కాగా, కూకట్‌పల్లిలో ఉన్న భూములపై హక్కులు దేవాదాయ శాఖలో ఉన్న ఉదాసీన్ మఠంకే చెందుతాయని సుప్రీం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మంత్రి ఇంద్రకరణ్ హర్షం వ్యక్తం చేశారు. విలువైన భూములను కాపాడేందుకు సుదీర్ఘ పోరాటం చేసిన న్యాయవాదులను ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అభినందించారు. కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఉన్న ఉదాసీన్ మఠం భూములను 1964, 1966, 1969, 1978లో నాలుగు దఫాలుగా బఫర్ జోన్‌లో ఉన్న గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్‌కు 99 సంవత్సరాల కాల వ్యవధికి లీజుకిచ్చింది. అయితే బఫర్ జోన్‌లో ఉన్న ఈ భూముల్లో గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ 538 ఎకరాల విస్తీర్ణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించింది. దీన్ని సవాల్ చేస్తూ ఉదాసీన్ మఠం దేవాదాయ శాఖ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఈ పిటిషన్ విచారించిన ట్రిబ్యునల్ 2011 సంవత్సరంలో గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఇచ్చిన లీజును రద్దు చేసింది. ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ హైకోర్టులో రిటన పిటిషన్ దాఖలు చేయగా 2013లో ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీన్ని సవాలు చేస్తూ గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, 2013లో స్టేటస్ కో పాటించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు రాగా, గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ సుప్రీం కోర్టు తీర్పును వెలువరించింది. సుప్రీం కోర్టు తీర్పు పట్ల దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ≫2

## ఎపి మాజీ ఎంపి కొత్తపల్లి గీత చంచల్‌గూడ జైలుకు



### పంజాబ్ నేషనల్ బ్యాంకుకు కోట్లల్లో టోకరా

### ఆమె భర్త కోటేశ్వరరావుకు ఐదేళ్ల శిక్ష

### ఇద్దరు పిఎన్‌బి బ్యాంకు అధికారులకూ జైలు

**హైదరాబాద్, (సైదాబాద్) సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) నుంచి బడా కంపెనీ పేరిట 42.79 కోట్ల రూపాయల భారీ రుణం తీ సుకుని, వాటిని దారి మళ్లించడంతో పాటు బ్యాంకుకు రుణాన్ని తిరిగి చెల్లించనందుకు ఎపిలోని అరకు పార్లమెంట్ మాజీ ఎంపి కొత్తపల్లి గీత, ఆమె భర్త రామకోటే శ్వరరావుతో పాటు పిఎన్‌బి అధికారులు ఇద్దరికి సిబిఐ కోర్టు జైలు శిక్ష విధించింది. మంగళవారం సాయంత్రం వీరికి కోర్టు జైలు శిక్ష విధించగా వెనువెంటనే సిబిఐ అధికారులు గీత దంపతులతో పాటు పిఎన్‌బి అధికారులను అరెస్టు చేశారు. ఇందులో గీత ఆరోగ్యం బాగాలేక పోవడంతో మంగళవారం రాత్రి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యం అందించి బుధవారం మధ్యాహ్నం చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించగా ఆమె భర్త రామకోటేశ్వరరావుతో పాటు పిఎన్‌బి అధికారులు ఇద్దరిని మంగళవారం రాత్రే చంచల్‌గూడ జైలుకు తరలించారు. వివరాలు ఇలావున్నాయి. జాతీయ బ్యాంకుల నుంచి చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు కోట్లాది రూపాయల రుణం తీసుకుని, వాటిని తిరిగి చెల్లించకుండా చేతులెత్తేస్తున్న ఘటనలు ఇ టీవల కాలంలో దేశ వ్యాప్తంగా అనేకం వెలుగు చూడడం తెలిసిందే. ఇందులో కొందరికి కోర్టులు శిక్షలు విధించడంతో జైలుపాలుకాగా ఇంకొందరు విచారణను ఎదుర్కొ ంటుండడం విదితమే. ఇటువంటి ఘటన ఉమ్మడి ఎపిలో మరొకటి వెలుగు చూసింది. ఎపిలోని అరకు పార్లమెంట్ స్థానానికి 2014లో ఎంపిగా వైకాపా తరపున ఎ న్నికైన కొత్తపల్లి గీత ఆ తరువాత తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారు. ఇదే సమయంలో తన భర్త రామకోటేశ్వరరావుతో కలిసి విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెని ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ పేరిట హైదరాబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి 2014లోనే 42.79 కోట్ల రూపాయలు రుణం తీసుకున్నారు. ఎంపిగా తన పలుకుబడి ఉపయోగించిన గీత ఆ బ్యాంకు నుంచి సులభంగానే రుణం పొందారు. అంతవరకు భాగానే వున్నా తీసుకున్న రుణాన్ని ఎందుకోసం వినియోగించాలో...? అందుకోసం ఖర్చు చేయకుండా దానిని దారి మళ్లించారు. ఇదే సమయంలో కిస్తులు కూడా బ్యాంకుకు చెల్లించలేదు. కాగా ఈ గోల్‌మాల్ వ్యవహారంలో బ్యాంకుకు చెందిన జయ ప్రకాషన్ అలియాస్ రాజ్ కుమార్, అరవిందాక్షన్‌లు గీత దంపతులకు సహకరించి దండిగా కమీషన్లు తీసుకున్నారు. అయితే 2015లోగీతదంపతులకు రుణంఇచ్చిన పంజాబ్‌నేషనల్‌బ్యాంకు ఉన్నతాధికారులకు ≫2

# కష్టాల్లో ఖజానా



## ఆశాజనకంగా లేని ఆదాయం

## వెంటాడుతున్న ఆర్థిక సమస్యలు

## అత్యవసరాలకే నిధుల విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి. ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ బిఎం)లో భాగంగా కేంద్ర ఆంక్షలు విధించడంతో దాని ప్రభావం రాష్ట్ర ఖజానా పై తీవ్రంగా చూపుతోంది. దీనికితోడు రాష్ట్ర ఆదాయం కూడా ఆశాజనకంగా కనిపించడం లేదు. మరోపక్క సాధారణ ఎన్నికలు దగ్గరపడున్న నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీల అమలు, ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు సమకూర్చడం పెద్ద సవాలుగా నిలిస్తోంది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో బాండ్ల వేలం ద్వారా 53 వేల కోట్ల రూపాయల మేర రుణాలు సేకరించాలనే లక్ష్యానికిగాను, ఎఫ్ఆర్‌బిఎం ఆంక్షల నేపథ్యంలో అందులో 15 వేల కోట్ల రూపాయలకు కోత పడింది. అంతేకాకుండా వివిధ కార్పొరేషన్ల పేరుతో చేయాలనుకున్న అప్పులు సైతం పూర్తిగా బంద్ అయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకూ తీసుకున్న అప్పు 18,500 కోట్ల రూపాయలకు చేరింది. ఇంకా 19,500 కోట్ల రూపాయలకే ఆస్కారం ఉంది. మరోపక్క ఈ ఆర్థిక సంవత్సరంలో 1.93 లక్షల కోట్ల రూపాయల మేర రెవెన్యూ అంచనా వేయగా నాలుగు నెలల్లో 25 శాతం మేర 48,663 కోట్ల రూపాయలు ఖజానాకు రాగా, బడ్జెట్ అంచనాల్లో 25.36 శాతం చొప్పున 55,538 కోట్ల రూపాయలు వ్యయం అయ్యాయి. ఇందులో రెవెన్యూ వ్యయం 51,599 కోట్ల రూపాయలుగా ఉంది. మూలధన వ్యయం కేవలం 3,938 కోట్ల రూపాయలు కావడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ గ్రాంట్ల రూపంలో కేంద్రం నుండి 41 వేల కోట్ల రూపాయలు వస్తాయని భారీ అంచనాలు వేయగా, ఇందులో తీవ్ర నిరాశే ఎదురైంది. ఈ ఆర్థిక సంవత్సం మొదటి నాలుగు నెలల్లో కేవలం 4.85 శాతం మేర 1,988 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. అలాగే రాష్ట్ర పన్నుల ఆదాయం అంచనాల్లో 31 శాతం సమకూరింది. గ్రాంట్ల అంచనాల్లోన 5 శాతం లోపు మాత్రమే ఉండగా, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా 21 శాతం మాత్రమే ఉంది. ఇదే సమయంలో పన్నేతర ఆదాయం 29 శాతానికి చేరింది. బడ్జెట్‌లో పన్నుల ఆదాయం 1.26 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేయగా, జూలై నెలాఖరు వరకూ 39 వేల కోట్ల రూపాయలు సమకూరాయి. జీఎస్టీ ద్వారా 12,986 కోట్ల రూపాయలు, రిజిస్ట్రేషన్లపై 4,910 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను 10,083 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ ద్వారా 5,777 కోట్ల రూపాయలు ఖజానాకు చేరాయి. పన్నేతర ఆదాయం 25 వేల కోట్ల రూపాయలు వస్తాయని అంచనా వేయగా, 7,432 కోట్ల రూపాయలు సమకూరింది. ఇక కేంద్ర పన్నుల్లో వాటాగా 12 వేల కోట్ల రూపాయలకు 2,867 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. దీంతో ఇప్పటికే ప్రారంభించిన దళిత బంధు, రైతు బంధు, పంట రుణాల మాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, డబుల్ బెడ్ రూం వంటి వాటికి పెద్ద ఎత్తున నిధుల సమస్య ఏర్పడింది. ఈ విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిక్కుల్లో పడడంతో ఖర్చుల విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. అత్యవసర అవసరాలు, పథకాలకు మాత్రమే నిధులు ఖర్చు చేయాలని ఆర్థిక శాఖ ఇటీవల అంతర్గతంగా అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. నాన్ ఫోకల్ అని భావించే అవసరాలక, శాఖలకు, పనులకు మాత్రం నిధులు విడుదల ఉండదని స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది.

## 16న అమిత్‌షా రాక

### అదే రోజు ప్రభాస్‌తో భేటీ

### 17న జాతీయ జెండా ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 14:** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వజ్రోత్సవ వేడుకలను బిజెపి ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ వేడుకలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. సెప్టెంబర్ 16న అమిత్‌షా హైదరాబాద్ చేరుకుంటారు. అదే రోజు బిజెపి రాష్ట్ర నాయకులతో సమావేశం అవుతారు. సాయంత్రం దివంగత సినీనటుడు, మాజీ కేంద్ర మంత్రి కృష్ణంరాజు కుటుంబ సభ్యులను అమిత్‌షా పరామర్శించనున్నారని సమాచారం. ≫2

### మునుగోడు ఉప ఎన్నిక వరకే టిఆర్ఎస్‌తో పొత్తు

#### సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు14:** నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీకి త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో సిపిఎం, సిపిఐలు అధికారపార్టీ టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిన సంగతి ≫2

# నాకేదైనా జరిగితే బాధ్యత కెసిఆర్‌దే


### నమ్మిన సిద్ధాంతాన్ని వదలను

### కెసిఆర్‌ను ఓడించే దాకా నిద్రపోను: ఈటల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు14:** స్పీకర్‌ను ఉద్దేశించి 'మరమనిషి' అంటే సిఎం కెసిఆర్‌కు అంత కోపం ఎందుకని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కెసిఆర్ ఈనేకల మాటలు అన్నారని, వాటి సంగతేంటని ప్రశ్నించారు. ఆయన తిట్లే తెలంగాణలో మాట్లాడే భాషనా? అని ప్రశ్నించారు. కెసిఆర్ చెప్పే ప్రతి మాటా అబద్ధమేనని ఈటల వ్యాఖ్యానించారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'బిఎసీ సమావేశానికి బిజెపి ఎమ్మెల్యేలను పిలువలేదని, ఆ విషయంపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు అడిగితే స్పీకర్ ≫2



బుధవారం మీడియాతో ఈటల రాజేందర్




ప్రపంచంలో

మొత్తం బాధితులు 61.50 కోట్లు

మరణాలు-65.21 లక్షలు

దేశంలో

తాజా కేసులు - 5096

మరణాలు - 19

రాష్ట్రంలో కొత్తగా

**116 కేసులు**

మృతులు జీరో

2లో

## రూబీ హోటల్ దుర్ఘటన కేసు: యజమాని రంజిత్ సింగ్ సహా

# నలుగురి అరెస్టు



**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్ అగ్నిప్రమాద దుర్ఘటనలో హోటల్ యజమాని, అతని కుమా రుడితో సహా నలుగురిని పో లీసులు అరెస్టు చేశారు. సోమవారం రాత్రి సంభవించిన ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించడం, మరో ఎనిమిది మంది గాయప డడం తెలిసిందే. హోటల్ వున్న భవనంలో మొదటి అంతస్తుతో పాటు సెల్లార్‌లో ఎలక్ట్రిక్‌స్కూటర్లు పెద్దసంఖ్యలో ≫2






ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి కేథరిన్ కొలొన్నా బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

### గోవాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

# బిజెపిలోకి జంప్

## 'హస్తం'లో విభేదాలే కారణం!

**పనాజీ, సెప్టెంబరు 14:** గోవాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఈ యేడాదే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి గట్టిపోటీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మనుగడ కోసం పోరాడే పరిస్థితికి దిగజారింది. హస్తం పార్టీలో తలెత్తిన్న గ్రూపు విబేధాలు దీనికి కారణమైనట్లు చెబుతున్నారు. అదే సమయంలో అధికార భారతీయ జనతా పార్టా చేపట్టిన ఆపరేషన్ ఆకర్షకు లోనయ్యారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. మూకుమ్మడిగా కాషాయ కండువాను కప్పుకోవడానికి సిద్ధపడ్డారు. ఈయేడాది గోవా అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బిజెపి మరోసారి అధికారాన్ని అందుకున్న విషయం విదితమే. మొత్తం 40 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి 20 సీట్లను గెలుచుకోగలిగింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 21 మంది సభ్యుల బలం కావాల్సి ఉంటుంది. మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు, ముగ్గురు స్వతంత్రులు బిజెపికి మద్దతు పలికారు. దీనితో మేజిక్ ఫిగర్‌ను దాటింది బిజెపి. ప్రమోద్ సావంత్ వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ తన మిత్రపక్షంతో 12 సీట్లకు పరిమితమైంది. ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, రెండు చొప్పున సీట్లను గెలుచుకున్నాయి. ఈ ఓటమి కాంగ్రెస్ పార్టీని కుదేల్ చేసింది. మిత్రపక్షాలతో కలిసి పూర్తిస్థాయిలో మెజారిటీ ఉన్నప్పటికీ, బిజెపి ఆపరేషన్ ఆకర్షను కాంగ్రెస్‌పై ప్రయోగించింది. ఉన్న 11 మందిలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలను పార్టీలోకి చేర్చుకోబోతోంది. సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి అభ్యర్థి కూడా పార్టీ ఫిరాయించనున్నారు. సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి దిగంబర్ కామత్, మైఖెల్ లోబో, డెలిలా లోబో. రాజేష్ ఫల్‌దేశాయ్, కేదార్ నాయక్, సంకల్ప్ అమోంకర్, అలెక్జో సెక్వైరా, రుడాల్ఫ్ ఫెర్నాండెజ్ కాషాయ కండువాను కప్పుకోనున్నారు. ఈ మేరకు వారు బుధవారం ఉదయం శాసన సభ ఆవరణలో స్పీకర్, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ను కూడా కలిశారు. పార్టీ ఫిరాయిండానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు బిజెపి గోవా చీఫ్ సదానంద్ షెట్ తనావదే తెలిపారు. గోవా అసెంబ్లీ ఎన్నికలకుముందు కాంగ్రెస్ అభ్యర్థులు ఒక దేవాలయం, ఒక చర్చిలో చేసిన ప్రమాణాలనుస్త్రావించగా కాంగ్రెస్‌నేత మాజీ సిఎం దిగంబర్‌కామత్ వింతైన సమాధానం ఇచ్చారు. తాను ఆ దేవాలయానికి వెళ్లి ఆ దేవుడిని ఏంచేయాలనిమళ్లీ అడిగానని, ఆదేవుడు ఏది మంచిదని అనిపిస్తే అదే చేయి అని సూచించారని, అందువల్లనే ప్రతిజ్ఞను అధిగమించి పార్టీని మారినట్లు వెల్లడించారు. దిగంబర్‌కామత్ మరో ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోకలిసి అధికార బిజెపిలో చేరిపోయిన సంగతి తెలిసిందే. దీనితో 40 మంది సభ్యులున్న అసెంబ్లీలో శతాధిక వర్ష పార్టీ రూపురేఖలు లేకుండాపోయింది. 2019లో కూడా 15 మంది గోవా కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో పది మంది బిజెపిలో రాత్రికిరాత్రేచేరుతున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే.

# బాధ్యత కెసిఆర్‌దే

≫ సమాధానం చెప్పలేదన్నారు. బిజెపి సభ్యుల హక్కులను స్పీకర్ కాల రాశారని, ప్రజల సమస్యలపై సభలో ఎవరూ మాట్లాడకూడదా? బిఏసీలో సిఎం ఇచ్చిన అజెండానే సభలో అమలు చేశారన్నారు. శాసనసభలో ప్రజాసమస్యలు ప్రస్తావించే అవకాశంఇవ్వాలని కోరానని, ఆ ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. రైతుల సమస్యలపై టిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం సభలో చర్చించేదన్నారు. నిరుద్యోగ సమస్యపై సభలో ఒక్కరూ మాట్లాడలేదన్నారు. గొల్లకురుమలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అన్ని పార్టీలు,సభ్యుల హక్కులను స్పీకర్ కాడాలని చెప్పారు. సభలో తప్పు ఎవరిదో ప్రజలందరికీ తెలుసునన్నారు. గతంలో రెక్కీ నిర్వహించినన్ను చంపుతానని బెదిరించినప్పుడే తాను భయపడలేదని, నాకు, నా కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా పూర్తి బాధ్యత సిఎం కెసిఆర్ వహించాల్సిందేనని చెప్పారు. నాపై దాడి జరిగితే అది యావత్ తెలంగాణపై జరిగిన దాడిగా భావిస్తామని, 24 గంటలూ స్వేచ్ఛగా,ఒంటరిగా తిరగగలిగే శక్తి ఉన్నవాడిని నేను,చావుకు భయపడేది లేదు. ఎన్ని బెదిరింపులు వచ్చినా, ఎంత ఒత్తిడి చేసినా..నమ్మిన సిద్ధాంతాన్ని వదలకుండా సాగుతున్నాను' అని ఈటల అన్నారు. గతంలో నయీం ముఠా బెదిరించినప్పుడే భయపడలేదని, ఇప్పుడు కెసిఆర్‌కు ఎలా భయపడతానని అన్నారు. హుజురాబాద్‌లో విచ్చిలవిడిగా గన్ లైసెన్స్‌లు ఇచ్చారని ఆరోపించారు. కెసిఆర్ ఓడించే వరకు నిద్రపోనంటూ బిజెపి ఎమ్మెల్యే శపథం చేశారు. అవసరాలకోసం కెసిఆర్‌తో ఎమ్మెల్యేలు ఉన్నారని, కొన్ని రోజులు ఆగితే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజెపిలోకి క్యూ కడతారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అనిపేర్కొన్నారు. సంస్కార హీనుడు, అబద్దాల కోరు చండాలంగా మాట్లాడే వ్యక్తి కెసిఆర్ మాత్రమే అంటూ విరుచుకుపడ్డారు. షర్మిల భాషపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయడం దిక్కుమాలిన చర్య అని వ్యాఖ్యానించారు. వ్యక్తికి కాదు, ప్రధాని కుర్చీకి గౌరవం ఇవ్వాలని భట్టిని ఉద్దేశించి అసెంబ్లీలో కెసిఆర్ అనలేదా? అని ప్రశ్నించారు. సభ జరుగుతున్న తీరును కాంగ్రెస్ ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు. రైతుల సమస్యలు ప్రతిపక్షం కాంగ్రెస్‌కు పట్టదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్‌కు దమ్ముంటే ప్రజా తీర్పును కోరటానికి రావాలని సవాల్ విసిరారు. కెసిఆర్‌ను ఓడించే వరకు నిద్రపోనంటూ ఆయన శపథం చేశారు. ప్రజలు హుజురాబాద్‌లో కెసిఆర్‌ను తిరస్కరంచి సభలోకి నన్ను పంపారని,అటువంటిది తనను సభ నుంచి వెళ్లగొట్టారని ఆయన మండిపడ్డారు.

# 16న అమిత్‌షా రాక

≫ హీరో ప్రభాస్‌తో అమిత్‌షా ప్రత్యేకంగా భేటీ కానున్నారని తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవల మునుగోడు సభకు హాజరైన అమిత్‌షా.. జూనియర్ ఎన్టీఆర్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే.
హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన వజ్రోత్సవ వేడుకలను నిర్వహించేందుకు బిజెపి భారీగా ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 17న ఉదయం 8 గంటలకు జాతీయ జెండాను అమిత్‌షా ఆవిష్కరించనున్నారు. విమోచన వజ్రోత్సవ వేడుకలను విజయవంతంగా జరిపేందుకు బిజెపి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తోంది.
అదే రోజున తెలంగాణ జాతీయ సమైక్యత దినంగా పాటించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి కెసిఆర్ ప్రసంగించనున్నారు.

# ఆ భూములు 'ఉదాసీన్'వే

≫ హర్షం వ్యక్తం చేశారు. విలువైన భూములను కాపాడేందుకు సుదీర్ఘ పోరాటం చేసిన దేవాదాయ శాఖ అధికారులు, దేవాదాయ శాఖ తరఫున వాదించిన న్యాయవాదులను అభినందించారు. దేవుడి మాన్యం భూములపై పూర్తి హక్కు దేవాదాయ సంస్థలకు మాత్రమే చెందుతాయనీ, సుప్రీం కోర్టు మరోసారి స్పష్టం చేసిందనీ, ఇదే స్ఫూర్తితో ఆక్రమణలో ఉన్న దేవాదాయ శాఖ భూములను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. వివిధ న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తాజా తీర్పు అనుసరించి త్వరితగతిన పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపాలని సూచించారు. కాగా, సుప్రీం కోర్టు తీర్పు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలోని ఉదాసీన్ మఠానికి హక్కులు వచ్చిన భూముల విలువ సుమారు రూ.15,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

# యజమాని రంజిత్ సింగ్ సహా నలుగురి అరెస్టు

≫ వుండడం, వీటిలోని లిథియం బ్యాటరీలు పేలడం తో ప్రమాదం చెలరేగడం విదితమే. ఈ ఘటనపై విచారణ చేబట్టిన అగ్నిమాపక శాఖ, పోలీసు విభాగం వేరు వేరుగా సర్కా రుకు నివేదికలు అందించాయి. ఈ ఘట నలో భవనం, హోటల్, ఎలక్ట్రిక్ స్కూటర్ల నిర్వాహకుడు అయిన రంజి త్ సింగ్ బగ్గా నిర్లక్ష్యం వుందని పోలీసులు నిర్ధారించగా ఇదే విషయాన్ని అగ్నిమాపక శాఖ కూ డా తేల్చింది. దీంతో దీనిపై పోలీసులు రంజిత్ సింగ్ బగ్గాతో పాటు అతని కుమారుడు లాడ్జి యజమాని అ యిన సునీత్ సింగ్. ఎలక్ట్రిక్ స్కూటర్లకు మేనేజర్‌గా వున్న సుదర్శన్ నాయుడు, లాడ్జిలో క్యాషియర్‌గా వున్న జైపాల్ సింగ్‌పై ఐపిసి 304 (2), 324, పేలుడు పదార్థాల చట్టం సెక్షన్ 9 కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో రంజిత్ సింగ్‌ను మంగళవారం అరెస్టు చేయగా అతని కుమారుడు సునీత్ సిం గ్‌తో పాటు సుదర్శన్ నాయుడు, జైపాల్ సింగ్‌ను బుధవారం అరెస్టు చేశారు. వీ రిని మార్కెట్ పోలీసులు తమ అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం వారిని విచారణ చేస్తున్నారు. గురువారం నా డు వీరిని రిమాండుకు తరలించే వీలుంది.



బుధవారం న్యూఢిల్లీలో జరిగిన స్వరాజ్ అవార్డ్స్ ప్రదాన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి తోమర్ ప్రభృతులు

# చంచల్‌గూడ జైలుకు

≫ ఈ విషయం తెలియడంతో దీనిపై అంతర్గతంగా విచారణ చేయగా మొత్తం బండారం రట్టయ్యింది. ఇందులో తమ బ్యా ంకు అధికారుల హస్తం కూడా వుండడంతో వారు షాక్‌కు గురై ఈ వ్యవహారంపై వెంటనే బెంగళూరు సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సిబిఐ అధికారులు గీత దంపతులతో పాటు బ్యాంకు అధికారులు అరవిందాక్షన్, జయప్రకాషన్‌లపై ఐపిసి 120 (బి), 420, 458, 458, 421, 13 (2) రెడ్‌విత్ 1 (సి) సె క్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో అప్పట్లో గీత దంపతులు ముందస్తు బెయిలు తీసుకోగా బ్యాంకు అధికారులు ఇద్దరు అరెస్టయి బెయిలు పొందారు. దీని పై 2015లో సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును ఏడేళ్ల పాటు విచారించిన నాంపల్లిలోని సిబిఐ న్యాయస్థానం మంగళవారం సాయంత్రం తన తీర్పును వెలువరిస్తూ బ్యాంకు నుంచి నిధులు కొల్లగొట్టినందుకు గీత దంపతులకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు తలా లక్ష రూపాయల జరిమానాను విధించింది. దీంతో పాటు ఈ గోల్‌మాల్‌లో పాలుపంచుకున్న పంజాబ్ నేషనల్ బ్యాంకు అప్పటి అధికారులు జయప్రకాషన్, అరవిందాక్షన్‌లకు తలా ఐదేసి సంవత్సరా ల జైలు శిక్షను కోర్టు విధిం చింది. ఇదే సమయంలో గీత దంపతులు స్థాపించిన విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌కు రెండు లక్షల రూపాయల జరిమానా విధించింది. ఈ కేసులో దోషులుగా తేలిన వారిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని న్యాయస్థానం ఆదేశించడంతో హైదరాబాద్‌లోని సిబిఐ అధికారులు వేగంగా స్పందించి హైదరాబాద్‌లో నే వున్న గీత దంపతులతో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంకు అప్పటి అధికారులు జయప్రకాషన్, అరవిందాక్షన్‌లను వెంటనే అరెస్టు చేశారు. ఇందులో గీత భర్త రామకో టేశ్వరరావుతో పాటు జయప్రకాషన్, అరవిందాక్షన్‌లను వెంటనే ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల తరువాత నేరుగా చంచల్‌గూడ జైలుకు రాత్రి పది గంట ల సమయంలో తరలించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా జైలు అధికారులు రాత్రి సమయం అయినా దోషులను లోపలికి అనుమతించారు. కాగా ఇదే కేసులో జైలు శిక్ష పడిన మాజీ ఎంపి గీతను సిబిఐ అధికారులు మంగళవారం రాత్ర ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా ఆమె కొంత అనారోగ్యంతో బాధపడుతుండడంతో అక్కడే చికిత్స అందించారు. బుధవారం మధ్యాహ్నం చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు. కాగా గీతకు మహిళా జైలులో సిటి (శిక్ష పడ్డ ఖైదీ) నంబర్ 2499 కేటాయించారు. ఆమెను అందరు ఖైదీల్లాగానే సాధారణ బ్యారక్‌లో వుంచామని, ప్రత్యేక సెల్ ఏదీ ఇవ్వలేదని మహిళా జైలు అధికారులు తెలిపారు. మరోవైపు గీత దంపతుల తరపున వారి తరపు న్యాయ వాదులు హైకోర్టులో బుధవారం బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు కొత్తపల్లి గీత 2014లో వైకాపా తరపున ఎంపిగా గెలిచినా ఎక్కువ కాలం ఆ పార్టీలో వుండలేదు. మొదట తెలుగు దేశం పార్టీకి దగ్గరైనా ఆ తరువాత 2018లో జనజాగృతి పేరిట ఓ పార్టీని స్థాపించారు. అనంతరం ఈ పార్టీని బిజెపి లో విలీనం చేశారు.

# వారం - వర్జ్యం

**15-9-2022 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
కృష్ణ పక్షం, కార్తె ఉత్తర
పంచమి మ.12-05; భరణి ఉ.10-07
వర్జ్యం రా.10-58 ల 12-39
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48ల 3-36వ

# వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబంలో కలతలకు అవకాశం.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. వృధా ఖర్చులను నియంత్రించడం మంచిది.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**తుల:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. నూతన వాహన యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. అనుకోని ధన లాభ సూచన.

**ధనుస్సు:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**మకరం:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**కుంభం:** వాక్చాతుర్యంతో పనులు పూర్తి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 116

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు14:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 116 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,36,297పాజిటీవ్ కేసులు నమోదయ్యా యి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్ప టివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 10,708మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,75,22,692మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,31,378మంది కోలుకోగా (99.41 శాతం) బుధవారం 152 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 808కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 49కరోనా పాజిటీవ్‌కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో3, భద్రాద్రి కొత్తగూ డెంలో 2, జగిత్యాలలో1, పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# మునుగోడు ఉప ఎన్నిక వరకే టిఆర్ఎస్‌తో పొత్తు

≫ తెలిసిందే. ఈ క్రమంలో ఆ పార్టీలపై వివిధ వర్గాల నుంచి వినిపిస్తున్న విమర్శలపై తాజాగా సిపిఎంతెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పందించారు. టిఆర్ఎస్‌తో పొత్తు తాతాల్కికమేనని ఆయన అన్నారు. టిఆర్ఎస్‌తో పొత్తు మునుగోడు ఉప ఎన్నికల వరకు మాత్రమేనని తమ్మినేని తెలిపారు. కాంగ్రెస్ అంటే తమకేమీ కోపం లేదన్న తమ్మినేని... అదే సమయంలో టిఆర్ఎస్ అంటే తమకేమీ ప్రేమ లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.టిఆర్ఎస్,బిజెపిల మధ్యే ప్రధాన పోటీ జరుగుతున్న నేపథ్యంలోనే టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు.

# మాజీ మంత్రి నారాయణకు హైకోర్టు ముందస్తు బెయిల్

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అసైన్డ్ భూముల కేసులో మాజీ మంత్రి పొంగూరు నారాయణకు హైకోర్టు ముందస్తు బెయిల్‌ను ఇచ్చింది.అసైన్డ్ భూముల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని సీఐడి అధికారులు నారాయణపై కేసు నమోదు చేసారు.ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.నారాయణ ఆరోగ్యం సరిగ్గా లేనందున ఆయన చికిత్స నిమిత్తం విదేశాలకు వెళ్ళాల్సి వస్తోందని ఈ పిటిషన్‌లో ఆయన తరుపు న్యాయవాది హైకోర్టుకు వివరించారు.అందువలన ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.దీంతో ఏపీ హైకోర్టు ధర్మాసనం నారాయణకు మూడు నెలల ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.ఈ ఉత్తర్వులు రావడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకు సిఐడి అధికారులు ముందుకు వెళ్ళలేదు,అయితే కేసులో ఇటీవల అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేసారు.

# రూ.200కోట్ల కేసులో విచారణకు జాక్వెలిన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ బుధవారం ఢిల్లీ పోలీసుల ఎదుట హాజరయ్యారు. ఈ కేసులో విచారణకు రావాలంటూ ఢిల్లీ పోలీసు ఆర్థిక నేరాల విభాగం ఇటీవల పలుమార్లు ఆమెకు నోటీసులు జారీచేశారు. దీంతో బుధవారం ఉదయం 11.30 గంటల సమయంలో జాక్వెలిన్, ఢిల్లీలోని మందిర్‌మార్గ్‌లోని ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్ కార్యాలయానికి వచ్చారు. ఆమెను విచారించేందుకు ఢిల్లీ పోలీసులు ముందే సుదీర్ఘ ప్రశ్నలు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్ నుంచి ఆమె అందుకున్న ఖరీదైన బహుమతులు, ఇతర ఆర్థికపరమైన లావాదేవీల గురించి పోలీసులు నటిని ప్రశ్నించనున్నారు. గురు, శుక్రవారాలు కూడా ఆమె ప్రశ్నించాలని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని నటికి ఇదివరకే సూచించినట్లు తెలుస్తోంది. ఇక జాక్వెలిన్‌ను సుకేశ్‌ను పరిచయం చేసిన పింకీ ఇరానీ కూడా బుధవారం విచారణకు హాజరయ్యారు. సుకేశ్ నుంచి జాక్వెలిన్ రూ.10కోట్ల విలువ చేసే అత్యంత ఖరీదైన బ్యాగులు, జిమ్ సూట్లు, వజ్రా చెవిపోగులు, మినీకూపర్ వంటివి కానుకలుగా అందుకున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆమెకు పలుమార్లు నోటీసులు జారీచేసింది. ఈ కేసులో ఆమెను నిందితురాలిగా పేర్కొన్న ఈడీ, ఇటీవల దాఖలు చేసిన అనుబంధ ఛార్జ్‌షీట్‌లో నటి పేరును చేర్చింది. దోపిడీ చేసిన డబ్బు నుంచి నటి లబ్ధి పొందినట్లు దర్యాప్తులో గుర్తించామని ఈడీ వర్గాలు వెల్లడించాయి. సుకేశ్ చంద్రశేఖర్ దోపిడీదారు అని జాక్వెలిన్‌కు ముందే తెలుసని, అయినా అతడితో సాన్నిహిత్యాన్ని కొనసాగించారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా, సుకేశ్ అరెస్టయిన తర్వాత జాక్వెలిన్ సాక్ష్యాలను చెరిపేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన ఈడీ ఈ యేడాది ఏప్రిల్‌లో నటికి చెందిన రూ.7.27కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - SINGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 963341
2nd Prize Rs.7000/- 97271
3rd Prize Rs.3500/-
01368 16888 19948 34955 46431
49689 63641 68004 68284 91580
4th Prize Rs.200/-
0222 0319 0510 2098 2464 2526 3929
4956 9173 9538
5th Prize Rs.100/-
1619 3030 3531 5770 6032 6240 6294
6847 8492 9633
6th Prize Rs.50/-
0186 1114 1974 4039 6069 7713 8722
0281 1399 2059 4107 6126 7727 8965
0286 1409 2131 4165 6254 7741 9236
0287 1476 2134 4391 6305 7861 9250
0289 1514 2475 4788 6321 8022 9284
0298 1517 2741 4847 6542 8159 9430
0318 1532 2785 4884 6617 8195 9447
0585 1707 2838 5093 6795 8222 9493
0640 1712 2862 5221 7142 8253 9537
0699 1742 3025 5316 7317 8261 9996
0875 1744 3135 5437 7409 8332
0895 1765 3300 5658 7447 8616
0909 1774 3379 5682 7455 8620
0954 1815 3555 5693 7568 8667
1014 1950 3570 5708 7704 8684

DAY - KUIL SERIES Dr No:152
1st Prize Rs.100000/- 739538
2nd Prize Rs.7000/- 68003
3rd Prize Rs.3500/-
04320 04955 07660 10535 29606
34734 56025 58741 70139 99088
4th Prize Rs.200/-
0360 1566 2965 3659 4146 5435 6112
6229 6240 8984
5th Prize Rs.100/-
1146 1704 2997 4661 5264 5846 7301
7573 8456 9126
6th Prize Rs.50/-
0084 1809 3430 4897 6901 8243 9310
0449 1926 3438 4974 6994 8320 9449
0638 1984 3449 5100 7032 8356 9545
0739 2116 3493 5353 7104 8368 9554
0903 2197 3514 5485 7162 8433 9559
0954 2290 3522 5783 7218 8451 9588
1053 2317 3543 5872 7690 8547 9598
1204 2716 3727 5873 7728 8660 9623
1226 2936 3728 6037 7798 8682 9667
1258 2941 3772 6183 7821 8817 9923
1283 3052 3859 6469 7839 8925
1441 3204 4117 6640 7851 8958
1558 3384 4307 6804 7889 9010
1599 3408 4424 6815 8016 9109
1676 3421 4815 6885 8216 9130

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - ROSA SERIES Dr No:152
1st Prize Rs.100000/- 187624
2nd Prize Rs.7000/- 83754
3rd Prize Rs.3500/-
04129 11705 20258 33957 35757
41803 61046 66965 67075 75731
4th Prize Rs.200/-
2206 4118 5022 5028 5064 5964 6650
8090 9063 9297
5th Prize Rs.100/-
0381 4220 4428 4688 4704 5402 6737
9180 9244 9987
6th Prize Rs.50/-
0061 2021 3301 4503 6550 7864 9285
0106 2290 3553 4761 6672 8054 9312
0137 2352 3709 4813 6746 8141 9338
0305 2418 3746 4987 6807 8181 9343
0359 2496 3851 5035 6849 8203 9476
0376 2513 3854 5307 6928 8249 9515
0427 2518 3872 5407 7112 8294 9726
0472 2540 3892 5457 7144 8333 9803
0682 2560 3953 5547 7174 8400 9859
1234 2725 4076 5622 7201 8430 9931
1338 2763 4149 5768 7382 8660
1487 2799 4155 5839 7384 8739
1652 2897 4307 5870 7387 8805
1755 2966 4396 6339 7417 9082
2006 3258 4412 6423 7708 9259

DAY - DEER SERIES Dr No:152
1st Prize Rs.100000/- 657315
2nd Prize Rs.7000/- 67527
3rd Prize Rs.3500/-
01727 05510 14142 15315 21544
30941 68892 68984 78669 88481
4th Prize Rs.200/-
1446 2274 4469 4478 4774 4893 6976
7692 9384 9902
5th Prize Rs.100/-
0498 2627 2999 3080 4916 5283 7090
7331 8263 8430
6th Prize Rs.50/-
0084 1775 3969 4958 6332 7536 8469
0094 1864 4060 4974 6464 7553 8923
0180 1977 4071 5002 6470 7602 9458
0494 2329 4236 5020 6538 7618 9561
0566 2335 4344 5184 6540 7682 9591
0736 2529 4371 5249 6823 7701 9617
0839 2559 4380 5295 6914 7773 9700
1168 3032 4395 5320 7083 7810 9777
1214 3102 4401 5669 7158 7919 9833
1448 3340 4450 5791 7208 7969 9900
1550 3361 4570 5795 7247 8103
1575 3549 4735 5825 7276 8238
1593 3586 4887 5895 7462 8254
1616 3879 4894 6212 7467 8278
1623 3932 4929 6312 7479 8313

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - THANGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 884892
2nd Prize Rs.7000/- 65811
3rd Prize Rs.3500/-
04628 13132 54713 57894 70678
75228 82298 85541 87744 90017
4th Prize Rs.200/-
0562 1305 1440 1991 3721 4139 4520
4531 4995 5008
5th Prize Rs.100/-
0815 0826 1245 1327 2714 2857 4863
6021 8540 8654
6th Prize Rs.50/-
0055 1388 2953 4394 6861 8029 9139
0244 1568 2965 4465 6884 8071 9143
0509 1589 3151 4688 6981 8174 9249
0610 1741 3305 4957 7195 8270 9382
0711 1802 3374 4958 7220 8271 9470
0771 2027 3466 5078 7367 8312 9550
0780 2226 3722 5200 7377 8399 9559
0981 2254 3755 5284 7387 8583 9580
0996 2269 3797 5560 7401 8628 9628
1025 2297 3944 5667 7453 8821 9674
1157 2337 3957 5964 7513 8837
1234 2498 3978 6141 7758 8866
1260 2765 4116 6358 7897 8887
1282 2817 4288 6384 7921 8912
1288 2920 4307 6541 7953 8921

DAY - VAIRAM SERIES Dr No:11
1st Prize Rs.50000/- 981547
2nd Prize Rs.7000/- 09030
3rd Prize Rs.3500/-
12381 12810 20095 66069 66228
67672 85655 91637 93568 98057
4th Prize Rs.200/-
1791 3597 4035 4754 4849 5829 7024
7453 8297 9295
5th Prize Rs.100/-
1313 1962 2163 2221 3768 4850 5789
7043 7409 8902
6th Prize Rs.50/-
0024 1951 3547 4475 6066 8093 9464
0218 2081 3573 4561 6071 8127 9490
0445 2208 3577 4634 6253 8604 9561
0562 2217 3584 4693 6460 8605 9570
0593 2356 3874 4818 6689 8879 9580
0665 2445 3880 4939 6872 8881 9583
0698 2485 3947 4969 7075 8992 9604
0954 2564 3980 5043 7253 9023 9626
1177 2783 4026 5095 7389 9076 9854
1310 2799 4042 5446 7418 9111 9933
1512 2869 4043 5458 7547 9126
1606 2982 4133 5516 7634 9219
1699 3108 4170 5540 7723 9231
1900 3228 4274 5716 7770 9366
1946 3414 4301 5807 8023 9379

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - NALLANERAM SERIES Dr No:152
1st Prize Rs.50000/- 532718
2nd Prize Rs.7000/- 60347
3rd Prize Rs.3500/-
04755 14721 27449 27691 31979
38873 39238 75519 76104 99802
4th Prize Rs.200/-
1417 3580 3972 4585 4618 4727 5470
6309 8692 9367
5th Prize Rs.100/-
1563 1674 2401 4147 5374 5466 5844
6355 7167 7999
6th Prize Rs.50/-
0075 1032 2797 4248 6171 7897 8984
0078 1553 2832 4495 6363 7927 9002
0095 1587 2843 4814 6437 8071 9024
0173 1861 2951 5267 6558 8204 9347
0377 1902 3026 5336 6683 8226 9441
0578 1967 3111 5387 6951 8241 9481
0580 1973 3239 5388 7055 8276 9770
0607 1974 3502 5570 7149 8370 9902
0650 2038 3511 5613 7155 8429 9953
0724 2171 3582 5654 7168 8466 9956
0814 2314 3808 5667 7212 8468
0874 2440 3852 5671 7279 8526
0924 2447 3958 5896 7479 8553
0940 2477 3988 5903 7708 8643
0947 2570 4046 6139 7896 8817

DAY - MANI SERIES Dr No:11
1st Prize Rs.50000/- 459301
2nd Prize Rs.7000/- 78508
3rd Prize Rs.3500/-
04356 16820 66961 72796 79040
83347 89712 96153 97094 99450
4th Prize Rs.200/-
3044 3833 4559 4890 5131 5334 7144
7438 7697 9416
5th Prize Rs.100/-
0260 0748 0821 1080 1231 2369 3844
7361 7912 9339
6th Prize Rs.50/-
0093 1188 2842 3915 5426 8263 9225
0178 1225 2873 3944 5481 8273 9424
0227 1375 2986 4222 5576 8279 9546
0298 1426 2995 4277 5632 8352 9566
0587 1547 3085 4308 5972 8396 9626
0599 1686 3091 4471 6115 8424 9663
0732 1700 3094 4704 6917 8555 9736
0757 1706 3277 4708 7135 8615 9741
0767 2085 3348 4800 7329 8883 9837
0840 2125 3423 4870 7409 9007 9991
0867 2171 3492 4948 7594 9059
0896 2213 3539 5058 7733 9107
1002 2640 3647 5170 7783 9112
1100 2646 3711 5389 7938 9121
1142 2711 3883 5400 8225 9181

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/09/22

DAY - KUMARAN SERIES Dr No:152
1st Prize Rs.50000/- 723587
2nd Prize Rs.7000/- 37491
3rd Prize Rs.3500/-
00286 03389 06499 19553 25383
45890 60801 77542 93174 99168
4th Prize Rs.200/-
0275 1495 2525 3135 4819 5086 5199
5702 6562 8286
5th Prize Rs.100/-
1438 2750 4171 4203 6258 6633 6811
7241 7858 8206
6th Prize Rs.50/-
0050 1833 2773 3944 5261 7322 8595
0153 1862 2863 3989 5740 7662 8662
0224 1866 3089 4025 5818 7712 8720
0324 1892 3307 4041 5854 7744 8723
0346 1987 3417 4050 5912 7893 8790
0368 2073 3427 4288 6099 8055 8976
0402 2122 3439 4461 6497 8164 9181
0414 2135 3480 4463 6580 8211 9182
0842 2244 3487 4497 6636 8214 9290
0915 2245 3530 4616 7023 8246 9892
0950 2293 3536 4628 7090 8386
1340 2555 3736 4796 7195 8410
1347 2585 3788 4833 7267 8433
1580 2710 3880 4866 7301 8501
1814 2770 3930 4941 7314 8538

DAY - VISHNU SERIES Dr No:152
1st Prize Rs.50000/- 136881
2nd Prize Rs.7000/- 73423
3rd Prize Rs.3500/-
27086 37029 59788 61169 69813
71041 73696 83229 86195 95347
4th Prize Rs.200/-
1398 1865 2890 3236 3845 4209 6051
6566 7990 8849
5th Prize Rs.100/-
0859 1655 2052 2576 2602 3320 5015
5803 7888 8607
6th Prize Rs.50/-
0102 1553 3515 4594 5636 7148 8863
0185 1711 3587 4774 5642 7260 9001
0239 1722 3763 4803 5669 7473 9013
0296 1857 3779 4839 5705 7731 9089
0301 1892 3825 4860 5727 7973 9133
0451 2385 3863 4901 5784 8011 9204
0545 2404 3873 4930 5882 8028 9398
0568 2766 3999 4956 6188 8167 9561
0626 2809 4064 5123 6328 8296 9830
0660 3117 4087 5238 6418 8478 9991
0800 3402 4142 5351 6478 8556
0868 3404 4178 5382 6791 8692
1276 3449 4225 5414 6838 8704
1366 3463 4230 5428 6880 8810
1378 3495 4533 5587 7058 8839

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/09/22

SWARNALAXMI SERIES Dr No:152
1st Prize Rs.50000/- 638524
2nd Prize Rs.7000/- 51509
3rd Prize Rs.3500/-
16710 27829 38960 49476 51115
62255 73531 84411 84990 95621
4th Prize Rs.200/-
1884 3255 5824 6861 7871 8304 8752
9072 9385 9538
5th Prize Rs.100/-
0558 0812 3567 5441 6424 8201 8433
8536 9090 9887
6th Prize Rs.50/-
0002 1164 2484 3753 6163 7701 8953
0032 1217 2502 3889 6401 7718 9080
0074 1229 2578 4055 6433 7874 9182
0135 1332 2677 4061 6436 7893 9420
0262 1440 2708 4120 6448 7952 9535
0274 1479 2777 4215 6525 7955 9584
0388 1641 2847 4300 6600 8030 9637
0498 1671 3042 4467 6688 8112 9692
0612 1957 3158 5066 6787 8173 9703
0768 1976 3314 5184 6797 8359 9757
0989 1988 3317 5317 7164 8372
1011 2313 3474 5664 7333 8476
1046 2375 3497 5851 7436 8580
1082 2378 3533 6010 7474 8771
1153 2424 3718 6020 7621 8845

DAY - LION SERIES Dr No:11
1st Prize Rs.50000/- 315512
2nd Prize Rs.7000/- 61959
3rd Prize Rs.3500/-
15347 26616 37280 37977 48519
59284 61501 72400 83704 94453
4th Prize Rs.200/-
1696 2719 3826 3844 3973 5941 7327
7959 9301 9639
5th Prize Rs.100/-
0493 1843 2366 3053 3819 3829 5262
5277 5885 5887
6th Prize Rs.50/-
0060 2240 3923 5193 6025 7740 8947
0204 2243 3965 5245 6186 7749 9003
0256 2261 3993 5358 6239 7833 9133
0419 2473 4254 5504 6350 7873 9340
0472 2590 4319 5511 6354 7950 9431
0878 2776 4391 5705 6676 8080 9551
0914 2830 4427 5706 6852 8409 9688
1304 2933 4455 5719 6880 8503 9701
1473 2935 4653 5757 7293 8553 9705
1628 3159 4732 5779 7518 8795 9759
1669 3166 4821 5823 7592 8814
1829 3378 4850 5829 7618 8854
1894 3410 4876 5879 7623 8882
2016 3528 4932 5901 7695 8909
2021 3599 4964 5935 7730 8931

## విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), సెప్టెంబర్14 ప్రభాతవార్త:** విద్యుత్ అఘాతంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ మండలం భాగ్యలక్ష్మీ కాలనీలోప్లాట్ నెం 55/పి ఇంటి వద్ద వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడానికి కర్రె ఈశ్వర్(38), చప్ప శ్రీనివాస్(43)లతో పాటు మరో ఇద్దరు పనికుదుర్చుకున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట సమయంలో ట్యాంకు శుభ్రం చేయడం పూర్తయిన తరువాత ఐరన్ ఫ్లవర్ స్టాండ్‌ను ఇంటి పైకి తాడు సాయంతో తరలిస్తుండగా విద్యుత్ అఘాతానికి గురయ్యారు. విద్యుత్ అఘాతానికి గురై అపస్మారక స్థితిలో ఉన్న కర్రె ఈశ్వర్, చప్ప శ్రీనివాస్‌లను సృజన ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మణించారని ధృవీకరించారు. మిగిలిన ఇద్దరు క్షేమంగా ఉన్నారని పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

## మారు కుమార్తెపై లైంగిక వేధింపులు

### ఎపి హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డిపై ఫోక్సోకేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** మారుకూతురుపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఏపికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డిపై బంజారాహిల్స్ పిఎస్‌లో పోక్సోయాక్ట్ కింద కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..కుటుంబ కలహాలతో బాధితురాలి తల్లిదండ్రులు దూరంగా ఉంటున్నారు. సంవత్సరం క్రితం బాధితురాలి తల్లి విజయవాడకు చెందిన హెడ్‌కానిస్టేబుల్ మహేశ్వర్‌రెడ్డిని రెండో వివాహం చేసుకుని వేరుగా నివసిస్తున్నారు.

కాగా యూసుఫ్‌గూడ ఎల్ఎన్ నగర్‌లో బాధితురాలు ,ఆమె సోదరుడు మొదటి తండ్రితో నివాసం ఉంటుంది.. గత జులై నెలలో మహేశ్వర్‌రెడ్డి ఇంట్లో ఎవరు లేని సమయంలో యూసఫ్‌గూడలోని వారి ఇంటికి వచ్చి బాధితురాలితో అసభ్యంగా మాట్లాడుతూ ఆమెను తాకుతూ అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా బూతులు తిడుతూ బెల్టుతో కొట్టాడు. ఇక్కడితో ఆగకుండా బాధితురాలికి ఫోన్ చేసి వేధించడంతో బాధితురాలు తన తండ్రి సోదరుడితో కలిసి పోలీసులు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అండ టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అండ అని టీ పీసీసీ చీఫ్ ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90 రోజుల్లో 45 లక్షల సభ్యత్వాలను నమోదు చేయించిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో రాజీవ్ గాంధీ ప్రమాద బీమా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాకూర్, ఇతర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొమ్మిది మందికి రేవంత్ రెడ్డి చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మిగతా వారికి చెక్కులను ఇంటికే పంపనున్నట్లు వెల్లడించారు. 45 లక్షల మంది కాంగ్రెస్ సభ్యులకు రూ.2 లక్షల రాజీవ్ గాంధీ ప్రమాద బీమా కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 427 మంది సభ్యులు చనిపోగా వీరందరికీ ప్రమాద బీమా అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 129 మంది ప్రమాద బీమాకు సంబంధించిన ధృవ పత్రాలు సమర్పించారనీ, ఇంకా ధృవీకరణ పత్రాలు సమర్పించని వారు వీలైనంత త్వరగా ఆ ప్రాసెస్‌ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కోరారు.

## ఇంకా తేలని నూకల శాతం

### మిల్లింగ్ జాప్యం అయ్యే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** యాసంగికి సంబంధించిన కస్టం మిల్లింగ్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. నూకల శాతంపై స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో మిల్లింగ్ జాప్యం అయ్యే అవకాశం ఉంది. దిగుబడి అయిన ధాన్యంలో నూకల శాతం ఎంత ఉందనే దానిపై ఇంకా తేలకపోవడంతో మిల్లర్లు ఆందోళన చెందుతున్నారు. దీంతో యాసంగి ధాన్యాన్ని పక్కన పెట్టి, గత వానాకాలం సీజనుకు సంబంధించిన ధాన్యాన్ని మాత్రమే మిల్లింగ్ చేస్తున్నారు. దీని ప్రభావం ప్రస్తుత వానాకాలం సీజనులో దిగుబడి అయ్యే ధాన్యంపై తీవ్రంగా చూపించే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. భారత ఆహార సంస్థ తెలంగాణ నుండి ఉప్పుడు బియ్యం సేకరించే విషయమై నిరాకరించింది. రా రైస్‌ను ఎంత ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేసింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినా రా రైస్‌కు సంబంధించి ధాన్యంలో 25 కిలోల కంటే ఎక్కువ బియ్యం రావని, నూకల శాతం పెరిగి తమకు నష్టం వస్తుందని మిల్లర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమకు క్వింటాలుకు 300 రూపాయల మేర నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను అసలు యాసంగి సీజనులో ధాన్యంలో నూకల శాతం ఎంత వస్తుందోనని తెలుసుకున్న తదుపరే మిల్లర్లకు బియ్యం టార్కెట్ ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. నూకల శాతాన్ని తేల్చే పనిని మైసూర్‌కు చెందిన సీఎఫ్‌టీఆర్ఐకు అప్పగించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ధాన్యం మిల్లింగ్ చేసి శాంపిళ్లను తీసుకుని నూకల శాతం నిర్ధారించింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. అయినా ఇప్పటి వరకూ నూకల శాతంపై మిల్లర్లకు స్పష్టత ఇవ్వకపోవడంతో కస్టమ్స్ మిల్లింగ్ జాప్యం అవుతుందని అంటున్నారు.

## సర్వాయి పాపన్న జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంప్ ముద్రించాలి: మంత్రి శ్రీనివాసగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్న అందించిన సేవలు భవిష్యత్ తరాలకు తెలిసేలా పోస్టల్ స్టాంప్‌ను ముద్రించి విడుదల చేయాలని మంత్రి శ్రీనివాసగౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి బుధవారం పోస్ట్ మాస్టర్ జనరల్ పివిఎస్ రెడ్డికి లేఖ రాశారు. ప్రస్తుత జనగామ జిల్లా తాటికొండ గ్రామంలో జన్మించిన సర్వాయి పాపన్న అప్పటి పాలకులు ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ విధానం,సామాన్యప్రజలను వెట్టి చాకిరీ రూపంలో హింసిస్తున్న అప్పటి పాలకులు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడి సబ్బండ వర్గాలకు చెందిన వారి చేతుల్లో రాజ్యాధికారంను పెట్టి బహుజన చక్రవర్తిగా నిలిచారని పేర్కొన్నారు. సర్వాయి పాపన్నను డెక్కన్ ప్రాంతంలో అత్యంత ప్రతిభావంతుడుగా కేంబ్రిడ్జి యూనివర్సిటీ వారు గౌరవించారనీ, ఆయన జ్ఞాపకార్థం ఆగస్టు 18న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి నిర్వహించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలు, జానపద కళాకారుల మదిలో ఇప్పటికీ సజీవంగా ఉన్నధీరుడు సర్వాయి పాపన్న చిత్రాన్ని పోస్టల్‌శాఖ ముద్రించి విడుదల చేసి ఆయనను గౌరవించాలనిమంత్రి పోస్టుమాస్టర్ జనరల్‌కురాసినలేఖలో కోరారు.

# ఈటెలది రక్త చరిత్ర: ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి సవాల్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** బిజెపి నేత ఈటల రాజేం దర్‌ది రక్త చరిత్ర అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. తన రాజకీయాల కోసం అనేక మందిని హత్య చేయించిన చరిత్ర ఆయనదని విమర్శించారు. తాను చేసిన ఆరోపణలు అబద్ధమైతే ముక్కు నేలకు రాయడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. బుధవారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ... గోతులు తవ్వే అలవాటు ఉన్న ఈటల నీతులు చెబుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈటల రాజకీయ జీవితమంతా హత్యా రాజకీయాలతో ముడిపడి ఉందని, తన రక్త చరిత్రను కెసిఆర్‌కు అంటించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నర్సింగాపూర్‌లో ఈటలపై గ్రామస్తులు చెప్పులతో దాడి చేసింది నిజం కాదా అంటూ నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారుడు ప్రవీణ్ యాదవ్‌పై ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్నప్పుడు దాడి చేయించింది నిజం కాదా? అని ప్రశ్నించారు. 25 రోజుల క్రితం మల్లయ్యపై దాడి చేయించింది కూడా ఈటలేనని అన్నారు. ఈ రక్త చరిత్రపై బహిరంగ చర్చకు సిద్ధమేనా అని ఈటల రాజేందర్‌కు కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. కెసిఆర్‌ది హత్యా రాజకీయాల సంస్కృతి కాదని, ఆయన ప్రత్యర్థులు కూడా ఈ విషయాన్ని అంగీకరిస్తారని గుర్తు చేశారు. ఈటల పైకి కనిపించేంత అమాయకుడు కాదని, ఆయన చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని ఎద్దేవా చేశారు.తాను చేస్తున్న ఆరోపణల్లో ఏ ఒక్కటి అబద్ధమైనా ముక్కు నేలకు రాస్తానని పాడి కౌశిక్‌రెడ్డి ప్రకటించారు. ఈటల రాజేందర్ మాటిమాటికి కెసిఆర్‌తో పోల్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ఈటలకు కెసిఆర్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఈటల మంత్రిగా ఉన్నప్పుడు అసెంబ్లీలోని ఏ పద్ధతులు ఉన్నాయో... ఇప్పుడు కూడా అనే పద్ధతులు అమల్లో ఉన్నాయని గుర్తు చేశారు. ఈటల పార్టీ మారినంత మాత్రాన అసెంబ్లీలో పద్ధతులు మారుస్తారా అంటూ ప్రశ్నించారు. హుజురాబాద్ అభివృద్ధి గురించి చర్చకు రమ్మంటే పారిపోయిన చరిత్ర ఈటలదని అన్నారు. హుజురాబాద్‌లో యథేచ్ఛగా గన్‌లైసెన్స్‌లు ఇసున్నారని, తనకు ఏమైనా జరిగితే కెసిఆర్‌దే బాధ్యత అని ఈటల అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సానుభూతి రాజకీయాలు చేయడం ఆయనకు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు.

# విభజన చట్టంపై 27న కేంద్ర సమావేశం

### ఏడు ఉమ్మడి, ఏడు ఎపి అంశాలపై చర్చ

### టిఎస్, ఎపి సిఎస్‌లకు కేంద్రం లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 అమలుపై ఈ నెల 27వ తేదీన ఢిల్లీలో కేంద్ర హోం శాఖ కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధి 14 ఉమ్మడి అంశాలపై చర్చించనున్నారు. ఇందులో ఏడు అంశాలు రెండు రాష్ట్రాల ఉమ్మడి సమస్యలు కాగా, మరో ఏడు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి ఉన్నాయి. ప్రభుత్వ కంపెనీల కార్పొరేషన్ల విభజన, షెడ్యూల్ 10 లోని సంస్థల విభజన, చట్టంలో లేని ఇతర సంస్థల విభజన, ఎపి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సింగరేణి కాలరీస్, ఎపి హెవీ మిషనరీ ఇంజినీరింగన లిమిటెడ్ విభజనతోపాటు, బ్యాంకుల్లో ఉన్న నగదు, బ్యాలెన్స్ విభజన, 2014-15 సంవత్సరంలో రైస్ సబ్సిడీ విడుదల వంటి ఉమ్మడి అంశాల గురించి కేంద్ర హోం శాఖ నిర్వహించే సమావేశంలో చర్చించనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నూతన రాజధాని ఏర్పాటుకు కేంద్ర సహకారం, ఎపి విభజన చట్టం కింద పన్ను రాయితీలు, ఎపిలోని ఏడు వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి గ్రాంట్లు, పన్ను మదింపులో పొరపాట్ల సవరణ, నూతన విద్యా సంస్థల ఏర్పాటు, నూతన రాజధానిలో రాపిడ్ రైల్వే కనెక్టివిటీ ఏర్పాటు అంశాలపైన చర్చ జరగనుంది. ఈ సమావేశానికి హాజరు కావాలని ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోం శాఖ లేఖరాలు రాసింది. అంతేకాకుండా ఈ నెల 27వ తేదీన జరిగే సమావేశంలోని ఎజెండాలో చర్చించాల్సిన అంశాలను కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు రాసిన లేఖలో స్పష్టం చేసింది.

కాగా విభజన చట్టంలోని అంశాల అమలు పురోగతిని ఎప్పటికప్పుడు కేంద్ర హోం శాఖ సమీక్షిస్తోంది. ఇందులో భాగంగా విభజన చట్టంలోని అంశాల అమలుకు ఇప్పటి వరకూ 25 సమీక్షా సమావేశాలు జరిగాయి. ఏకాభిప్రాయంతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర హోం శాఖ ప్రయత్నం చేస్తోంది.



బేస్‌క్యాంపును పరిశీలిస్తున్న డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు

## మావోల ఇలాకాలో పోలీసు బాస్‌లు

### చెన్నాపురం బేస్ క్యాంపును ప్రారంభించిన డీజీపీ మహేందర్‌రెడ్డి

**చర్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని చెన్నాపురం బేస్‌క్యాంపును డీజీపీ మహేందర్‌రెడ్డి, సిఆర్‌పీఎఫ్ డీజీపీ కుల్దీప్‌సింగ్‌లు ప్రారంభించారు. బుధవారం హైద్రాబాద్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్ ద్వారా చెన్నాపురం సిఆర్‌పీఎఫ్ క్యాంపుకు చేరుకున్నారు. అక్కడ నూతనంగా నిర్మితమైన క్యాంపు ప్రదేశాలను మొత్తం చుట్టు కలియ తిరిగారు. సిఆర్‌పిఎఫ్ క్యాంపుకు ముందుగా ఎస్పీ వినీత్, కొత్తగూడెం ఓఎస్‌డీ సాయిమనోహార్, ఏఎస్పీ రోహిత్‌రాజ్ చేరుకున్నారు. డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. మావోయిస్టు వ్యవస్థ నిర్మూలన కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బలగాలను పటిష్టం చేసేందుకు ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చెన్నాపురం, పూసుగుప్ప, ముంజుపెల్లి, చెలిమెల, తిప్పాపురం, కలివేరులో క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం మరియు సిఆర్‌పిఎఫ్ బలగాలు సమన్వయంతో మావోయిస్టు కదిలికలపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అమాయక ఆదివాసీ గిరిజనులపై దుష్చర్యలకు పాల్పడుతున్న మావోయిస్టులు తెలంగాణలో ఆదరణ కోల్పోయారని అన్నారు. అనంతరం సిఆర్‌పిఎఫ్ డిజీపీ కుల్దీప్‌సింగ్ మాట్లాడుతూ మావోల కట్టడిలో భాగంగా తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల పోలీసుల పనితీరు ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలను తగిన సూచనలు చేశారు. అనంతరం అక్కడ వారితో కలిసి సహబంది భోజనం చేశారు. డీజీపీ వెంట అడిషనల్ డీజీపీ ఎస్.ఎస్.ఛతుర్వేది, సౌత్ జోన్ సిఆర్‌పీఎఫ్ అడిషనల్ డీజీ నలిని ప్రభాత్, కదరం సెక్టార్ సిఆర్‌పిఎఫ్ ఐజీ, మహేష్‌చంద్ర లడ్డా, సిఆర్‌పిఎఫ్ డీఐజీ రాజీవ్‌కుమార్ ఠాగూర్, డీఐజీ ఎస్ఎస్ మిశ్రా అన్నారు. డీజీపీ పర్యటనలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.



రూబీ హోటల్ అగ్ని ప్రమాదంలో బాధితులను ధైర్యంగా కాపాడిన తుకారాంగేట్ పోలీసులతో పాటు స్థానిక పౌరులను సత్కరించిన కొత్వాల్ ఆనంద్

## రూబీ హోటల్ అగ్ని ప్రమాదంలో బాధితులను రక్షించిన పోలీసులు, పౌరులకు కొత్వాల్ సత్కారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్‌లో సోమవారం రాత్రి సంభ వించిన అగ్ని ప్రమాదంలో హోటల్‌లో వున్న బాధితులను మ ంటలను లెక్క చేయకుండా ధైర్యంగా కాపాడిన తుకారాం గేట్ డిఐ ఆంజనేయులు, మార్కెట్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ రాకేష్‌తో పాటు సుభాష్ చంద్రబోస్, సూర్యకిర ణ్ కుమార్, అమర్ రెడ్డి, శివకుమార్ అనే నలుగురు యువకులు కాపాడిన ఘటనపై కొత్వాల్ సి.వి ఆనంద్ స్పందించారు. ప్రమాదం జరిగిన సమయంలో మంటలతో పాటు వేగం గా పొగ వ్యాపించినా వీరు వాటిని లెక్క చేయకుండా ధైర్యంగా హోటల్‌లో వెళ్లి మెట్లపై స్పృహ తప్పిపోయిన బాధితులను కాపాడి వారిని వెంటనే ఆసుప త్రులకు తరలించడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. దీనిపై సమాచారం తెలియగానే కొత్వాల్ ఆనంద్ బుధ వారంనాడు ఇద్దరు పోలీసులతో పాటు నలుగురు పౌరు లను తన కార్యాలయానికి పిలిపించుకుని శాలువాలుకప్పి సత్కరించి వారి సేవలను కొనియాడి,నగదు రివార్డులు అందించారు.

## సంక్షేమ గురుకులాల్లో దేశంలోనే అగ్రస్థానం

### తెలంగాణ: ఆర్థిక శాఖ మంత్రి హారీష్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** భారీ బడ్జెట్‌తో 973 సంక్షేమ గురుకుల విద్యా సంస్థలను నిర్వహించడంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి టి హారీష్‌రావు అన్నారు. నీట్, ఐఐటి, జెఇఇలో అత్యద్భుతమైన ప్రతిభ కనపరచిన విద్యార్థులను కె ఈశ్వర్, టి శ్రీనివాసయాదవ్‌లతో కలసి బుధవారం హైదరాబాద్‌లోని ఎంసిహెచ్ఆర్‌డిలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా హారీష్‌రావు మాట్లాడుతూ ప్రతిభ కనపరచిన సోషల్ రెసిడెన్షియల్ విద్యాలయాలకు చెందిన 240 మంది విద్యార్థులు పేద కుటుంబాల నుండి వచ్చినవారేనన్నారు. పేద వర్గాల నుండి ప్రతీ సంవత్సరం వందలాది మంది వైద్యులు, ఇంజినీరింగ్ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకూ 238 ఎస్సీ గురుకులాలను నిర్వహించడంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా ఉందని చెప్పారు. సంక్షేమానికి భారీగా కేటాయింపులు జరపడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రగామిగా నిలుస్తున్నారని తెలిపారు. సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల, ఇతర పేద పిల్లల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎస్సీ, బిసి, ఎస్టీ వర్గాల విద్యార్థులకు కేవలం 290 గురుకులాలు ఉండగా, వాటిని 973కు పెంచారని వివరించారు. అలాగే సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ లా కాలేజీ, పిజి కాలేజీలు, సైనిక్ కాలేజీను ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. పేద పిల్లలకు విద్యా సాధికారత కల్పించడం ఒక ప్రధాన ముందడుగు అని పేర్కొన్నారు.నఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**

1st Flr,Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 371 OF 2022**

**BETWEEN:**

**HDFC BANK LIMITED ...APPLICANT**

And

**Mr. Lingam Kandula and others ...DEFENDANTS**

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,

1. Mr. Srinivas Reddy Kandala, S/o. Sathi Reddy, Aged Major,Occ: Business, Plot No.1E/P 2E/P & 3, Flat No.301, Sri Santosh Heights Apts, Yellareddy Colony, Hayath Nagar, Hyderabad- 501505, Telangana State. ...Defendant No. 2

Please take the summons in the above **OA/371/2022** filed by the Applicant for Recovery of money of **Rs. 30,25,045.71Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu edition daily newspaper in **"HYDERABAD"** Edition, **TELANGANA** and posted the matter to 29.09.2022.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;

iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;

iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 29.09.2022 at 10.30a.m at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 28th day of August, 2022.

(By order of the Court)

Asst Registrar

Debts Recovery Tribunal – II, Hyderabad.


# ఆదివాసీ, గిరిజనుల సమగ్ర అభివృద్ధే సిఎం కేసిఆర్ లక్ష్యం

### సమాచార శాఖ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని గిరిజనులు, ఆదివాసీ తెగల సమగ్ర అభ్యున్నతే ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు సమాచార శాఖ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో హైదరాబాద్‌లో 24.68 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆదివాసీ భవన్, 24.43 కోట్ల రూపాయలతో నిర్మించిన బంజారా భవనాలను ఈ నెల 17వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 75.86 కోట్ల రూపాయలతో ఆదివాసీ, బంజారా భవనాలను నిర్మించిన ప్రభుత్వం ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

**ఘనంగా ఆదివాసీ గిరిజన జాతరలు:** ఆదివాసీ యోధుడు కుమ్రం భీమ్, బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్‌ల జయంతులను ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తోందని తెలిపారు. దక్షిణాది కుంభమేళాగా పేరు గాంచిన, ఆసియాలోనే అతి పెద్దదైన సమ్మక్క, సారలమ్మ జాతరను అధికారికంగా నిర్వహిస్తోందని చెప్పారు. వీటితోపాటు, నాగోబా జాతర, జంగుబాయి జాతర, బోరంపూర్ జాతర, ఎరుకల నాంచారమ్మ జాతర, గాంధారి మైసమ్మ జాతర తదితర వాటిని అధికారికంగా నిర్వహిస్తోందని తెలియచేశారు. సమ్మక్క, సారలమ్మ జాతరతోపాటు, ఇతర ఆదివాసీ గిరిజన జాతరల నిర్వహణ, వసతుల కల్పనకు తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గత ఎనిమిది ఏండ్లలో ప్రభుత్వం 354 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని పేర్కొన్నారు.

**ఆదివాసీ సంస్కృతికి ప్రతిబింబాలుగా మ్యూజియంల ఏర్పాటు:** ఆదివాసీ హక్కుల కోసం పోరాడి అమరుడైన కుమ్రం భీమ్ స్మారక కేంద్రాన్ని జోడేఘాట్ వద్ద ప్రభుత్వం నెలకొల్పిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాగా ప్రభుత్వం పేరు పెట్టిందన్నారు. అలాగే మేడారం వద్ద కోయ గిరిజన తెగ సంస్కృతి, సంప్రదాయాలను చాటే విధంగా సమ్మక్క, సారలమ్మ మ్యూజియంను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మ్యూజియంల ఏర్పాటుకు ప్రభుత్వం మొత్తం 22.53 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని వివరించారు.



**ఆదివాసీ గిరిజనుల ఆత్మ గౌరవ ప్రతీకలుగా ప్రత్యేక భవనాలు:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో 24.68 కోట్ల రూపాయల వ్యయంతో కుమ్రం భీమ్ ఆదివాసీ భవన్‌ను 24.43 కోట్ల రూపాయల వ్యయంతో సేవాలాల్ బంజారా భవన్‌లను ఆధునికవసతులతో ప్రభుత్వం నిర్మించిందని వెల్లడించారు. ఈ ఆత్మ గౌరవ భవనాలను ఈ వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 75.86 కోట్ల రూపాయల వ్యయంతో 32 ఆదివాసీ, బంజారా భవనాలను ప్రభుత్వం నిర్మించినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 3, పూర్వ జిల్లా కేంద్రాల్లో 10, ఐటిడిఏలు ఉన్న 3 చోట్లతోపాటు, 12 ఎస్టీ నియోజవకవర్గం కేద్రాల్లో ఈ భవనాలు ఉన్నాయని సమాచార శాఖ కమిషనర్ తెలిపారు.

## భట్టి విక్రమార్కను కలిసిన మంద కృష్ణ మాదిగ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు14:** కాంగ్రెస్ సీనియర్ నేత భట్టి విక్రమార్కను ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, ఎస్సీ,ఎస్టీ కానిస్టేబుల్ అభ్యర్థులు కలిశారు. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల కటాఫ్ మార్కులు తగ్గించాలని అసెంబ్లీలో భట్టి లేవనెత్తారు. దానికి సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించారు. భట్టిని కలిసిన మంద కృష్ణ, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం

**దేవాదాయ ధర్మాదాయ శాఖ, శ్రీ హనుమాన్ దేవస్థానం**

కర్మాన్‌ఘాట్, సరూర్‌నగర్ (మం), రంగారెడ్డి జిల్లా

Rc.నం:72/SKHD/2022, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** తేది: 14.09.2022

శ్రీ హనుమాన్ దేవస్థానం, కర్మాన్‌ఘాట్ యొక్క టెండర్ షెడ్యూల్స్ వివరణ ప్రకారం 01.10.2022 నుండి 31.12.2022 (3) నెలల కాలానికి ఆహారదినుసులు సరఫరాకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరబడుతున్నవి. వివరాలకు క్రింద వెబ్‌సైట్: https://tender.telangana.gov.in ను దర్శించండి. తదుపరి వివరాలకు ఫోన్ నం.9704175441 పై దేవస్థానం అధికారిలను సంప్రదించవచ్చును.

చైర్మన్ మరియు ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు సం/- ఎగ్జిక్యూటివ్ అధికారి

DIPR.No.6753-PP/CL/Advt/1/2022-23, తేది: 14.09.2022

తెలంగాణ ప్రభుత్వం

**ప్రకటన**

ఈ టెండర్ల ఖరారు తేదీ నుండి సంవత్సరకాలం పాటు చిన్న చిన్న ఐటమ్‌లు, స్టేషనరీ మరియు విద్యుత్ పరికరాల సరఫరా కోసం పేరుగాంచిన సంస్థల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారములను కార్యాలయము నుండి 20.09.2022 నుండి 26.09.2022 వరకు పొందవచ్చును. టెండరు ఫారముల సమర్పణకు చివరి తేదీ: 30.09.2022న సా.4.00గం.లు మరియు టెండర్లు తేదీ 01.10.2022న సా.3.00గం.లకు పరిపాలక భవనం యందలి సూపరింటెండెంట్ వారి ఛాంబరులో తెరువబడును.

సం/-. సూపరింటెండెంట్, గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం.

DIPR.No.1575-DP/CL/Advt/1/2022-23 తేదీ: 14.09.2022

**The Singareni Collieries Company Limited**

(A Government Company)

Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.

**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| **E072200197- Through cut repairs of tyres on rate contract for a period of 3 years-22.09.2022**-17.00 Hrs. |
| **E122200209-** Provide Maintenance, House Keeping, Cooking &Catering Services and Run the Transit House, Corporate, Kothagudem for a Period of 2 Years under Unit rate System-22.09.2022-17.00 Hrs. |
| **E132200211-**Tender for Award of Contract for Operations & Maintenance of SME Manufacturing Plant at Manuguru area of SCCL for a Period of 24 Months-22.09.2022-17:00 Hrs. |
| **E152200192-** Procurement of Wear Plates (Bi-Layered) on RC basis for two years, to use at Various areas of SCCL-26.09.2022-17.00 Hrs. |
| **E152200181-** Procurement of 6 Nos 640 HP Submersible Pump sets complete along with 5 Years CMC-27.09.2022-17.00 Hrs. |
| **E072200187-** Procurement of various sizes of EPFR BELTS for use at CHPs of SCCL-28.09.2022-17.00 Hrs. **General Manager (Material Procurement)** |

| NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time for Submission of bid(s) |
|---|
| CW/KGM/e-30/2022-23, Dt: 03.09.2022- Providing Pre-Painted GI Sheets and other misc., works to damaged open shed at Main Workshop (Phase-I), Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State **("Invited under earmarked works-SCCL registered contractors belonging to SC Community only are eligible to participate")- Rs.32,14,036/- 19.09.2022-4.00 P.M.** |
| CRP/CVL/RG-II/TN-40/2022-23, Dt.06.09.2022- Combined tender for (i) Providing BT renewal coat with DBM and BC to Ramagundam Coal Corridor road from Area workshop Junction to RGOC-I SILO junction including CC pavement at water logged stretches and road safety markings and (ii) BT renewal coat with BC on existing main & internal roads at 8 incline colony, RG-II area, Godavarikhani, Peddapalli Dist., Telangana **State-RS.11,00,29,552/- 21.09.2022- 4.30 P.M.** |
| CW/KGM/e-32/2022-23, Dt:09.09.2022-M&R works for Section No.4K/A1 area, i.e., MA and NB Type Quarters including KCOA Club for the year 2022-23 at Ganeshpuram area, Kothagudem Corporate Bhadradri Kothagudem District, Telangana State-**Rs.38,72,205/- 26.09.2022- 4.00 P.M.** **General Manager (Civil)** |
| **PR/2022-23/MP/CVL/41** |
| **DIPR.No. 6760-PP/CL/Advt/1/2022-23. Dt:14.09.2022** |


## సినీ కార్మికుల వేతనాల పెంపునకు నిర్మాతల మండలి అంగీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** తెలుగు సినీ పరిశ్రమలో గడిచిన 3 ఏళ్లుగా పరిష్కారం కానీ ఓ సమస్యకు బుధవారం ముగింపు లభించింది. తమ వేతనాలు పెంచాలంటూ సినీ పరిశ్రమకు చెందిన కార్మికులు మూడేళ్లుగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమస్యపై పలుమార్లు చర్చలు జరిగినా ఫలితం మాత్రం రాలేదు. తాజాగా బుధవారం హైదరాబాద్‌లో నిర్మాతల మండలిలో సినీ కార్మికుల సంఘాలు నిర్వహించిన సమావేశంలో ఈ సమస్య ఓ కొలిక్కి వచ్చింది. సినీ కార్మికుల వేతనాలను పెంచేందుకు నిర్మాతల మండలి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ప్రస్తుతం కార్మికులను ఇస్తున్న వేతనాలను 30శాతం మేర పెంచేందుకు మండలి అంగీకరించింది. దీనిపై గురువారం స్పష్టమైన ప్రకటన విడుదల చేయనున్నట్లు నిర్మాతల మండలి ఓ ప్రకటనలో తెలిపింది.

## కిషనన్నా వెల్‌డన్..

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు14:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యంగాస్త్రాలు సంధించారు. సీతాఫల్ మండి రైల్వే స్టేషన్‌లో 3 ఎలివేటర్లను మంగళవారం నాడు కిషన్‌రెడ్డి ప్రారంభించారు. దానిపై ట్విట్టర్ ద్వారా స్పందించిన కెటిఆర్... బిజెపి ఎంపీ తన నియోజకవర్గానికి చేసిన గొప్ప పని ఎలివేటర్లను ప్రారంభించడమే అని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ప్రాజెక్టును తీసుకొచ్చిన కిషనన్నా వెల్‌డన్ అని ఎద్దేవా చేశారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో టిఆర్ఎస్,బిజెపి మధ్య గత కొన్ని రోజులుగా తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం కొనసాగుతన్న విషయం తెలిసిందే.

## గాలి అక్రమ గనులకేసులో సిబిఐకి సుప్రీం చీవాట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** గనుల అక్రమ తవ్వకాలకు సంబంధించి కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డిపై నమోదయిన కేసు విచారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుబుధవారం సంచలన వ్యాఖ్యలుచేసింది. 12ఏళ్లక్రితం నమోదయిన ఈ కేసులో ఇప్పటివరకూ కోర్టులో విచారణజరగకపోవడం శోచనీయమని కోర్టు వ్యాఖ్యలుచేసింది. తీవ్ర అభియోగాలున్న ఇలాంటికేసుల ట్రయల్‌లో జాప్యం అంటే న్యాయాన్ని అపహాస్యం చేయడమేననికూడా కోర్టు ఘాటు వ్యాఖ్యలుచేసింది.

గాలి జనార్ధన్‌రెడ్డిపై సిబిఐ నమోదుచేసిన గనుల అక్రమ తవ్వకాలకేసు ప్రస్తుతం హైదరాబాద్ నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ కేసు విచారణపై దాఖలయిన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది.

ఈ సందర్భంగానే విచారణలో జాప్యంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఈకేసు విచారణకు సంబంధించిన పూర్తి వివరాలను అందచేయాలని నాంపల్లి సిబిఐప్రత్యే కకోర్టుకు ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా కేసువిచారణలో జాప్యానికి గల కారణాలను సీల్డ్‌కవర్‌లో అందించాలని ఆదేశించింది.

## మల్కాజ్‌గిరిలో బాలికపై అత్యాచారం..నిందితుడికి జీవిత ఖైదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి మల్కాజిగిరి కోర్టు జీవిత ఖైదు విధించింది. మల్కాజిగిరిలో నివాసం ఉంటున్న దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లిదండ్రులు విధులకు వెళ్లిన సమయంలో పెద్ద కుమార్తె(16)ను లాలూ సెబాస్టియన్ ఇంట్లోకి పిలిచి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు 2020లో మల్కాజిగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. విచారణ జరిపిన న్యాయస్థానం నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.15వేల జరిమానా విధించింది. నిందితుడు సెబ్బాస్టియన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్నాడు. గతంలో ముషీరాబాద్‌లో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నాడు.

వార్త

ముందుగా తనతో తాను కరచాలనం చేసుకోవడం అనేది మనిషన్న ప్రతివాడి బాధ్యత.(తనను తానెరుగుట)

- హెన్రీవింక్లర్ శ్రీ

# ఇంకెన్నాళ్లీ వెట్టిచాకిరి?

రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా, ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధానంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు, ఇటు అధికార వర్గాలను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఎర్రబుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడాన్ని అయిదేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం రద్దు చేసినా ఇంకా విఐపిల రాకపోకలను తెలిపే హారన్ మోతలు (సైరన్) తగ్గలేదనే చెప్పొచ్చు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్,అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మినహాయింపు ఇచ్చారు. ఎర్ర దీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్ర మోటార్ వాహనాల నిబంధనలు 1989కి సవరణ చేస్తున్నట్లు అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటించారు. బుగ్గకార్లే కాదు విఐపి సంస్కృతి వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీవ్యవస్థ ఇంకా ప్రజాస్వామ్యంలో కొనసాగడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నాలు చేస్తున్నా అది ఏదోఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నది. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్‌కాలం నుండే ఈ దుస్సంప్రదాయాన్ని పార ద్రోలలేకపోతున్నారు. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ ఆర్డర్లీ వ్యవస్థకు సుదీర్ఘచరిత్ర ఉంది. పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు అప్పట్లో ఈ ఆర్డర్లీ వ్యవస్థను బ్రిటిష్ పాలకులు ప్రవేశ పెట్టారు. ఇటీవల మద్రాసు హైకోర్టు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతిభద్రతల పరిరక్షణార్థం తుపాకి ఫైరింగ్‌లో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందిని కొందరు ఉన్నతాధికారులు తమ ఇళ్లలో పనివాళ్లుగా వినియోగించుకుంటుండడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆనాడు అధికారులకు వచ్చే ఫోన్‌కాల్స్‌ను రిసీవ్ చేసుకునేందుకు వ్యక్తిగత రక్షణ కల్పించేందుకు ఇతర పనుల్లో సహాయసహకారాలు అందించడం కోసం ఈ వ్యవస్థను తీసుకువచ్చారు. ఏస్థాయి అధికారికి ఎంతమంది ఆర్డర్లీ ఉండాలో కూడా నిబంధనలను రూపొందించారు. రానురాను ఇంటి పనులు, వంట పనులతోపాటు అనేక సొంత పనులకు వినియోగించుకుంటుండడంతో ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని గతంలో డిమాండ్లు వెల్లువెత్తాయి. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డర్లీగా పనిచేస్తున్న ఒక కానిస్టేబుల్ మృతిచెందడంతో ఈవ్యవస్థ రద్దుకు డిమాండ్ పెరిగింది. ఎట్టకేలకు రద్దు చేయకతప్పలేదు. 2013లో అప్పటి రాజ్యసభ సభ్యులు వెంకయ్య నాయుడు నేతృత్వంలోని పార్లమెంటరీ స్థాయిసంఘం ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయపడింది. కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు ఆర్డర్లీ వ్యవస్థను రద్దుచేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19వ తేదీన జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించు కుంటున్న అధికారులకు కాంపెన్స్‌టరీ అలవెన్సు కింద 160 నుంచి 250 రూపాయల వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా యథావిధిగా కొనసాగించారు. ఇటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్స్‌టరీ అలవెన్సు తీసుకుంటూనే మరోపక్క ఆర్డర్లీను నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31న కాంపెన్స్ టరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలవెన్సు రద్దు కావడంతో ఆర్డర్లీని నియమించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు అయింది. ఈ వ్యవస్థవల్ల ముఖ్యంగా హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నిసార్లు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీ వ్యవస్థ మాత్రం దూరం కాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో, తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్నవారు తమ గోడును వెల్లబోసుకున్న ప్పుడు విచారణలు చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఒక్క విషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, పోలీసు ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక, మరో దిక్కులేక అదే పదివేలు అనుకుంటూ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివిన వారితోసహా ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషన్ విద్యను అభ్యసించినవారు కూడా క్యూలు కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? కొందరు కానిస్టేబుల్స్ కూడా ఆర్డర్లీగా మగ్గిపోతున్నారు. ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరునేతలు వ్యక్తిగత పనుల కోసం వాడుకోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకేచోట ఉండడం తుపాకి వాడే పద్ధతులు, విధానాలు మరిచిపోయి అటెండర్లుగా కొనసాగుతున్నారు. ఈఆర్డర్లీ అనే పేరు అన్నిశాఖల్లో లేకపోయినా ఇది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించి వేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులు, సాటి మానవులు అన్నవిషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మ గౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

ఎవరి గురించి అయినా చెప్పాల్సి వస్తే వారిలోని మంచిని చెప్పండి. వారిలోని చెడును మాత్రం నీ మనస్సులోనే దాచుకోండి.



ఎమ్.గోర్కీ

కసరత్తు శరీరానికి పటుత్వం కలిగిస్తుంది. చదవడం మనస్సును పదును పెడుతుంది.



ఆర్.స్టీల్

## ప్రజావాక్కు



### కార్యాలయాల నిర్మాణం త్వరగా చేపట్టాలి!

రాష్ట్రరాజధాని అమరావతిలో పలుకేంద్రసంస్థలకు గత ప్రభుత్వ హయాంలో వాటికార్యాలయాల నిర్మాణానికి భూములు కేటాయించినా ఆయా సంస్థలు మూడున్నర సంవత్సరాలు గడిచినా నిర్మాణాలు ప్రారంభించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర హైకోర్టు అమరావతే రాష్ట్రరాజధాని అని ఆరు నెలల క్రితం విస్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, మేధావులు, ఉద్యోగ సంఘాలు అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా నిర్మించడానికి గట్టిగా పోరాడాలి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు, భావితరాల అవసరాలకు చాలా అవసరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పోయేది నాయకులే, పార్టీ కాదు

రాష్ట్ర విభజన జరిగాక చాలా మంది నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడిపోయారు. వీరిలో చాలామంది మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు ఆయనకి వీరాభిమానులు. ఆయన ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు ఆయన ఇచ్చిన పదవులను అనుభవించినవారు,ఇప్పుడు టిఆర్ఎస్ బిజెపిల్లో చేరి ఆపార్టీ నాయకులకు గొడుగులు పడుతున్నారు. వీరికి భజన బృందంలా తయారయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఉత్తరాది రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు.అయితే పార్టీనివీడిపోతున్న ఈ నాయకులకి ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచే సత్తా అంతకన్నాలేదు.ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ,సోనియాగాంధీల దయాదాక్షిణ్యాలువీరిపై మెండుగాఉండేవి.అందువల్లనే ఎమ్మెల్యే, ఎంపిమంత్రులు కాగలిగారు.కాంగ్రెస్‌పార్టీ ఈ నాయకులకి పార్టీలోను ప్రభుత్వంలోను ఎంతో ప్రాధాన్యతను కల్పించింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆడపిల్లలను కాపాడుకోవాలి

నేడు ఎంతోమంది ఆడపిల్ల పుట్టిందని ఆ పసిగుడ్డులను చెత్త కుప్పల్లో, ఖాళీప్రదేశాలలో, పడేసివెళ్లిపోతున్నారు. మరికొందరు చెరువుల్లో, ఇంకొందరు రైళ్ల మరుగుదొడ్లలో పడేస్తున్నారు.ఎంత అమానుషం,దారుణం.ఆడపిల్ల పుట్టిందంటే పూర్వజన్మ సుకృతంవల్లనే.వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోతే పట్టెడన్నంపెట్టి ఆదరిస్తున్న కూతుళ్లెందరో ఇంకా ఈ సమాజంలో ఉన్నారు. ఆడపిల్లలు గుండెల మీద కుంపటికాదు. వాళ్లు కన్న తల్లిదండ్రులని గుండెల్లో పూజించే మనస్సున్న అమృతమూర్తులు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పేరుకుపోతున్న సెస్సు బకాయిలు

గ్రంథాలయాల అభివృద్ధికి స్థానిక సంస్థలు చెల్లించే సెస్సులే ప్రధాన వనరు. జిల్లా గ్రంథాలయ సంస్థకు ఏటా చెల్లించాల్సిన సెస్సు కొన్నేళ్లుగా చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. దీంతో గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడుతుంది. స్థానిక సంస్థలు వసూలు చేసే ఇంటి పన్నుల నుంచి 8శాతం గ్రంథాలయ సంస్థకు చెల్లించాలి. ఈ సెస్సు నుంచే ఉద్యోగుల జీతాలు,పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలకొనుగోలు,మౌలిక సదుపాయాల కల్పన జరగాలి. ఇప్పటికే వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రంథాలయాలు పన్నుబకాయిలు వసూలు కాకపోవడంతో మరింత దిగజారిపోతున్నాయి. సిబ్బంది కొరత కూడా వేధిస్తుంది. బకాయిలు కొంతమేరకైనా చెల్లిస్తే కొన్ని సమస్యలైనా తీరుతాయని గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు అభిప్రాయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విషాదం నింపిన అగ్నిప్రమాదం

సికింద్రాబాద్ ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఏడుగురు మృత్యువాతపడడం బాధాకరం. స్కూటర్లు ఒక్కొక్కటిగా వరుసపెట్టి పేలడంతో ఆ ప్రాంతంలో భారీ శబ్దాలు వచ్చాయని అంటున్నారు. దట్టమైన పొగ, మంటలు షోరూంపైన ఉన్నరూబీహోటల్‌కు వ్యాపించాయనీ హోటల్‌లోదిగిన పలువురుపొగలకు ఉక్కిరిబిక్కిరయ్యారని తెలుస్తుంది. ఏం జరుగుతుందో తెలిసేలోపేకొందరు సజీవదహనం అయ్యారు. మరికొందరికి తీవ్రగాయాలయ్యాయి. ఇంకొందరు ప్రాణభయంతో పైనుంచి కిందకు దూకారు. తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈఘటనలో ఏడుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మరోనలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు

సభలు,సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారంచేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజల దృష్టితమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజిగా ఉంటున్నారు

-మిథునం, హైదరాబాద్

# విఆర్‌ఎల బాధలను పట్టించుకోండి

ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే స్టాఫ్ లేకపోవడం, మండలానికి ఒకరిద్దరు అరలు మాత్రమే ఉండడంతో ధరణి సంబంధిత దరఖాస్తులు, రెసిడెన్సీ తదితరాలకోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ పెండింగ్‌లో పడిపోయింది. ఒక్కో తహసీల్దార్ వద్దవందలు,వేలల్లో దరఖాస్తులు పేరుకుపోయాయి. దీంతో రైతులు,విద్యార్థులతోపాటు వేలాదిమంది ఇబ్బందులు పడుతున్నారు. వీఆర్‌ఏలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపో వడంతో స్థానికంగా ప్రజలుతీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వీఆర్‌ఏలు లేకపోవడంతోనే తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వారి సమస్యలను పరిష్కరించాలి.



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రం రాక ముందు నీళ్లు,నిధులు, నియామకాలు అంటూ గొప్పలు చెప్పిన పాలకులు అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడున్నర సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంత వరకూ వీఆర్‌ఏల సమస్యలను దాదాపు రాయభైరోజులుగా దీక్షలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం దాదాపు 23వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు కారుణ్య నియామకం ద్వారా 20వేల మంది, ఉమ్మడి రాష్ట్రంలోనే ఎపిపిఎస్సీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా మూడువేల మంది నియామకం అయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమపథకాలు, అనేకరకాల సేవలు గ్రామాల్లో వీఆర్‌ఏలు ప్రజలకు అందిస్తున్నారు. గతంలో వీరిని సుంకరి, నీరడి, తలారి, నేతిసింది,మస్కూరి, గ్రామసేవకులు,అని రకరకాల పేర్లతో పిలిచేవారు. ప్రస్తుతం గ్రామ రెవెన్యూ సహాయకులుగా పిలవబడుతున్నారు. గ్రామాల్లో చెరువులను, కుంటలను, కుంట శిఖాలను ప్రభుత్వ భూములను పరిరక్షించేది కూడా వీఆర్‌ఏలే. దాంతోపాటు పంటల నమోదులో కీలకపాత్ర పోషించేవారు వీరే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వరదలు, ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు, కరోనాలాంటి రోగాలు ప్రబలినప్పుడు అత్యవసరంగా ఎప్పటికప్పుడు నష్టాన్ని అధికారులకు తెలపడంలో, అధికారుల నుంచి వచ్చే సహాయ సహకారాలను ప్రజలకు అందించే విధులు నిర్వహిస్తారు. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 36 రకాల విభాగ అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు వారికి క్షేత్రస్థాయిలో సహాయసహకారాలు అందించి వారికి అండగా ఉంటారు. పోలీసు డిపార్ట్‌మెంట్ వారికిగ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగినప్పుడు, రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు, గుర్తుతెలియని శవాలు లభ్యమైనప్పుడు ఎప్పటికప్పుడు పోలీసు వారికి సమాచారం అందించి శాంతిస్థాపనకు తోడ్పడే గ్రామ రక్షకులు వీఆర్‌ఏలే. నీటిపారుదల శాఖకు సంబంధించిన చెరువులు, కుంటలు,ఆయకట్టుపరిధి పంటలు, ఆనకట్ట నాణ్యత గురించి, కాలువల ద్వారా పంట సేద్యానికి అందించే నీరు పరిధి, పంటల నీటి తీరువా వసూలు చేసేదివీరే. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ కాపాడేది వీఆర్‌ఏలు. వీఆర్‌ఏలు టెక్నికల్‌గా రెవెన్యూ సహాయకులే అయినా అన్నిశాఖల కోసం పని చేస్తున్నారు. వైద్యవిధాన పరిషత్‌కు సేవలందించడంలో భాగంగా ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో శుక్రవారం డ్రై డేలో పాల్గొంటున్నారు. ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కరోనా సమయంలో కీలకంగా పనిచేశారు. రైతుబంధు,రైతుబీమా, ఆసరా పెన్షన్లు, జనన, మరణ ధ్రువీకరణలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి అన్ని పథకాల అమలులో వీఆర్‌ఏల పాత్ర ఉన్నది. గ్రామాల్లో



ఇసుక, వృక్ష సంపదను కాపాడేందుకు శ్రమిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొని ఇసుక మాఫియా కుట్రలకు చాలా మంది బలయ్యారు. అనేకమంది వీఆర్‌ఏల మీద దాడులు జరుగుతున్నాయి. అయినా వీఆర్‌ఏలు వెనక్కితగ్గకుండా వారి బాధ్యతలను నిర్వర్తిస్తుంటే రాష్ట్రప్రభుత్వం వారికి ఇస్తున్న గుర్తింపు ఏది? అన్నింటిలో కీలకపాత్ర పోషిస్తున్న వీఆర్‌ఏలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవవేతనం రూ.10,500 మాత్రమే.పని ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం తమను ఉద్యోగులుగా గుర్తించి పే స్కేలు అమలు చేయడం లేదని వీఆర్‌ఏలు బాధపడుతున్నారు. ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి జీతాలు పెంచుతున్నట్లు వీఆర్‌ఏల జీతాలు కనీస వేతనాలు పెంచమని విఆర్‌ఏలు కోరుతున్నారు.ఇక ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా విఆర్‌ఏలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగినవారికి ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించి రెండేళ్లు కావస్తున్నది. ఈ హామీని అమలు చేయాలని అనేకసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, రెవెన్యూ ఉన్నత అధికారులకు దరఖాస్తులు ఇచ్చి దండాలుపెట్టినా పెడచెవినపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దఫదఫాలుగా నిరసనలు తెలిపితే పోలీసులతో అరెస్టులువంగూరు చేయించి, నిర్బంధించారు. అనేక మంది విఆర్‌ఏలను గాయపరిచారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోయారు. 2020 సెప్టెంబర్ 9న శాసనసభలో నూతన రెవెన్యూ చట్టాన్ని ప్రతిపాదిస్తూ వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి విఆర్‌ఎలను కొనసాగిస్తాం వీఆర్‌ఏలు తరతరాలుగా అతితక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నారు. నూటికి 95శాతంమంది ఎస్సీ,ఎస్టీ,బిసిలు. ఎంబిసిలే ఎక్కువగా ఉన్నారు.వీరంత సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళిత వర్గాలే. వారికి న్యాయం చేస్తాం,పేస్కేల్ ఇస్తాం. వయసు పైబడిన తండ్రుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తాం. చదువు కున్న వారికి విద్యార్హతలను బట్టిప్రమోషన్లు కల్పిస్తామని స్వయాన ముఖ్యమంత్రే నిండు అసెంబ్లీలో ప్రకటించారు. కానీ నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్నా అమలుకు నోచుకోలేదు. పేస్కేలు వస్తేబతుకులు మారుతాయి.జీతం పెరుగుతుంది.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వస్తుందని ఆశించి ఎదురు చూస్తున్న వీఆర్‌ఏలకు నారాశే మిగిలింది. వేలాదిమంది వీఆర్‌ఏలు చలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించి, నిరసనలు తెలిపిన ఫలితంగా రెండవసారి అసెంబ్లీలో సిఎం వీఆర్‌ఏ గురించి మాట్లాడుతూ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని చెప్పికూడా నాలుగు నెలలు దాటింది.కానీ ఇప్పటివరకు ఏఒక్కఫైలు కూడా కదలలేదు. 2017 ఫిబ్రవరిన ప్రగతిభవన్‌లో వీఆర్‌ఏ సంఘాల నాయకుల సమక్షంలో వీఆర్‌ఏలందరికీ సొంత గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని,అర్హత కలిగిన వీఆర్‌ఎలందరికీ వీఆర్వో,అటెండర్, వాచిమెన్,జీపు డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్, తదితర ఖాళీ ల్లో ప్రమోషన్లు కల్పిస్తామని ప్రతినెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లుగా జీతాలు చెల్లిస్తామని కూడాముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఐదేళ్లు దాటుతున్నా దానికి అతీగతీలేదు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే స్టాఫ్ లేకపోవడం, మండలానికి ఒకరిద్దరు అరలు మాత్రమే ఉండడంతో ధరణి సంబంధిత దరఖాస్తులు, రెసిడెన్సీ తదితరాల కోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ పెండింగ్‌లో పడిపోయింది. ఒక్కో తహసీల్దార్ వద్దవందలు,వేలల్లో దరఖాస్తులు పేరుకుపోయాయి. దీంతో రైతులు,విద్యార్థులతోపాటు వేలాదిమంది ఇబ్బందులుపడుతున్నారు.వీఆర్‌ఏలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో స్థానికంగా ప్రజలుతీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యలు వీఆర్‌ఏలు లేకపోవడంతోనే తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి సమస్యలను పరిష్కరించాలి.●

# ప్రకృతిని కొల్లగొడుతున్న విహారయాత్రలు

పూసాల సత్యనారాయణ

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు” విహారయాత్రలు ప్రకృతిని వెంటాడి ఏడిపించుతున్నాయి అనడానికి గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న చెత్తనే సాక్ష్యం.వెండి కొండలు కనువిందు చేసే హిమాలయాలు, మను దోచుకునే మానససరోవరం ఎంత సేపు చూసినా తనివి తీరదు. అవి ప్రకృతి ప్రేమికులను రా రమ్మని పిలుస్తుంటాయి. వారు తిని పారవేసే చెత్తను మాత్రం ప్రకృతి జీర్ణించుకోలేకపోతుంది పాపం! చార్ ధాం యాత్రకైతే ఒక్కో సీజన్‌లో దాదాపు ముప్పది నాలుగు లక్షల మంది వెళుతున్నారట. ప్రాణాలకు తెగించి మరీ ఎంతో కష్టమైన ఎవరెస్టును ఎక్కడానికే యేటా వేలమంది ఉబలాట పడుతున్నారంటే దానికున్న క్రేజీ ఎంతో అర్థం చేసుకోవచ్చు. వీళ్ల కోరికలు నెరవేరుటకు ఇంతకు అక్కడ ఏమి జరుగుతుంది తెలుసుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. ముఖ్యంగా ప్రభుత్వం కళ్లు తెరిచి విహారయాత్రలకు కళ్లెంవేయాలి.లేనియెడల ముంచుకొస్తున్న ముప్పు తప్పదు. లక్షల సందర్శకుల కొరకు వసతి, రవాణా, సౌకర్యాలు కల్పించే నిమిత్తం అడవులను నరికి, కొండలను తొలిచి భవన నిర్మాణాలు చేపడుతున్నారు. విద్యుత్ ప్రాజెక్టులు కడుతున్నారు. రోడ్లు వంతెనలు వేస్తున్నారు. హోటల్‌లు ఇతర భవనాలు అనుబంధ వ్యాపారాల కేంద్రంగా విస్తరిస్తూనే ఉన్నాయి. ఇవన్నీ ఉష్ణోగ్రతలను పెంచుటకు ముఖ్య కారకాలు. పర్యాటకులు వారితో తెచ్చుకున్న ఆహారపదార్థాల్ని తిని ఎక్కడ పడితే అక్కడే పడేసిన ఫలితంగా, టన్నుల కొద్దిచెత్త పోగు అవుతుంది ఎవరెస్టు శిఖరాన ప్రపంచంలోనే ఎత్తైన చెత్త కుప్పగా తయారైంది అనడంలో అతిశయోక్తి లేదు. వాడి పారేసే వస్తువులతో కుప్పలు తెప్పలుగా ప్లాస్టిక్ పోగు అయి నీటి మార్గాలకు అడ్డుపడి నేలకు ఊపిరి ఆడకుండా చేస్తుంది.యాత్రికులను తీసుకెళ్లే గుర్రాలు, గాడిదలు, వాటి వ్యర్థాలు పర్యావరణాన్ని చిందరవందర చేస్తూనే ఉన్నాయి.ఆనందం ఒక దిక్కు దుఃఖం మరో దిక్కు అన్నట్లుగా ఉన్నది.ఇవి పర్యాటకులు ఏ మాత్రం పట్టించుకునే స్థితిలో లేరు. ప్రభుత్వంమాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా దురదృష్టకరం. విహార యాత్రలతో, హిమాలయ ఉష్ణోగ్రత దాదాపు రెండు డిగ్రీల సెల్సియస్ దాకా పెరిగిందని అంచనా. భూతాపం ఒక్క డిగ్రీ పెరిగినా చాలు వాతావరణం అల్లకల్లోలం కావడానికి. మంచుకొండలు కరిగిపోతున్నాయి. మూడవ ధ్రువంగా పేరొందిన హిమాలయాల్లో పాతికేళ్ల క్రితంతో పోలిస్తే రెట్టింపు వేగంగా మంచు కరిగిపోతుందట. చేజేతులా కొని తెచ్చుకుంటున్న ప్రమాదమే పెరుగుతున్న భూతాపం మరి! దీనికి తోడుగా కర్బన వాయువుల విడుదల అడవులు నరికి వేత గనుల తవ్వకం, బొగ్గు వాడకం, విపరీతమై ట్రెక్కింగ్, పర్యాటకుల రద్దీ మంచు కొండలు కరిగిపోవడానికి కారణం అని నిపుణులు చెబుతున్నారు. ప్రకృతి సంరక్షణ చాలా అవసరమని పర్యాటకాన్ని చూసుకుంటే నష్టాలను కొన్ని తెచ్చుకోవడమే అవుతుందని తేటతెల్లమైంది. మంచు ఫలకాలు కరిగిపోతుంటే జీవనాధారంగా ఉన్న సెలయేళ్లు యేళ్ల తరబడి ఆమట్టిలో ఇరుక్కుని ఉన్న పురాతన బ్యాక్టీరియా వైరస్‌లకు జీవం వస్తుంది. అవి మానవాళికి ప్రమాదకరంగా మారుతాయి. కొంతప్రాంతాల్లో నివసించే వారికి తాగు నీరు లభించదు. భూతాపం వలన మంచు పర్వతాలు కరిగి నదులకు వరదలు వచ్చి పరీవాహక ప్రాంతాలని దెబ్బతిస్తాయి. వన్యప్రాణులు కనుమరుగు అవుతున్నాయి. జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. మనుషుల సంచారం పెరిగేకొద్దీ అరుదైన ఔషధ మొక్కలు మెల్లమెల్లగా అంతరించి పోయే ప్రమాదం ఉంది. మరో ముఖ్యమైన అంశం ఏమనగా పెర్మాఫ్రాస్ట్. ఇది ధృవ ప్రాంతాలలో భూమి ఉపరితలం క్రింది పొర. శతాబ్దాలుగా ఘనీభవించి ఉన్న ఈ పొర మంచుతో పాటు ఇది కరగడం ప్రారంభమైందంటే అందులోనే సూక్ష్మ క్రిములు అన్ని డికంపోజ్ అవుతాయి.ఆ క్రమంలో కార్బన్ డయాక్సైడ్ మీథేన్ లాంటి గ్రీన్ హౌజ్ వాయువులు వెలువడుతాయి.వాటివల్ల ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది.యేళ్ల తరబడి ఆ మట్టిలో ఇరుక్కుని ఉన్న పురాతన బ్యాక్టీరియా వైరస్‌లకు జీవం వస్తుంది. అవి మానవాళికి ప్రమాదకరంగా మారుతాయి అని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మంచు కరిగిన నీళ్లన్నీ సముద్రంలోనికి వెళ్లిపోయిన యెడల భూమి ద్రవ్య రాశిలో మార్పు వచ్చి భూభ్రమణం మార్పు వస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇన్ని ప్రమాదాలు పొంచి ఉన్నప్పటికీ, హెచ్చరికలు చేసినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఏ మాత్రం స్పందనలేకపోవడం గమనించదగిన విషయం. రోజు రోజుకు పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? పర్యావరణ శాఖ ఉన్నట్లా లేక లేనట్లా! రాజకీయాలు, పదవులు, దర్పం తప్ప సమర్థవంతమైన పరిపాలన ఎక్కడా కాకరావడం లేదు. రాజకీయాలు పక్కకు పెట్టి కళ్లు తెరిచి కరుగుతున్న మంచును ఆపడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరమైన పరిశోధనలు ప్రోత్సహించాలి.‘చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు’ అన్నచందంగా కాకుండా పుడమి వేడెక్కకుండా చూసే బాధ్యత అందరిపై ఉన్నది. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టవద్దు. ఇప్పటికైనా విహార యాత్రలకు కళ్లెం వేయాలి. నిర్దిష్టమైన సమయాలు నిర్ణయించి పర్యాటకులకు అనుమతి ఇవ్వాలి. వ్యాపార దృష్ట్యా కాకుండా ప్రజా క్షేమం దృష్టిలో పెట్టుకొని పుడమి తల్లిని కాపాడుతారని ఆశిద్దాం. ●

# ఇంజినీరింగ్ రంగానికి తలమానికం ‘మోక్షగుండం’



సుంకవల్లి సత్తిరాజు

ప్రతిభ అంటే సంతలో కొని తెచ్చుకునే వస్తువు కాదు. అద్దెకు తెచ్చుకుంటే దొరికేది కాదు. అహోరాత్రులు ఎంతో శ్రమించి, ఎన్నో విషయాలను అధ్యయనం చేసి, అవగాహన చేసుకుని, అన్ని సుఖసౌఖ్యాలను త్యజించి పట్టుదలతో ముందుకు సాగడంలోనే నిజమైన ప్రతిభ వెలికి తీయబడుతుంది. కేవలం స్వప్రయోజనాల కోసం వినియోగించుకునే ప్రతిభ వలన దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదు. నిర్మాణాత్మకమైన ఆలోచనలతో, దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించే ప్రతిభ వలన వ్యక్తిగత గౌరవంతోపాటు, దేశ గౌరవం కూడా ఇనుమడిస్తుంది. మేధస్సును సకల మానవాళి ప్రయోజనాల కోసం వినియోగించాలి. ఎంతో మంది మేధావులు తమ సుఖాలను త్యాగంచేసి, ప్రజల కోసం తమ మేధాశక్తిని వినియోగించి, చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయారు. అలాంటి కోవకు చెందిన వాడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య. కొంత మంది వ్యక్తులు కారణజన్ములు. వారి వలన ఎన్నో సత్కార్యాలు జరుగుతాయి. ప్రజల కోసం జీవించి, ప్రజల కోసం శ్రమించి మరణించినా జనహృదయాల్లో మహోన్నత స్థానం సంపాదించి విశేషఖ్యాతినార్జించి ఆచంద్రతారార్కంగా నిలిచిన మహనీయుల జీవితాలను, దేశ ప్రజల క్షేమం కోసంవారు పడిన కష్టాలను, వారి సేవలను స్మరించుకోవడం మన కనీస బాధ్యత. వర్తమాన చరిత్రను పరిశీలిస్తే ప్రచారాలు, ఆర్భాటాలదే అగ్రభాగం. గోరంత చేసి కొండంతగా చిత్రీకరించుకోవడం భావిచరిత్రకు వక్రభాష్యం చెప్పడమే అవుతుంది. చరిత్రకు కళంకాన్ని ఆపాదించడమే అవుతుంది. ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా నిజాయితీ, అంకితభావం, అకుంఠిత దీక్షాదక్షలతో దేశాన్ని ఉన్నత శిఖరాలపై నిలబెట్టే నిస్వార్థపరులను నిరంతరం స్మరించుకోవాలి. వారి శ్రమను అనుభవిస్తూ సౌకర్యవంతంగా జీవిస్తూ వారి కృషిని మరవడం దౌర్భాగ్యం. మేధావులను, మహోన్నతమైన వ్యక్తులను కనీసం వారి జయంతి సందర్భంగానైనా స్మరించుకోవడం మన సంస్కారం. ఈ దేశానికి తన మేధస్సునంతా రంగరించి, ఎవరికీ సాధ్యం కాని పలు నిర్మాణాలను, అబ్బురపరిచే నీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ నైపుణ్యం ఈనాటికీ వేనోళ్ల కొనియాడబడుతున్నది. నేటికీ చెక్కుచెదరని జలాశయాల నిర్మాణంలో విశ్వేశ్వరయ్య అనుసరించిన పద్ధతులు ఈనాటి ఆధునిక ఇంజినీరింగ్ పరిజ్ఞానానికి సవాల్‌గా నిలుస్తున్నాయి. ఎలాంటి సౌకర్యాలు లేని నాటికాలంలో యాంత్రీకరణ, సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో కేవలం తన మేధస్సునే పెట్టుబడిగా పెట్టి, ఆనకట్టలు కట్టి, లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడంతోపాటు వరద గేట్లను నిర్మించి ప్రజలను వరద ముంపు నుంచి కాపాడిన అత్యంత నైపుణ్యం గల ఇంజినీరింగ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలోని మోక్షగుండం అనే గ్రామానికి చెందినవారు. ఈ కారణంగానే విశ్వేశ్వరయ్య ఇంటిపేరు ‘మోక్షగుండం’ గా స్థిరపడిపోయింది. ఎం.విగా పిలవబడే మోక్షగుండం



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

విశ్వేశ్వరయ్య ఇప్పటి కర్ణాటకరాష్ట్రంలోని ముద్దెనహళ్లి అనేగ్రామంలో జన్మించారు. చిక్క బళ్లాపూర్, బెంగళూరు ప్రాంతాల్లో ప్రాథమిక విద్య, మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ డిగ్రీ పూర్తి చేసి, పూనెలో సివిల్ ఇంజినీరింగ్ ఉత్తీర్ణులయ్యారు. ఉపకారవేతనం మీద చదివి, ఇంజినీరింగ్ రంగంలో విశేష ప్రతిభ కనబరచిన విశ్వేశ్వరయ్యను నేటి విద్యావంతులు ఆదర్శంగా తీసుకోవాలి. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా ఎంతో పట్టుదలతో, మనో నిబ్బరంతో చదివి అపారమైన మేధాసంపత్తి గడించి, రాజనీతిజ్ఞుడిగా, ఇంజినీర్‌గా, సేవాతత్పరుడిగా, ఆర్థికవేత్తగా, ఇలా ఎన్నో రంగాల్లో ప్రావీణ్యత గడించారు. మైసూరు సంస్థానంలో దివానుగా పనిచేసి,విద్యారంగానికి విశేష సేవలు అందించారు. పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడ్డారు.అనేక విద్యాలయాల స్థాపనకు కృషిచేశారు. ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత ముంబాయి పబ్లిక్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేశారు. అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. హైదరాబాద్, ముంబై నగరాల్లో, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థకు ఆయన చేసిన కృషి మరవలేనిది. కృష్ణ రాజసాగర్ కన్నడిగుల దేవాలయంగా పేర్కొనబడుతున్నది. మైసూర్‌లోని కృష్ణరాజసాగర్ ఆనకట్ట విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం. 1908వ సంవత్సరం, సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్ నగరాన్ని మూసీనదీ వరద ప్రవాహం ముంచెత్తింది. అన్ని వీధులు జలమయమైయ్యాయి. తుగ్యానీ సితంబర్‌గా పిలవబడే నాటి విపత్తు భాగ్యనగరానికి తీరని నష్టం కలిగించింది. 20వేలకుపైగా ఇళ్లు శిధిలమైపోయాయి. 15వేల మందికిపైగా ప్రజలు చనిపోయారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతటి ఘోరవిపత్తు భవిష్యత్తులో పునరావృతం కాకూడదన్న ధ్యేయంతో అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ అలీఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు మూసీనది వరదల నుండి భాగ్యనగర ప్రజలను రక్షించే బాధ్యతను అప్పగించడం జరిగింది. గ్వాలియర్‌లోని టిగ్రా డామ్ విషయంలోను, బీహార్‌లోని గంగానదిపై నిర్మించిన మొకామా బ్రిడ్జి విషయంలోను విశ్వేశ్వరయ్య కృషి, సాంకేతిక సహాయం ఎంతగానో దోహదపడ్డాయి. విశాఖ పోర్టురక్షణ కోసం, తిరుమల ఘాట్‌రోడ్ కోసం విశ్వేశ్వరయ్య విశేషకృషి చేశాడు. భారత దేశం లోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరని నిర్మాణాలకు ఆయన ఊపిరిపోశాడు. భారతదేశంలోని పలు విశ్వవిద్యాలయాల ఆయనకు గౌ. డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. అనేక సంస్థల్లో ఆయనకు గౌరవ సభ్యత్వం ఇవ్వబడింది. ఆయనకు ఎన్నో స్వదేశీ, విదేశీ అవార్డులు లభించాయి. బ్రిటిష ప్రభుత్వం కూడా ఆయన మేధస్సుకు మెచ్చి, ఆ దేశపు అత్యున్నత పౌరసత్కారం బ్రిటిష్ నైట్ హుడ్‌తో సత్కరించింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజి నీరింగ్ ప్రతిభకు, ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడమే కాకుండా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15వ తేదీని జాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా ప్రకటించింది. కేవలం భారతదేశంలో మాత్రమే కాదు శ్రీలంక, టాంజానియా వంటి దేశాలు కూడా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని జాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా ప్రకటించడం భారతదేశానికి గర్వకారణం. విశ్వేశ్వరయ్య జాతికి అందించిన సేవలను, నేటి ఇంజినీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇంజినీరింగ్ రంగంలో ప్రపంచస్థాయి నైపుణ్యం సంపాదించాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 61.50 కోట్లకు చేరిన కరోనా బాధితులు
## 65.21 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, సెప్టెంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి .ప్రతి పదిలక్షల జనాభాలో 79వేలమందికి కరోనాసోకుతుంటే 836 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 61.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.21 లక్షలమంది చనిపోయారు. మరో 41,266 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 59.41కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం



అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.11 లక్షలమంది చనిపోయారు. మరో 9005 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.80కోట్లవరకూ ఉంటే మరో 39.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.30 లక్షలమంది చనిపోయారు. మరో 8957 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.71 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.74 లక్షలమంది చనిపోయారు. మరో 11,822 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52 లక్షలకేసులు ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లవరకూ కరోనాకేసులునమోదుకాగా 13.27లక్షలమంది చనిపోయారు. మరో 10,343 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 5.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉంటే మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20,125 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.71 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు ఆదేశాల నివేదికలను బట్టి స్పష్టం అవుతోంది. అయినా చిన్నదేశాలు మరింత అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాల పాలకవర్గాలను మరింతగా హెచ్చరిస్తోంది.

# విద్వేష ప్రసంగాలపై చర్యలు

## ఐపిసి, ఆర్పీ చట్టాల కింద చర్యలు తీసుకోవాలి

## చేతులెత్తేసిన ఇసి

## సుప్రీంకోర్టులో అఫిడవిట్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశవ్యాప్తంగా ఎన్నికల సమయంలో నేతలు రాజకీయ ప్రత్యర్థులపై సాగిస్తున్న విద్వేష ప్రచారంపై చర్యలు తీసుకునే విషయంలో ఎన్నికల సంఘం తన అశక్తత వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో విద్వేష ప్రసంగాల్ని అడ్డుకునేందుకు నిర్దిష్ట చట్టం లేకపోవడంతో తాము ఐపిసి, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కేసులు పెట్టాల్సి వస్తోందని వెల్లడించింది. ద్వేషపూరిత ప్రసంగాలపై లా కమిషన్ నివేదిక 267లోని సిఫార్సులను అమలు చేసేందుకు తగివన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ చేసిన విజ్ఞప్తిపై ఈసీ స్పందించింది. ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు లా కమిషన్ పార్లమెంటుకు ఎలాంటి సిఫారసులు చేయలేదని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎన్నికల సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు, వదంతులను వ్యాప్తి చేయడంపై నిర్దిష్ట చట్టం లేకపోవడం వల్ల భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి), ప్రజాప్రాతినిధ్యాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని భారత ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో పేర్కొంది. రాజకీయ పార్టీల సభ్యులు సమాజంలోని వర్గాల మధ్య అసమ్మతిని సృష్టించే ప్రకటనలు చేయకుండా ఉండేలా చట్టం అవసరమని ఈసీ తెలిపింది. లా కమిషన్ ఆఫ్ ఇండియా, తన 267వ నివేదికలో ఒక రాజకీయ పార్టీని అనర్హులుగా గుర్తించే అధికారాన్ని ఎన్నికల సంఘానికి ఇవ్వాలా వద్దా అని సుప్రీంకోర్టు వేసిన ప్రశ్నకు ఎటువంటి సిఫార్సులు చేయలేదని ఈసీ తెలిపింది. ద్వేషాన్ని రెచ్చగొట్టడం, భయాన్ని కలిగించడం, కొన్ని సందర్భాల్లో హింసను ప్రేరేపించడం వంటి నేరాలకు జరిమానా విధించేందుకు క్రిమినల్ చట్టంలో సవరణలను సూచించేందుకే లా కమిషన్ పరిమితమైందని ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రచార సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు తరచుగా మతం, కులం, సంఘం వంటి విజ్ఞప్తులతో పరస్పరం అనుసంధానించబడి ఉంటాయని ఈసీ పేర్కొంది. ఇది అనేక అత్యున్నత న్యాయస్థానం తీర్పులను ప్రస్తావించింది. వాటిలో అభిరామ్ సింగ్ కేసు అభ్యర్థి కూడా ఉంది. అతని ఏజెంట్ ద్వారా మతం, కులం, జాతి, సంఘం, భాష ఆధారంగా అభ్యర్థికి ఓటు వేయమని లేదా ఓటు వేయకుండా ఉండమనే విజ్ఞప్తి 1951 చట్టం ప్రకారం ఓటర్లు అవినీతికి పాల్పడినట్లు అవుతుందనేది ఇందులో కీలకాంశం. ఈ తీర్పు జనవరి 2017లో రాజకీయ పార్టీల దృష్టికి తీసుకొచ్చామని, ద్వేషపూరిత ప్రకటనలు చేయడం మానుకోవాలని పార్టీలకు ఈసీ సూచించింది. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రకటనలను ఎన్నికల పిటిషన్లలో లేవనెత్తవచ్చని కూడా తెలిపింది. ప్రవర్తనా నియమావళికి చట్టపరమైన పవిత్రత' లేనప్పటికీ, మతపరమైన ప్రకటనలు చేయడం మానుకోవాలని పార్టీలను కోరుతూ కోడ్‌లో మార్గదర్శకాలను ప్రవేశ 'పెట్టినట్లు ఈసీ తెలిపింది. ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిపై కఠిన చర్యలకు షోకాజ్ నోటీసులు జారీచేస్తున్నట్లు తెలిపింది.

## నిర్మాణంలో ఉన్న భవనం లిఫ్ట్ కూలి
## ఎనిమిది మంది కార్మికులు మృతి

**అమ్మదాబాద్, సెప్టెంబరు 14:** అహ్మదాబాద్‌లోని నిర్మాణంలో ఉన్న భవనం ఎలివేటర్ కూలడంతో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. అహ్మదాబాద్‌నగరంలో నిర్మిస్తున్న హైరైజ్‌భవనం ఆస్పైర్2 ఆవరణలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గుజరాత్ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోనే ఈ భవన నిర్మాణంజరుగుతోంది. ఏడో అంతస్తునుంచి నిర్మాణానికి వినియోగించే లిఫ్ట్ కూలిపడిపోయింది. వర్కర్లను తీసుకెళుతున్న ఎలివేటర్ ఏడో అంతస్తునుంచి కిందకి కూలిపోయిందని తేలింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోయినట్లు డిసిపి లావినా సిన్హా తెలిపారు. ప్రమాదంసమయంలో ఎనిమిది మంది కార్మికులు లిఫ్ట్‌లో ఉన్నారని, వీరంతా పైకి వివిధ నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నారని, ఆకస్మికంగా బుధవారం ఉదయం లిఫ్ట్ తెగి కిందపడిపోయిందని దీనితో ఈ కార్మికులు లిఫ్ట్‌ఛాంపర్‌లో ఉండిపోయి చనిపోయారన్నారు.

కార్మికులందరూ కూడా పంచమహల్ జిల్లా నుంచి వచ్చినవారే. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈసంఘటనపై దర్యాప్తు చేసామని, బాధ్యులయిన బిల్డర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ సంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు.



## 10 మంది ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి కుట్ర మంతనాలు

### బిజెపి కేంద్ర కమాండ్‌పై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు14:** పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి బేరసారాలు చేసిందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి పంజాబ్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రయత్నిస్తున్నదని కేజ్రీవాల్ అన్నారు. రాష్ట్రంలోని భగవంత్‌మాన్ సర్కార్‌కు చెందిన పది మంది ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.20 నుండి 25 కోట్లు బిజెపి ఆఫర్ చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇందుకు సమాధానంగా పంజాబ్‌లోని బిజెపి మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధారంలేని ఆరోపణలు చేస్తున్నదని, వారు అంటున్నవని శుద్ధ అబద్ధాలని, ప్రభుత్వ వైఫల్యాన్ని పక్కదారిపట్టించేందుకు తమపై నిందలు వేస్తున్నదని అన్నారు. పంజాబ్ ఆర్థిక మంత్రి హార్పల్ సింగ్ చీమా చండీగఢ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ లోటస్‌లో భాగంగా బిజెపి రాష్ట్రంలో కొంత మంది ఆప్ శాసనసభ్యులను సంప్రదించిందని స్పష్టం చేశారు. ఏడు నుండి పది మంది ఆప్ ఎమ్మెల్యేలకు డబ్బు, పదవుల ఆశ చూపించిందని ఆప్ సీనియర్ నాయకుడు ఒకరు పేర్కొన్నారు. పంజాబ్‌లో మా ఎమ్మెల్యేలను టెలిఫోన్ ద్వారా కలిసారని, మరికొంతమందిని బిజెపి కేంద్ర నాయకత్వం ద్వారా సంప్రదించారని చీమా అన్నారు. ఢిల్లీలో బిజెపి అగ్రనాయకులతో ఏర్పాటయ్యే వద్దె బావూజీ' సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఇస్తామని మా ఎమ్మెల్యేలతో చెప్పారని ఆయన అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలకు పదవుల ఆశ చూపించి బిజెపి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎత్తుగడలు వేస్తున్నదని చీమా ఆరోపించారు. ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలకు రూ.50 కోట్ల నుండి 70 కోట్లు ఆఫర్ చేశారని కూడా చెప్పారు. ఆప్ ప్రభుత్వానికి 92 మంది ఎమ్మెల్యేలుంటే, అందులో అందులో 35 మంది ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకుని, మిగతా వారిని ఇతర పార్టీల నుండి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని కొంత మంది ఎమ్మెల్యేలు చెప్పినట్లు చీమా వెల్లడించారు. మధ్యప్రదేశ్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, అలాగే ఇతర రాష్ట్రాల నుండి కొనాలని చూస్తున్నారన్నారు. ఇక్కడ కూడా వారిని సంప్రదిస్తున్నట్లున్నారు అన్నారు. ఢిల్లీలో రూ.800 కోట్లతో ఎమ్మెల్యేలను కొనాలని చూసిన బిజెపి పంజాబ్ లో రూ.1,375 కోట్లతో 55 ఎమ్మెల్యేలను కొనాలని ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యాన్ని అంతమొందించాలని ప్రయత్నిస్తున్న బిజెపి ఆటలు ఢిల్లీలో విఫలమైనట్లుగానే పంజాబ్‌లోను సాగవని ఆప్ నాయకుడు చీమా తీవ్రంగా విమర్శించారు. ఆప్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తల మద్దతు ఢిల్లీ, సిఎం అరవింద్ కేజ్రీవాల్, సిఎం భగవంత్ మాన్‌లకు పూర్తిస్థాయిలో ఉందని, వారికి ఎవరు కదల్చలేరని ఆయన ఖండించారు. ఏడు నుండి పదిమంది ఎమ్మెల్యేలను బిజెపి వారు ప్రత్యక్షంగా, పరోక్షంగా సంప్రదించారని వెల్లడించారు. బిజెపి సంప్రదించిన ఎమ్మెల్యేల పేర్లు అవసరమైనప్పుడు వెల్లడిస్తామని, చాలా మంది ఎమ్మెల్యేలకు బిజెపికి వారి నుండి ఫోన్‌కాల్స్ వచ్చాయని చెప్పారని పేర్కొన్నారు. పంజాబ్‌లో ఆప్ నాయకులపై సిబిఐ, ఇడి దాడులు కూడా జరిగాయన్నారు. మేము చట్టపరంగా ముందుకు వెళతామని, బిజెపి సంప్రదించిన ఎమ్మెల్యేల పేర్లు, వారి విధానాన్ని ఆధారాలతో సహా సమయం వచ్చినప్పుడు ప్రజల ముందుంచుతామని చీమా స్పష్టం చేశారు. పోలీసులు, ఇంటెలిజెన్స్ ఈ విషయంపై చర్యలు తీసుకునేందుకు ఎదురు చూస్తున్నదని, చట్టపరంగా నిపుణులతో కలిసి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5096, మృతులు 19
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,07,471

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5096కేసులు నమోదయ్యాయి.19 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45, 07,471కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39, 36,092మంది కోలుకోగా 43,163మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,216కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,11,976కి చేరగా,79,58,170మంది వరకు కోలుకున్నారు.1,48,293మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,74,646కి చేరింది.

అందులో 66,92,045 మంది కోలుకున్నారు. 70, 928మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,59,218కి చేరింది. అందులో 40,15,187మంది కోలుకున్నారు. 40,267 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,74,514కి చేరింది.అందులో 35,31, 665మంది కోలుకున్నారు.38,038మంది మరణించారు.

## బంగ్లాను ఖాళీచేయాలని మాజీ ఎంపి సుబ్రమ్మాణ్యస్వామికి ఆదేశం

### ఆరువారాల్లోపు ఖాళీచేయాలని తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** బిజెపి మాజీ రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామిని ప్రస్తుతం తాను ఉంటున్న ప్రభుత్వ బంగ్లాను ఖాళీచేసి ఆరు వారాల్లోపు ఎస్టేట్ అధికారికి అప్పగించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.



ఆయన పదవీకాలం 2022 ఏప్రిల్ 24వ తేదీతోముగిసింది. దీనితో మరొకరికి కేటాయించేందుకుగాను భవనం ఖాళీ చేయాలని ఆదేశించింది. జస్టిస్ యశ్వంత్‌సిన్హా ఈసందర్భంగా విచారణలో బంగ్లాను కేవలం ఐదేళ్లకాలానికి మాత్రమే ఆయనకు కేటాయించారని, కాలపరిమితి ముగిసిందని పేర్కొన్నారు. జట్‌కేటగిరీ భద్రత ఉన్న ప్రజాప్రతినిధికి ప్రభుత్వ వసతిని కేటాయిస్తూ ఉన్న ఆధారాలు ఏమీ కోర్టుకు చూపించలేకపోయారని, అందువల్ల స్వామి పిటిషన్‌ను స్వీకరించలేమని తెలిపారు. అదే బంగ్లాను తనకు తిరిగి కేటాయించాలని, 2016 జనవరి 15వ తేదీ తనకు కేటాయించిన బంగ్లానే తిరిగి మళ్లీ ఇవ్వాలనిదాఖలుచేసి నిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించలేదు. తనకు పొంచి ఉన్న ముప్పు దృష్ట్యా తనను మళ్లీ అదే బంగ్లాలో నివసించేందుకు వీలుగా తనకు ఆ వసతిని కేటాయించాలని ఆయన కోరారు.

### బ్రిటన్ రాణి అంత్యక్రియలకు హాజరవుతున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబరు1 4:** బ్రిటన్‌రాజధాని లండన్‌లో ఈనెల 19వ తేదీ జరగనున్న బ్రిటన్‌రాణి ఎలిజబెత్2 అంత్య క్రియలకగాను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హాజరవుతున్నారు. భారత ప్రభుత్వం తరపున ఎలిజబెత్‌రాణికి సంతాప సందేశం ఇచ్చేందుకు ఆమె వెళుతున్నట్లు భారత విదేశాంగశాఖ బుధవారం వెల్లడించింది.



రాష్ట్రపతి ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధాని నరేంద్రమోడీలు ఇప్పటికే ఎలిజబెత్‌రాణి మృతికి ప్రగాఢ సంతాపాలుప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల 12వ తేదీనే ఢిల్లీలోని బ్రిటన్‌హైకమిషన్‌కు విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ వెళ్లి స్వయంగా భారత ప్రభుత్వం తరపున సంతాప సందేశం ఇచ్చారు. గత ఆదివారం భారత ప్రభుత్వం ఎలిజబెత్‌రాణి మరణం పట్ల సంతాపదినంగా పాటించింది. ఎలిజబెత్ రాణి 70 ఏళ్ల పాలనలో భారత్ బ్రిటన్ సంబంధాలు మరింతగా పటిష్టం అయ్యాయని విదేశాంగమంత్రి జైశంకర్ తెలిపారు



## జమ్మూకాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం - 11 మంది మృతి

శ్రీనగర్, సెప్టెంబరు 14: జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో 11 మంది మరణించారు. దాదాపు 26 మంది గాయపడ్డారు. పూంచ్ జిల్లాలోని సావ్జియాన్ నల్లా వద్ద మినీబస్సు డ్రైవర్ అదుపు తప్పి లోయలో పడిపోయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో 11 మంది ప్రయాణికులు మరణించారు. 26 మంది గాయపడ్డారు. ఆర్మీ రెస్క్యూ బృందాలు వెంటనే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాయి. గాయపడిన వారిని పూంచ్ జిల్లాలోని మండి పట్టణంలోని ఉప-జిల్లా ఆసుపత్రికి తరలించారు' అని స్థానిక వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆఫీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

పూంచ్‌లోని సావ్జియాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపింది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మరణజంచిన వారి కుటుంబాలకు 5 లక్షలు అందచేస్తామని తెలిపింది. క్షతగ్రాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని పోలీసు, సివిల్ అధికారులను ఆదేశించింది.



## చైనా ఆక్రమిత భూభాగం ఎలా తెస్తారు మోడీజీ?

### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ సూటి ప్రశ్నలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 14:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఎలాంటిపోరాటం లేకుండా చైనాకు అప్పగించిందని, ఇపుడు ఆప్రాంతాన్ని ఎలా తిరిగి తనస్వాధీనంచేసుకుంటారో ప్రధాని మోడీ స్పష్టంచేయాలని డిమాండ్‌చేసారు. 2020 ఏప్రిల్ నాటికి ఉన్న యధాతథస్థితిని పునరుద్ధరించేందుకు చైనా ఇపుడు నిరాకరిస్తోందని ఆయన గుర్తుచేసారు. భారత్ చైనా దళాలు సంయుక్తంగా తనిఖీలు పరిశీలన చేసుకున్నాయి. అనంతరం 15వ పెట్రోలింగ్ పాయింట్‌వద్దనుంచి ఉపసంహరించుకుంటున్నసందర్భంలో రాహుల్ విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ నుంచి ఇరువైపులా దళాలు ఉపసంహరణకు గురవుతున్న సంగతి తెలిసిందే. రెండువైపులా కూడా దశలవారీగా పూర్తిగా దళాలను ఉపసంహరించాయి. ఇపుడు రాహుల్‌గాంధీ కేంద్రంపై విమర్శలతో ధ్వజమెత్తుతూ చైనా ఇప్పటికే భారత్ డిమాండ్‌ను తిరస్కరించిందని, మన ప్రధాని ఇప్పటికే వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత ప్రాంతాన్ని చైనాకు ఎలాంటి ప్రతిఘటన లేకుండానే అప్పగించేసారని, ఈ ప్రభుత్వం ఇపుడు ఈ ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఎలా తెస్తుందో వివరించాలని కోరారు.

2020 మే ఐదవ తేదీ తూర్పు లడక్‌సరిహద్దుల్లోనే ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే,. ప్యాంగ్యాంగ్ సరస్సు ప్రాంతంలో భారీ ఎత్తున ఇరుదళాలమధ్య ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. రెండువైపులా కూడా దళాలను భారీగా పెంచి అక్కడ మొహరించాయి. అలాగే మరింతగా ఆయుధసామగ్రిని కూడా అక్కడ సిద్ధంచేసాయి. మిలిటరీ, దౌత్యపరమైన చర్చల తర్వాత ఇరువైపులా ఒక అంగీకారానికి వచ్చి ప్యాంగాంగ్‌సరస్సు ఉత్తర, దక్షిణ ఒడ్డులనుంచి దళాలను ఉపసంహరించాయి. ఇపుడు ఈప్రాంతంలోకొంతభాగం చైనా అధీనంలో ఉందన్నది రాహుల్ ఆరోపణ. ఈ ప్రాంతాన్ని తిరిగి ఎలా తెస్తారన్నదే స్పష్టంచేయాలనిరాహుల్ డిమాండ్‌చేసారు.

## గుజరాత్ తీరంలో పాకిస్థాన్ బోట్

### రూ.200 కోట్ల హెరాయిన్ సీజ్, ఆరుగురు అరెస్ట్

**గాంధీనగర్, సెప్టెంబరు 14:** గుజరాత్ సముద్ర తీరంలో మరోసారి పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ సంయుక్త ఆపరేషన్‌లో బుధవారం గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో పాకిస్థాన్ ఫిషింగ్ బోట్‌ను అడ్డుకున్నారు. పడవలో రూ.200 కోట్ల విలువైన 40 కిలోల హెరాయిన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ ఏటిఎస్ అధికారి తెలిపారు. దీంతోపాటు పడవలోని ఆరుగురు పాకిస్థానీ సిబ్బందిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. కచ్ జిల్లాలోని జాఖౌ నౌకాశ్రయానికి సమీపంలో కోస్ట్ గార్డ్, ఏటిఎస్ సంయుక్త బృందం సముద్రం మధ్యలో డ్రగ్స్‌తో వెళ్తున్న ఫిషింగ్ బోట్‌ను అడ్డగించిందని అధికారి తెలిపారు. సముద్రంలో చేపలు పట్టే పడవలో హెరాయిన్‌ను తరలిస్తున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

## ఉజ్బెకిస్థాన్‌లో మోడీ, పుతిన్‌ల ద్వైపాక్షిక చర్చలు



### క్రెమ్లిన్ అధికార ప్రకటన

**మాస్కో, సెప్టెంబరు 14:** ఉజ్బెకిస్థాన్ వేదికగా సెప్టెంబరు 15 నుండి జరగబోయే షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొనున్నారు. ఈ మేరకు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. 22వ ఎస్‌సిఓ సదస్సుకు పుతిన్, మోడీ హాజరుకానున్నారు. సదస్సులో భాగంగా ఈ దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వ్యూహాత్మక స్థిరత్వం, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులు, ఐక్యరాజ్యసమితి, జి20లో ఇరు దేశాల మధ్య పరస్పర సహకారం వంటి అంశాలు వీరి అజెండాలో ఉండే అవకాశం ఉంది. డిసెంబరులో ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి, 2023లో జి20, ఎస్‌సిఓకు భారత్ అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక భేటీకి ప్రాముఖ్యత ఏర్పడనుంది అని క్రెమ్లిన్ అధికారిక ప్రకటనలో తెలిపింది. అయితే మోడీ, పుతిన్ భేటీపై భారత విదేశాంగ శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో మోడీ, పుతిన్ భేటీకీ ప్రాధాన్యం సంతరించుకొంది.



## వేతనబకాయిలు ఇవ్వలేదని యజమాని మెర్సిడిస్ కారు దగ్ధం

**నోయిడా, సెప్టెంబరు 14:** పనిచేసిన రోజులకు వేతనం ఇవ్వలేదంటూ కక్షకట్టిన ఒక కార్మికుడు తన యజమాని మెర్సిడిస్‌ను దగ్ధంచేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నోయిడాలోని సెక్టార్ 45వద్ద జరిగిన ఈసంఘటనలో కార్మికుడు కారుపై పెట్రోలుపోసి తగులబెట్టి పరారవుతున్నట్లు సిసిటివిలో రికార్డు అయింది. కార్మికుడు రణ్‌వీర్‌గా పోలీసులు గుర్తించారు. తన వేతన బకాయిలను పరిష్కరించడంలో యజమాని నిర్లక్ష్యం వహించారని, తనకు రెండులక్ష లరూపాయలు ఇవ్వాలని, తన ఇంటిలో పలకలు వేసినందుకుగాను బకాయిపడినట్లు చెప్పుకొచ్చాడు. అయితే యజమాని మాత్రం తానేమీ ఇవ్వనవసరం లేదని చెప్పుకొచ్చాడు. రణ్‌వీర్‌నుమెర్సిడిస్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నోయిడాలో అరెస్టుచేసినట్లు తెలిపారు. విడియోల రణ్‌వీర్ మోటార్‌సైకిల్‌కు పక్కనే హెల్మెట్ ధరించి నిలుచుని ఉన్నట్లు కనిపిస్తోంది. అక్కడ ఎక్కువగా ఉన్న జనం రాకపోకలు తగ్గినతర్వాత కారువద్దకువెళ్లాడు. కారుపై మంటలు వ్యాపించే ఒక ద్రవాన్ని పోసి నిప్పంటించాడు. కోటిరూపాయల విలువైన కారు మంటల్లో చిక్కుకుంది. ఆమంటలుచూసిన పరిసరాల వాసులు యజమానిని అప్రమత్తంచేసారు. కారుకు తీవ్రస్థాయిలోనే నష్టంజరిగిందని తేలింది. 2019, 2020 సంవ్సరానికి సంబంధించి రన్‌వీర్ నోయిడాలోని ఇంటియజమానికి పలకలు వేసాడు. అప్పటినుంచి తనకు బకాయిలుచెల్లించలేదని ఆరోపించాడు. రణ్‌వీర్ తమకు పదేళ్లుగా తెలుసునని ఆతనికి ఎలాంటి బకాయిలు లేవని అన్నీ చెల్లించామని యజమాని చెప్పాడు. అయితే తనను మార్చి వేరొకరిని నియమించడంపైనే రణ్‌వీర్ కోపం చెంది ఈపనికి పాల్పడినట్లు తెలిపాడు. ఆతడిని తమ కుటుంబంలో ఒకడిగా చూసుకున్నామని, అన్ని బకాయిలు చెల్లించామని, కొవిడ్ లాక్‌డౌన్‌లో ఇంటికివెళ్లినపుడే అన్నీ ఇచ్చేసామన్నారు. ఏరోజుకారోజు చెల్లింపులు జరిపామన్నారు. ఇంటియజామని కుటుంబసభ్యుడు ఆయుష్‌చౌహాన్ రెండులక్షలు బకాయి అన్నది అవాస్తవమని తెలిపాడు.

## తిరువనంతపురంలోముగిసిన రాహుల్ భారత్‌జోడోయాత్ర

**తిరువనంతపురం, సెప్టెంబరు 14:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కన్యాకుమారినుంచి ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర కేరళలో ప్రవేశించిన తర్వాత తిరువనంతపురంలో తన పాదయాత్రను ముగించింది. వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ తన పాదయాత్రలో ఎంఎన్‌రేగా కార్యకర్తలతో మాట్లాడారు. సిల్వర్‌లైన్ సెమీ హైస్పీడ్‌రైల్‌ప్రాజెక్టుపై వారి నిరసనను కూడా అడిగి తెలుసకున్నారు. కనియాపురం వద్ద ఉన్న అలుమ్మూడు మార్కెట్‌నుంచి మళ్లీ యా త్రను ప్రారంభించారు. పెద్ద ఎత్తున ప్రజలు ర్యాలీలో పాల్గొనేందుకు తరలి



వచ్చారు. కల్లంబళంవద్ద కొద్దిసేపు ఆగిన ర్యాలీ తిరిగి నవైకుళంనుంచి ప్రారంభించి నాలుగుకిలోమీటర్లు నడిచింది. కదంపట్టుకోణంవద్ద కొల్లాం జిల్లాలోప్రవేశించింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ తన యాత్రలో కెరైల్‌ప్రాజెక్టుపై చెలరేగుతున్న అసమ్మతి, నిరసనలను యాత్రలో ప్రజలనుంచేకాకుండా సంస్థాన కె రైల్ సిల్వర్‌లైన్ విరుద జానకీయ సమితి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అత్తింగల్‌వద్ద మామూమ్‌వద్ద కొంతసేపు విశ్రాంతికోసం ఆగారు. విభజనతోను, మతవిద్వేషాలతో భారత్‌లో ఏమీ సాధించలేమని, సమస్యలు పరిష్కారం కావని ర్యాలీలో రాహుల్‌పేర్కొన్నారు. శాంతి, సామరస్యంతోనే ఏదైనా సాధించుకోగలమన్నారు.

# సమరయోధుల త్యాగాల నుంచి యువత స్ఫూర్తి పొందాలి

## గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పిలుపు

**17న కేంద్ర మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడి**

**హైదరాబాద్ సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల నుంచి నేటి యువత స్ఫూర్తి పొందాలని గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్ విమోచన అమృత మహోత్సవ ఉత్సవాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 17వ తేదీన ప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ విమోచన ఉద్యమం తాలూకా పలు ఘట్టాలు, నాడు ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుల ఫోటో ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్ విభాగం ఏర్పాటు చేసింది.

బుధ వారం నుండి ఈ నెల 18 వరకు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌ను సికింద్రా బాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ బుధవారం ప్రారంభించి పలువురు స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబ సభ్యులను శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ అందరికీ నమస్కా రములు.. రజాకార్లపై పోరాటం చేసిన మహనీయులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న హైదరాబాద్ లిబరేషన్ డే చేసుకోబోతుండడం చాలా చాలా సంతోషంగా ఉంది అంటూ తెలుగు భాషలో మాట్లాడారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గురించి తెలుసుకుని స్ఫూర్తి పొందాలని సూచించారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన హైదరాబాద్ రాష్ట్రానికి సెప్టెంబర్ 17 నిజమైన విమోచన దినం అని గవర్నర్ అన్నారు. పరకాల , బైరంపల్లి ఘటనలను గవర్నర్ తమిళి సై గుర్తు చేశారు. పరకాల ఊచకోతలో 30



హైదరాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో, ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రారంభించి ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళ సై

మందిని కాల్చి చంపారని అన్నారు. బైరంపల్లిలో రజాకార్లు 90 మందిని పైగా అమాయకులను బావిలోకి తోసి వేశారని గవర్నర్ వివరించారు. హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి కల్పించి రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ఉక్కు మనిషిగా గుర్తింపు పొందిన అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో కార్యక్రమాన్ని చేపట్టారని గవర్నర్ తమిళి సై అన్నారు. ఈ క్రమంలో ఈ నెల 17న హైదరాబాద్‌లో జరుగు తున్న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు ప్రస్తుత కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. హైదరాబాద్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి)ని గవర్నర్ అభినందించారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) , సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) డైరెక్టర్ జనరల్ ( సౌత్ ) ఎస్. వెంకటేశ్వర్ అప్పటి హైదరాబాద్ సంస్థా నంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో స్వాతంత్ర్య సమర యోధులు పోషించిన పాత్ర గుర్తుకు తెచ్చేలా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని వివరించారు. చాకలి ఐలమ్మ, షోయబుల్లా ఖాన్, దుర్గా భాయ్ దేశ్‌ముఖ్ , సంగం లక్ష్మీ బాయమ్మ, కాళోజి నారాయణ రావు, సురవరం ప్రతాపరెడ్డి, కొమరం భీం , వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ వంటి ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు సాగించిన పోరాటాన్ని వివరిస్తూ మొత్తం 60 ఫోటోలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచామన్నారు. అంతకు ముందు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు రమణారెడ్డిని, నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులను గవర్నర్ తమిళి సై ఘనంగా సన్మానించారు.

సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి ఉమా నందూరి మాట్లాడుతూ ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. కాగా వేదిక వద్ద పబ్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను, అలాగే లలిత కళ అకాడమీ ఆధ్వర్యంలో నాటి స్వాతంత్ర్య ఉద్యమాన్ని చిత్రిస్తూ ఓ పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ విమోచన వారోత్సవాలను సెప్టెంబర్ 17వ తేదీ నుండి అధికారికంగా ఏడాది పాటు 2023 సెప్టె బర్ 17 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న నేపథ్యంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖతో కలిసి కేంద్ర సాంస్కృతిక శాఖతో కలిసి సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూ నికేషన్ (సిబిసి), కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలు ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం గమనార్హం.





## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** దుబాయ్‌లో ఐదు రోజుల క్రితం ముగిసిన ఆసియా కప్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో జరిగే అన్ని క్రికెట్ మ్యాచ్ లను ఆన్‌లైన్ ద్వారా పందెంకాస్తున్న ఇద్దరు బెట్టింగ్ రాయుళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు లక్షల 30 వేల రూపాయల నగదుతో పాటు 12 సెల్‌ఫోన్స్, పందెం కాసేందుకు వాడిన ఇంకొన్ని ఉపకరణాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ గుమ్మి చక్రవర్తి బుధవారం మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనేర్‌కు చెందిన రాజేష్‌నాథ్ కొంతకాలంగా క్రికెట్ మ్యాచ్‌లను పందెం కాయడంలో సిద్ధహస్తుడుగా మా రాడు. ఈక్రమంలో అతను కొన్ని నెలల క్రితం తన మకాంను హై దరాబాద్‌కు మార్చి ఇక్కడ వున్న తన మిత్రులు రాజస్థాన్‌కే చెందిన కన్హయలాల్ జోషి (32), రాజేష్ శర్మ (38)లతో చేతులు కలిపి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. ఇందులో రాజేష్ శర్మ శివార్లలోని కొత్తగూడలో గల రాజస్థాన్ హోటల్ పేరిట ఓ హోటల్‌ను నిర్వహి స్తున్నాడు. కన్హయలాల్ జోషి పనిపాల లేకుండా తిరుగుతూ హైదరాబాద్‌లో రాజేష్‌నాథ్ ఏర్పాటు చేసిన క్రికెట్ బెట్టింగ్ ముఠాకు లీడర్‌గా వున్నాడు. ఇక ఈ ముఠా కొ న్ని నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో క్రికెట్ మ్యాచ్‌లు జరిగినా తమకు తెలిసిన వారిచేత పందెం కాస్తుంటుంది. ఐదు రోజుల క్రితం దుబాయ్‌లో ముగిసిన టీ 20 ఆసియా కప్ మ్యాచ్‌లను కూడా ఈ ముఠా పందెం కాసింది. ఇందుకోసం ఈ ముఠా గోల్కొండ పరిధిలో ఓ స్థావరం ఏర్పాటు చేసుకుంది. ఈ స్థావరంలో ల్యాం డ్ ఫోన్, హ్యాత్ వే రూటర్లు, 12 పలురకాల సెల్‌ఫోన్లను ఏర్పాటు చేసుకుంది. దీంతోపాటు మ్యాచ్‌లను పందెం కాసేందుకు స్కై ఎక్స్‌చేంజ్.కం, ఎజి స్కై ఎక్స్‌చేంజ్.కం, బివిఐ ఎన్‌సిఐపి స్కై ఎక్స్‌చేంజ్.కం, స్కై ఫెయిర్.కం, స్టార్ టివి అప్లికేషన్స్‌ను వాడసాగింది. కాగా ఈ ముఠా గురించి సమా చారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రతో పాటు గోల్కొండ పోలీసులు మంగళవారం రాత్రి దాడిచేశారు. ఈ సం దర్భం గా మూడు లక్షల 30 వేల రూపాయల నగదుతో పాటు సెల్‌ఫోన్లు, కొన్ని ఉపకరణాలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమి త్తం గోల్కొండ పోలీసులకు అప్పగించారు.

# పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్, 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు అటవీ సంపద పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న వ్యవసాయదారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తులో అటవీ సంపద అన్యాక్రాంతం కాకుండా చేపట్టే సంరక్షణ చర్యలపై బుధవారం అరణ్య భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను రక్షించడానికి జిల్లా, మండల, గ్రామ పంచాయితీ స్థాయిలో సమగ్రంగా చర్చించి ఏకాభిప్రాయానికి రావడం అటవీ సరిహద్దులను నిర్దిష్టంగా గుర్తించి భవిష్యత్తులో అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం, పోడు సాగులో ఉన్న భూములపై దాఖలైన క్లెయిమ్‌లను బేరీజు వేసుకోవడం, పోడు



బుధవారం అరణ్య భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

సమస్య జిల్లా స్థాయిలో పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, వనరులను ఉపయోగించుకోవడం తదితర అంశాల గురించి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

నిరుపేదలైన వారికి న్యాయం జరగడంతో పాటు అటవీ సంరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సుదీర్ఘమైన పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించి చూపుతామని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించి గిరిజనుల్లో ధైర్యం నింపారనీ, ఇచ్చిన మాటకు కట్టుబడి జిల్లా స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈనెల 11న ప్రభుత్వం జీవో నం.140ని జారీ చేసిందని ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ డో(బ్రియల్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోణప్ప, విఠల్ రెడ్డి, రేఖానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

**శంషాబాద్ సెప్టెంబరు14,ప్రభాతవార్త:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో అక్రమ బంగారం గుట్టురట్టయింది. దుబాయ్ నుండి ఈకే 524 విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన మహిళా ప్రయాణికురాని అనుమానంతో అదుపులోకి తీసుకొని కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.అమె వద్ద 272.98 గ్రాముల బంగారం అక్రమంగా తీసుకు వచ్చి నట్టుగా గుర్తించిన అధికారులు, దాని విలువ దాదాపు 14,15,947 లక్షల వ రకు ఉంటుందని అంచనా వేశారు. నిందితురాలు బంగారాన్ని పేస్టు రూ పంలో శరీరంలో బ్యాగులోపలి భాగంలో పెట్టుకుని తర లిస్తుండగా అధికా రులు చెకింగ్ చేసి పట్టుకున్నారు. బంగారం స్వాధీనం చేసుకున్న అధికారులు నిందితురాలని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.



పేస్టు రూపంలో పట్టుబడిన బంగారం

## తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు


### డిజిపి మహేందర్‌రెడ్డితో సిఎస్ సోమేశ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్స వాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు,ఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా ఉత్స వాలను నిర్వహించాలని నిర్ణయించిందని,ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని తెలిపారు. బుధవారం తెలం గాణ జాతీయ సమైక్యతా వజ్రోత్స వాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు,ఇతర అధికారులతో డీజీపీ మహేందర్‌రెడ్డితో కలిసి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే వజ్రోత్స వాలలో భాగంగా 16వ తేదీన జరిగే ర్యాలీ, సభకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలెక్టర్లు విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ప్రణాళి కాబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరక అన్ని ప్రభుత్వ,ప్రైవేటు భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.

17న హైదరాబాద్‌లో ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ జెండాను ఎగురవేస్తారని తెలిపారు. జిల్లా,మండల,గ్రామ పంచాయతీ ప్రధాన కార్యలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ,బంజారా భవన్‌ల ప్రారంభోత్సవం అనంతరం జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున గిరిజనులను తరలించేందుకు ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.18న అన్ని జిల్లాకేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, అదే రోజు స్వాతంత్ర్య సమరయోధులు, కళాకారులకు సన్మానాలు నిర్వహించాలన్నారు.

## బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

### దళిత సంఘాల డిమాండ్



క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్న దళిత సంఘాల సభ్యులు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** నూతన పార్ల మెంట్ భవనానికి డా.బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని వినతిపత్రం ఇవ్వ డానికి వెళ్ళిన దళిత సంఘాల వారి వినతిపత్రం స్వీకరించకుండా పాదయాత్ర చేస్తూ ముందుకు వెళ్ళిపోయిన బండి సంజయ్ దళిత సంఘాలకు క్షమాపణ చెప్పాలని దళిత నేతలు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో బుధవా రం ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ య్‌కి వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించగా నడుచుకుంటూ ముం దుకు వెళ్ళడంతో దళిత సంఘాల నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. దళిత సంఘాల నేతలు పెద్దఎత్తున నినాదాలు చేయడంతో పాటు, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దూకి పాదయాత్ర వరకు పరుగులు తీసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం స్వీకరించిన బండి సంజయ్ నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టేలా తనవంతు కృషి చేస్తానని, కేంద్రానికి రాష్ట్ర అధ్యక్షుడి హోదాలోలేఖ రాస్తానని ప్రకటించి జై భీం అని నినదించారు. కూకట్‌పల్లికి చెందిన దళిత సంఘాల నేతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని బండిసంజయ్‌కి వినతిపత్రం స్వీకరిం చకుండా ముందుకువెళ్ళిపో వటం దళిత సమాజాన్ని అవమానపరచటమేనని, క్షమాపణడిమాండ్ చేశారు.

## నిమ్స్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్.రామ్మూర్తికి అదనపు బాధ్యతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్.రామ్మూర్తికి అదనపు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నిమ్స్ డీన్‌గా ఉన్న ఆయన నెలరోజులపాటు డైరెక్టర్ బాధ్యతలు కూడా నిర్వర్తించనున్నారు. మెడికల్ గ్రౌండ్స్‌పై డైరెక్టర్ డాక్టర్ కె.మనోహర్ నెలరోజులు సెలవు తీసుకున్నారు. ఆయన సెప్టెంబర్2నుంచి అక్టోబర్ 2వరకు అందుబాటులో ఉండరు. ఈ సమయంలో నిమ్స్‌డైరెక్టర్ బాధ్యతలను డీన్ రామ్మూర్తి నిర్వర్తించనున్నారు.

# కళాకారులను గౌరవించడం భారతీయ సంప్రదాయం

### మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

### ఘనంగా వంశీ ఇంటర్నేషనల్ స్వర్ణోత్సవాలు

### ప్రజానటి జమునకు వంశీ స్వర్ణోత్సవ జీవన సాఫల్య పురస్కారం



బుధవారం హైదరాబాద్‌లో స్వర్ణకంకణం-జీవనసాఫల్య పురస్కారంతో జమునను సత్కరిస్తున్న వెంకయ్యనాయుడు, సుబ్బరామిరెడ్డి, రమణాచారి, వంశీరామరాజు, బుద్ధప్రసాద్, లక్ష్మీప్రసాద్ తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కళలను, కళాకారులను గౌరవిం చుకోవడం భారతీయ సంప్రదాయమని, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. గత అయిదు దశాబ్దాలుగా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, కళాకారులను ప్రోత్స హించి పట్టంకడుతున్న సంస్థ వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్ 50 సంవత్స రాలు పూర్తిచేసుకొని స్వర్ణోత్సవ వేడుకలు బుధవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అంగరంగ వైభవంగా జరుపుకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథులు కేంద్ర మాజీమంత్రి డా. టి.సుబ్బరామిరెడ్డి, వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ, శిరోమణి డా. వంశీరామరాజు, ప్రజానటి, మాజీ ఎంపి కళాభారతి డా. జమునా రమణారావు, లయన్ కె.లక్ష్మీప్రసాద్, టి.కిషన్‌రావు తదితరులతో కలిసి "ఘంటసాల-వంశీ స్వర్ణపతకం స్థాపన, వంశీ స్వర్ణోత్సవ ప్రచురణల ఆవిష్కరణ"లతోపాటు 87వ జన్మదినం, 70 వసంతాల సినీ నటజీవిత మహోత్సవం జరుపుకొంటున్న డా. జమునా రమణారావును ఘనంగా సత్కరించి స్వర్ణకంకణ ధారణతో 'వంశీ స్వర్ణోత్సవ జీవన సాఫల్య పురస్కారం', వివిధరంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించి వంశీ స్వర్ణోత్సవ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ 87 వసంతాలు నిండిన జమున స్వచ్ఛమైన తెలుగుభాషా ఉచ్చరణ, స్పష్టమైన అభిప్రాయ వ్యక్తీకరణ హర్షదాయకమని, తెలుగు చలనచిత్ర రంగంలోని నటీమణుల్లో జమునది ఎన్నటికీ ప్రత్యేకస్థానముందన్నారు. సినిమా సమాజంపై ఎంతో ప్రభావం చూపిస్తుందని, సినిమా మనోవికాసానికి దోహదపడాలని, ఆ రంగంలో ఉన్నవాళ్లు ఆయా నాణ్యతలతో కూడిన విలువలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళా సాధికారిత మార్పుకు ఇది చిహ్నమైనా రావాల్సినంత మార్పు రావడంలేదని, మహిళలకు అన్నిరంగాల్లో సమాన సముచితమైన స్థానం కల్పించాలని, అది ప్రతీఒక్కరి ఇంటినుండే రావాలని, అమ్మాయిలను తప్పక చదివించాలని, మహిళను గౌరవించాలని, ఇవన్నీ మాతృభాష ప్రాధాన్యతను కాపాడుకున్ననాడే సాధ్యమని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో దేశాన్ని రక్షించేది సైనికశక్తి అయినా దేశాన్ని, ధర్మాన్ని రక్షించేది సాంస్కృతికశక్తిని ఇంతగొప్ప సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శ్లాఘనీయ మన్నారు. టి.సుబ్బరామిరెడ్డి సభారంభోపన్యాసంలో జీవితంలో అందం, అధికారం ఐశ్వర్యం శాశ్వతం కాదని, సంస్కృతి, మానవత్వ సంపదలు, మహోన్నతమైన ప్రేమ వాత్సల్యాదులు, ఈశ్వరాధన శాశ్వతమన్నారు. కాస్మోపాలిటన్ కల్చర్ సంస్థను స్థాపించి నాటినుండి గత 50 సంవత్సరాలుగా సాంస్కృతికరంగానికి తనవంతు సేవలందిస్తూ జీవితాన్ని అంకితం చేస్తున్నానన్నారు. కళలో ఈశ్వరశక్తిని చూసేవారి జన్మధన్య మవుతుందని స్పష్టంచేస్తూ శంభో శంకరా ఓం నమఃశివాయ అంటూ రవీంద్రభారతి పిట్లిల్లేటట్లు శివనామం ఘోషించారు.

వంశీ బర్కిలీ అవార్డుల ద్వారా ఎంతోమంది కళాకారులకు ఊపిరిపోసింది వంశీ సంస్థ అని, ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన పేరుమీద పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వంశీ సంస్థ రెండున్నర లక్షలతో స్వర్ణపతకం స్థాపించబోతున్నట్లు తెలిపారు. ఈ వంశీ స్వర్ణోత్సవ వేడుకలను అక్కినేని, డా. సినారె, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, దాసరి నారాయణరావు, రామానాయుడు, అల్లురామలింగయ్యలకు అంకితమిస్తున్నట్లు వంశీ రామరాజు స్వాగతోపన్యాసంలో వివరించారు.

జమున తన స్పందనలో వంశీ సంస్థతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ తనను ఇంత గొప్పగా సన్మానించినందుకు తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ అందరికీ, వంశీరామరాజుకు కృతజ్ఞతాభినందనలు తెలి పారు. తెన్నేటి సుధాదేవి, సుంకరపల్లి శైలజలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# జాతీయ క్రీడల్లో టాప్-5 లక్ష్యం

### రేపటి నుంచి శిక్షణ శిబిరాలు ప్రారంభం

### క్రీడాకారులకు కిట్స్,టిఏ-డిఏ : శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

### రూ.60లక్షల కేటాయింపుకు ప్రతిపాదనలు : టిఓఏ సెక్రటరీ జగదీశ్వర్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఈనెల 29వ తేదీన గుజరాత్ ప్రారంభం కానున్న 36వ జాతీయ క్రీడలల్లో టాప్-5లో చోటే లక్ష్యంగా తెలంగాణ క్రీడాకారులు సన్నద్ధమవుతున్నారని శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎల్బీస్టేడియంలోని చైర్మన్ ఛాంబర్‌లో శాట్స్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కలిసి సంయుక్తంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈక్రీడల్లో రాష్ట్రం నుంచి దాదాపు 230మంది క్రీడాకారులు పాల్గొంటారని వెల్లడించారు. దేశంలో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు ప్రయాణఖర్చులు, వ్యక్తిగత కిట్లు, సన్నాహక శిబిరాల ఏర్పాట్ల కోసం ఇప్పటికే రూ.29లక్షలు కేటాయించిందన్నారు. పతకాలు సాధించిన ప్లేయర్లకు ఇచ్చే నగదు ప్రోత్సాహకాల గురించి 2-3రోజుల్లో క్రీడాశాఖమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అధికారికంగా ప్రకటన చేయనున్నారని పేర్కొన్నారు. శాట్స్ సహకారంతో ఒలింపిక్ అసోసియేషన్ తరపున క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిఓఏ అధ్యక్షులు వేణుగోపాలచారి తెలిపారు. ఒలింపిక్ సంఘం కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ జాతీయ క్రీడల కోసం రూ.60లక్షలు కేటాయించాలని




ఎల్బీస్టేడియంలో మాట్లాడుతున్న చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టిఓఏ అధ్యక్షులు వేణుగోపాలచారి, జగదీశ్‌యాదవ్ తదితరులు

ప్రభుత్వాన్ని కోరగా ఇప్పటికే రూ.29లక్షలు శాట్స్‌కు కేటాయించారని ,త్వరలో మరిన్ని నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఈసారి షూటింగ్,టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ అథ్లెటిక్స్ ,బాక్సింగ్ ,జిమ్నాస్టిక్స్‌లో పతకాలు వచ్చే అవకా శాలు మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. ఛీఫ్ డిమిషన్‌గా రాష్ట్ర ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు ప్రేమ్‌రాజ్ ను నియమించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఒలింపిక్ సంఘం కోశాధికారి మహేష్, రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షులు కే.ఎస్ ప్రసాద్, ఏకాగ్రా చెస్ అకాడమీ చైర్మన్ సందీప్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్‌లో అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ టోర్నీ:** వచ్చే జనవరిలో హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ సూపర్ గ్రాండ్ మాస్టర్ల చెస్ టోర్నీ జరపనున్నామని నిర్వాహకురాలు పనాచా తెలిపారు. ఇందులో ప్రపంచం లోని 50మంది అగ్రశ్రేణి గ్రాండ్ మాస్టర్లు పాల్గొననున్నారని ,హైదరాబాద్‌లో ఇంతటి భారీ చెస్ టోర్నమెంట్ చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు.

## ప్రజలను వంచించిన టిఆర్ఎస్ సర్కార్

### కుటుంబ పాలనతోనే కాలయాపన చేసిన కెసిఆర్

### పాలమూరు ప్రాజెక్టులన్నీ వెంటనే పూర్తి చేయాలి

### పాలమూరు నీటిపోరు సభలో వైఎస్ షర్మిల

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న అధికార టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా వంచిం చిందని వైఎస్ఆర్ తెలంగాణపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఆమె చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర 2 వేల కి.మీ. పూర్త యిన సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం పాదయాత్ర



మహబూబ్‌నగర్‌లో ప్రజాప్రస్థాన పాదయాత్ర చేస్తున్న వైఎస్ షర్మిల

తిరిగి కొనసాగించారు. పాలమూరు నీళ్లపోరు పేరిట జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఉచిత పథకాల పేరిట ప్రజలను మభ్యపెట్టి క్షేత్రస్థాయిలో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎనిమిదేళ్ల కాలంలో ఏ ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా, ఏ ప్రాజెక్టు కూడా పూర్తి స్థాయిలో నిర్మించకుండా, వ్యవసాయ రంగాన్ని ఏ మాత్రం ఆదుకోకుండా కేవలం కుటుంబ పాలనతోనే ముఖ్యమంత్రి కాలయాపన చేశారని ఆమె దుయ్యబట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలను విస్మరించడం వల్ల ఆయా నియోజకవర్గాల్లో తాను చేసిన పాదయాత్ర కారణంగా అనేక సమస్యలు, పాలకుల దౌర్జన్యాలు వెలుగు చూశాయన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పీకల లోతుదాకా అవినీతిలో కూరుకుపోయారని ఆరోపించారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు సాగునీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మరింత నాన్చకుండా వెంటనే పూర్తిచేసి ప్రజలకు, రైతులకు నీటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో అమలు జరిగిన సంక్షేమ పథకాలు నేటికి ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయన్నారు. డయల్ 100, ఆసరా పింఛన్లు, ఆరోగ్యశ్రీ తదితర పథకాలు పొందుతున్న ప్రజలు వైఎస్ఆర్‌ను ఇప్పటికి గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజలసంక్షేమం కోసం పాటుపడిన మహానేత వైఎస్ఆర్ బిడ్డగా తాను తెలం గాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తుంటే టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎవరికి వారు ప్రజలకు అండగా ఉండేది మరిచి తనపై అవాక్కులు, ఛవాక్కులు పేలుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు తనపై అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసినంత మాత్రాన తాను భయపడేది లేదని ప్రజల కోసం పోరాటం తప్ప వెనకడుగు వేసే చరిత్ర తమకు లేదన్నారు. రైతులు, నిరుద్యోగులు, కార్మికులు ప్రజల సంక్షేమం కోసం పాటుపడే రాజన్న రాజ్యం తిరిగి రావాలంటే ముందుగా కెసిఆర్ పాలన పోవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.

అధికార పార్టీ నాయకుల దౌర్జ న్యాలు, ఆగడాలకు భయపడవద్దని వైఎస్ షర్మిల కోరారు. ఈ సభలో పలు వురు నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు బండమీదిపల్లి నుండి మహ బూబ్‌నగర్ పట్టణ ప్రధాన వీదుల గుండా వైఎస్ షర్మిల పాదయాత్ర చేయగా ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

# నితీష్‌కుమార్‌తో ప్రశాంత్‌కిశోర్ భేటీ

## విమర్శల నేపథ్యంలో చర్చలకు ప్రాధాన్యం



**పాట్నా,సెప్టెంబరు 14:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను అనునిత్యం విమర్శించే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ బుధవారం ఆయనతో భేటీకావడం ఆశ్చర్యంగా మారింది. పాట్నాలో నితీష్ నివాసంలో ఆయన భేటీ అయ్యారు. సుమారు రెండుగంటలసేపు వీరిసమావేశం కొనసాగింది. ఏఏ అంశాలపై చర్చలు జరిపారన్నది మాత్రం తెలియరాలేదు. సమావేశంలో మాజీ ఎంపి పవన్‌వర్మకూడా పాల్గొన్నారు. గతంలో నితీస్ జెడియుకు సైతం ప్రశాంత్‌కిశోర్‌పనిచేసారు. 2015లో వ్యూహకర్తగాపనిచేసి నితీష్ విజయంలోకీలకపాత్రపోసించారు. తర్వాత జెడియులోచేరి కొంతకాలానికి బయటకు వచ్చేసారు. అప్పటినుంచి నితీస్‌ను టార్గెట్‌చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఆర్జెడితోకలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన నితీష్‌కుమార్ మళ్లీ పొత్తులను మార్చరనే గ్యారంటీ ఏమీలేదని ప్రశాంత్‌కిశోర్ ఇటీవలి ఇంటర్వ్యూ ల్లోకూడా వెల్లడించారు. ఈ రెండుపార్టీలు కలిసి వచ్చే ఎన్నికలకువెళ్లే అవకాశం ఎంతమాత్రంలేదని ఆయన తెగేసి చెప్పినతర్వాత తాజాగా ఇపుడు ప్రశాంత్ కిశోర్‌మళ్లీ నితీష్‌కుమార్‌ను కలిసి చర్చలు జరపడంపై బీహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగామారింది.

# బాలల సంరక్షణ కేంద్రాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** బాలల సంరక్షణ కేంద్రాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి వుంటుందని ఎపి పిల్లల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పా రావు స్పష్టం చేసారు. బాలల న్యాయచట్ట ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లల రక్షణ,సంరక్షణ అవసరమైన, నిరాధరణకు గురైన బాలలను వసతి గృహాల్లో చేర్పించే ముందు తప్పని సరిగా ఆయా జిల్లాల అధికారులచే ధృవీకరించిన లైసెన్స్ విధిగా ఉండాల న్నారు. బాలలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సహాయక చర్యలు, విద్య,వైద్యం,మంచి ఆహారం అందుబాటులో ఉండాలన్నారు.ఆ దిశలో సంరక్షణ కేంద్రాల పనిచేస్తున్నాదా,లేదా అనే అంశంపై అధికారులు గట్టిచర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

బాలల సంరక్షణ కేంద్రాలను తరచుగా ఆయా జిల్లా స్థాయి అధికా రులు తనిఖీ చేయాలన్నారు. అధికారులు బాల హక్కుల ఉల్లంఘున జరుగకుండా పర్యవేక్షించాల న్నారు. సంరక్షణకేంద్రాల్లో బాలలకు మౌలిక సదుపాయాల కల్పన, భద్రత ఉందా? లేదా? అన్నవిషయంపై పర్యవేక్షణ చేయాలన్నారు. బాలల సంరక్షణ కేంద్రాలు అనుసరిస్తున్న విధి,విధానాలపై నిఘా ఉండాలన్నారు. సంరక్షణ కేంద్రాల్లో విద్యార్ధులకు చదువు అందుబాటులో ఉండాలన్నారు. వారు స్వయం నియంత్రణ దిశకు వచ్చేందుకు వీలుగా సహాయక చర్యలు అవసర మన్నారు.

# హెచ్ఎల్‌సి కాలువలో ఆటో బోల్తా

## ఆరుగురు జల సమాధి

## ముగ్గురి మృతదేహాలు లభ్యం

## ఈదుతూ ఒడ్డుకు చేరిన ఇద్దరు

**బళ్లారి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** బళ్లారి తాలూకా కొళగల్లు గ్రామం సమీపంలో తుంగభద్ర హెచ్ఎల్‌సి కాలువపై వెళ్తున్న ఓ ప్యాసింజర్ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోవడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు జలసమాధి కాగా ఇద్దరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరి ప్రాణాలు రక్షించుకోగా ముగ్గురు మహిళలను అక్కడే ఉన్న కొందరు రైతులు రక్షించిన ఘటన జరిగింది. కొళగల్లు గ్రామం నుంచి కూలీ కార్మికులను తీసుకుని ప్యాసింజర్ ఆటో డ్రైవర్ హెచ్ఎల్‌సి కాలువ గట్టుపై వెళ్తుండగా ఈ ఘటనజరిగింది. ఉదయం 8.30 గంటలకు జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఆటోలో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 11 మంది ఆటోలో ప్రయాణించినట్లు తెలిసింది. హెచ్ఎల్‌సి కాలువ 11వ డిస్ట్రిబ్యూటరీ సమీపంలో ఆటో స్పీడుగా వెళ్లి హెచ్ఎల్‌సీ కాలువలోకి పడిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు తెలిపారు. రాయిపై ఆటో టైర్ ఎక్కడంతో ఆటో పల్టీ కొట్టి కాలువ నీటిలో మునిగినట్లు, దీంతో ఆటో పడుతున్నప్పుడే ఇద్దరు ఒడ్డుకు దూకి ప్రాణాలు రక్షించుకున్నట్లు, ఇద్దరు డ్రైవర్లు నీటిలో ఈదుకుంటూ వచ్చి ఒడ్డుకు చేరినట్లు తెలిసింది. ప్రమాదంలో జలసమాధి అయిన నింగమ్మ(35), దుర్గామ్మ (35), పుష్పావతి (16) అనే మహిళల మృతదేహాలను పోలీసులు సహాయక బృందంచే వెలికితీశారు. ఆటో డ్రైవర్ భీమ, మహేష్‌లు ముందుగానే ఒడ్డుకు చేరుకుని పరారైనట్లు తెలిసింది. ఘటనా సమాచారం తెలుసుకున్న కొళగల్లు గ్రామస్తులు మృతుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో కాలువ వద్దకు చేరుకుని దు:ఖసాగరంలో మునిగిపోయారు. రక్షణ చర్యలు చేపట్టిన పోలీసు యంత్రాంగం రెండు గంటలపాటు శ్రమించి మునిగిపోయిన ఆటోను క్రేన్ సహాయంతో వెలికి తీశారు. ఘటనలో గాయపడిన ఈరమ్మ, హేమావతి, శిల్పా అనే మహిళలను స్థానిక విమ్స్ ఆసుపత్రిలో చికిత్సకై చేరినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ సైదులు అడావత్ చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కూలి పని కోసం వెళ్లి మృత్యువాత పడిన మహిళల కుటుంబ సభ్యుల ఆర్థనాధాలతో ఆ ప్రాంతం విషాధ ఛాయలతో నిండిపోవడం స్థానికులను కంట తడిపెట్టింది.

**జిల్లా మంత్రి శ్రీరాములు సంతాపం**

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బి.శ్రీరాములు జరిగిన ఘటనపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కూలీ పని కోసం వెళ్తున్న వీరంతా ఇటువంటి ఘటనల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోవడం తనకెంతో బాధను కలిగించిందని, మృతుల కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపిన మంత్రి మృతుల కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వంచే పరిహారం అందజేస్తామని, తక్షణసాయంగా తన సొంత డబ్బుతో రూ.10వేల చొప్పున అందజేస్తున్నట్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# నిబద్ధత గలవారైతే ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రావాలి

**సచివాలయం సెప్టెంబర్14, ప్రభాతవార్త:** నిబద్ధతగల ప్రజా విశ్వాసంతో నాయకునిగా ఉండాలంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుని ఉద్దేశించి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. బుధవారం సచివాలయంలో మంత్రి మాట్లాడుతూ రాజధాని అంశానికి సంబంధించి చర్చకు రావాలని మా ప్రభుత్వం తీసుకునే మూడు రాజధానుల నిర్ణయంపై సూచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2023 ఏప్రిల్‌కి విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి తీరుతామని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని నిర్ణయాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ దళిత బహుజనుల ముద్దుబిడ్డ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అన్నారు.

# పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ



10 గేట్ల నుండి విడుదల అవుతున్న నీరు

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్14,ప్రభాతవార్త:** శ్రీశైలం జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి గంగమ్మ ఎగిసిపడుతూ పరవళ్లు త్రోక్కుతుంది. జల ఉధృతితో కృష్ణమ్మ తోనికిసులాడుతుంది. కృష్ణమ్మ పరుగులను సందర్శకులు తిలకిస్తూ మురిసిపోతున్నారు. జలసవ్వడితో నాగార్జునుడి చెంతకు పరుగులిడుతుంది. శ్రీశైలం డ్యాం నుండి ఎగిపడుతున్న అందాలను చూసేందుకు పర్యాటకుల రద్ది పెరుగుతుంది. ఈ నేపద్యాంలోన శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి ఇంజనీర్లు స్పిల్‌వే గుండా 2,79,830 క్యూసేక్కుల నీరు సాగర్‌కు తరలుతుంది. కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 2,16,614 క్యూసేక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,890 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 50,484 క్యూసేక్కుల నీరు, మొత్తం 2,96,988 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ బుదువారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.80 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3637 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్‌-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,590 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.

# ఎపిలో ఆగని ఇసుక అక్రమ రవాణా

## సీజ్ చేసిన ఇసుక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి

## సుమారు రూ.35లక్షలు విలువైన 3,550 టన్నులు దారి మళ్లింపు

## తేలని వైనం.. వివరణ కోరితే దాటవేసిన అధికారి

**తుళ్లూరు, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం ఎన్ని రకాల పాలసీలు తీసుకొస్తున్నా.. రాజధాని తుళ్లూరు మండల ప్రాంతంలో మాత్రం అక్రమ ఇసుక రవాణా ఆగటం లేదు. దీనికితోడు కొందరు అధికారులు ఇసుక మాఫియాకు సహకరించటం, ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. సామాన్యులు చిన్న అవసరాల కోసం ఎక్కడైనా ఇసుక తరలిస్తే కేసులు పెట్టే అధికారుల్లో కొందరు తమ కనుసన్నల్లోనే ఇసుక తరలిస్తూ, భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. తాజాగా తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద గతంలో సీజ్ చేసిన ఇసుకను అధికారి అండదండ లతో అక్రమంగా తరలింపు చర్యలకు పాల్పడ్డారనే అభియోగం కూడ ఉంది.

**అసలేం జరిగిందంటే....** ఉద్దండ్రాయునిపాలెం గ్రామంలోమార్చి5, 2002న 3,275 టన్నుల అక్రమ ఇసుకను ఎస్ఈబిబీ అధికారులు సీజ్‌చేశారు. అందులో 1,725 టన్నుల ఇసుకను జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పంచాయితీ రాజ్ పనులకు తరలించేందుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. అయితే సదరు ఇసుకను ఇసుక మాఫియాతో చేతులు కలిపి ప్రభుత్వ పనులకు కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు తరలించటం జరిగింది. అదేవిధంగా దొండపాడు గ్రామంలో డిసెంబర్ 24, 2020న 200 టన్నుల ఇసుకను అప్పటి తుళ్లూరు సీఐ తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద అన్‌లోడ్ చేయించారు. అప్పటి నుంచి 200 టన్నుల ఇసుక అక్కడే ఉంది. ఆ తర్వాత సదరు ఇసుకను లారీల ద్వారా ప్రైవేటు వ్యక్తులకు రవాణాచేశారు. దీంతో పాటు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీజ్ అయిన మరో 100 టన్నుల ఇసుకను కూడా తరలించేశారు.

**అధికారులు అనుమతి ఇచ్చిన ప్రదేశాలకే ఇసుక చేరుతుందని అందరూ అనుకున్నారు...కానీ..?**

ఉద్దండ్రాయుని పాలెంలో గతంలో సీజ్ చేసిన 1,725 టన్నుల ఇసుకను పంచాయితీరాజ్‌లో ఉన్న ప్రాధాన్యత పనులకు వినియోగించమని ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారు. తాడికొండ డివిజన్ పరిధిలో ఉన్న పంచాయితీ రాజ్ పనులకు 625 టన్నులు, ప్రత్తిపాడు డివిజన్ పరిధిలో 550 టన్నులు, పొన్నూరు డివిజన్ పరిధిలో 425 టన్నుల వెళ్లాలి. అది కూడా ఆగస్టు 7, 8, 9 తేదీల్లోనే వాటిని సంబంధిత నిర్మాణ ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. అయితే ఆ సమయంలో సదరు ఇసుక నిర్ధేశిత ప్రాంతాలకే వెళుతుందని అందరూ అనుకున్నారు.



దాదాపు నెల రోజుల తరువాత సెప్టెంబర్ 8వ తేదీన దొండపాడులో సీజ్ చేసిన ఇసుకను తుళ్లూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి తరలించే సరికి అసలు బాగోతం బయటపడింది. సెప్టెంబర్ 8వ తేదీన తరలించిన ఇసుకకు, ఆగస్టు 7, 8, 9 తేదీల్లో తరలించిన ఇసుకకు సంబంధం లేదని తెలిసింది. ఉద్దండ్రాయుని పాలెం అనుమతుల పత్రాన్ని బూచిగా చూపించి సెప్టెంబర్ 8వ తేదీన తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇసుకను తరలించేశారు. దీనికి సంబంధించి కూపీ లాగుతుండగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆగస్టు 7, 8, 9 తేదీల్లో తరలించిన ఇసుక అసలు నిర్ధేశిత ప్రాంతాలకు చేరలేదని, ఈ లెక్కన ఉద్దండ్రాయునిపాలెం 3,250 టన్నుల ఇసుక, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న 300 టన్నుల ఇసుక వెరసి మొత్తం 3,550 టన్నుల ఇసుక ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారం అక్కడి అధికారి కనుసన్నల్లోనే జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో టన్ను ఇసుక సుమారు రూ.వెయ్యికి పైనే ఉంది. ఈ లెక్కన రూ.35 లక్షల విలువైన ఇసుక ఎటువెళ్లిపోయిందనేది తేలని ప్రశ్నగా ఉంది.

దీనిపై స్థానిక తహశీల్దార్ ప్రభాకర్‌రావును వివరణ కోరగా, ఆ విషయాన్ని దాటవేశారు. కాగా, సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులను ఉద్దండ్రాయునిపాలెం నుంచి ఇసుక చేరిందా? లేదా? అని వివరణ కోరగా రాలేదని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

# సంక్షేమాన్ని ఓర్వలేకే చంద్రబాబు విమర్శలు

## ఎపిరాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్



బుధవారం జంగారెడ్డిగూడెంలో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు, ఉభయగోదావరి జిల్లాల వైఎస్సార్సీ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెంలోని వైఎస్సార్సీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1.27లక్షలతో ప్రజాసంక్షేమ కార్యక్రమాలను సిఎం జగన్ ప్రజలకు అందిస్తున్నారని అభినందించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మన రాష్ట్రంలోనే ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, సీఎం జగన్ కృషి, చొరవ, అంకితభావంతో ఈ నులు జరుగుతున్నాయన్నారు. మూడు రాజధానులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అమరావతి రైతులను మోసం చేసింది చంద్రబాబు అని విమర్శించారు. రాజధా నికి 33వేల ఎకరాలు సేకరించి ప్రజలకు ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేశారని ఆరోపించారు. రాజధాని నిర్మాణానికి ఐదు వేల ఎకరాలు సరిపోతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కోర్టుల జోక్యం తగదని హితవు పలికారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా ఆర్బీకేల ద్వారా తక్కువ ధరకే వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మూడు వేలకు పైగా వ్యాధులకు వైద్యం అందిస్తూ సీఎం జగన్ ఆరోగ్య ప్రదాతగా నిలిచారన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో గత మూడేళ్ళల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం 51వ రోజుకుచేరుకుందన్నారు. ప్రభుత్వా నికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రన్నారు.

రానున్న ఎన్నికల్లో కాకుండా మరో 30 ఏళ్ళ వరకు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ నాయకులు బీవీఆర్.చౌదరి, బత్తిన చిన్న తదితరులు పాల్గొన్నారు.


# మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరుతాం

## ఎపి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం, సెప్టెంబరు14, ప్రభాతవార్త:** పరిపాలనా సౌలభ్యం కోసం ప్రాంతీయ అసమా నతలు తొలగించడం కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరుతామని రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లా డుతూ మహాపాదయత్ర అంటూ రాజధాని వాసులు చేస్తున్న పాదయాత్రలో భూస్వాములు పెత్తందా రులు ఉన్నారని నిజమైన రైతులు లేరని విమర్శించారు. టిడిపి స్థాపించిన ఎన్టీ రామారావు ప్రవేశ పెట్టిన పథకాలన్నీ తుంగలో తొక్కి ఆయన పార్టీని లాక్కున్న ఘనుడు చంద్రబాబు నాయుడని విమర్శించారు. రాజకీయాల్లో దిగజారుడు పదా లను, వ్యక్తులను ప్రోత్సహించడంలో చంద్రబాబే సాటని అన్నారు. అధికారం కోసం అన్ని రకాల వంచనలకు, ఎత్తుగడలకు పాల్పడిన చరిత్ర ఆయన సొంతమన్నారు. ప్రజల తీర్పును గౌరవించలేని వ్యక్తి రాజకీయాల్లో పనికిరాడని, న్యాయ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం కూడా ఆయనకే చెల్లిందని తెలిపారు.

**వ్యోమగామి శిక్షణకు రూ.50 లక్షల చెక్కు అందజేత**

వ్యోమగామిగా అవ్వాలన్న తన జీవిత లక్ష్యానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటా నని జాహ్నవి తెలిపారు. బుధవారం సచివాల యంలో మంత్రి చెల్లుబోయిన వెణుగోపాలకృష్ణ చేతులమీదుగా రూ.50 లక్షల చెక్కును అందుకున్న సందర్భంగా తెలిపారు. బిసి విద్యార్థినైన నాపై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోత్సాహకం ద్వారా నాకలను నెరవేర్చి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టతలు తీసుకొస్తానని జాహ్నవి వివరించింది.



జాహ్నవికి చెక్కు అందజేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

# జ్ఞానవాపి వివాదంలో హిందూ మహిళలకు ముస్లిం మహిళల మద్దతు

## శివపంచాక్షరి మంత్రం జపిస్తూ శివపూజలు



**వారణాసి, సెప్టెంబరు 14:** వారణాసిలోని జ్ఞానవాపి శృగారగౌరి కేసులో మసీదు కమిటీ వాదనలను జిల్లాకోర్టు తిరస్కరించి హిందు మహిళల పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ వివాదంలో అనూహ్యంగా హిందువులకు ముస్లిం మహిళల మద్దతు లభించింది. శృంగేరిగౌరీదేవి కాంప్లెక్ ఆవరణలోని జ్ఞానవాపి మసీదు వెలుపలి గోడలపై ఉన్న హిందూ దేవతల విగ్రహాలకు పూజలు చేయడానికి అనుమతికోరుతూ హిందూసంఘాలు చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలని వారణాసికోర్టు నిర్ణయించింది. ముస్లిం మహిళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు శివలింగానికి హారతి ఇచ్చి కొత్త చర్చకు తెరలేపారు. వారణాసి జిల్లాలోని లమహీ గ్రామంలోముస్లిం మహిళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివుడికి పూజలునిర్వహించారు. ఓం నమఃశ్శివాయ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ హారతులిచ్చారు. వివాదంలో హిందువులకు తాము మద్దతుగా నిలుస్తామని ఎంఎంఎఫ్ అద్యక్షురాలు నజ్నీన్ అన్సారి ప్రకటించారు. ఆమె మాట్లాడుతూ జ్ఞానవాపికేసులో ముస్లిం మహిళలు మొదటినుంచి సత్యంతోనే ఉన్నారని, కాశీవిశ్వనాథ ఆలయంనుంచి ఔరంగజేబు కళంకాన్ని తుడిచివేయాలనికోరుతున్నారని, మాపూర్వీకులు హిందువులుగా ఉన్నపుడు వారు ఆదివిశ్వేశ్వరుడిని పూజించేవారన్నారు. ముఘల్‌దురాక్రమణ దారుడు ఔరంగజేబు ఆదివిశ్వేశ్వరుడిని ఎలా ఆక్రమించుకుంటాడని ఆమె ప్రశ్నించారు. ముఘల్‌పాలకుల పాపాలు మోసేందుకు ముస్లింలు సిద్ధం గాలే రని, ఆలయాన్ని కూల్చివేసారనడానికి వేలాది రుజువులు సాక్ష్యాలున్నాయని అన్సారి వివరించారు. హిందువులు ప్రపంచంలోనే అత్యంత సహనం కలిగిన వర్గం అని కాబట్టి ఔరంగజేబు పాపాలనుంచి పవిత్రస్థలాన్ని విడిపించేందుకు కోర్టుమద్దతు తీసుకుంటున్నారని కోర్టుతీర్పును మేమంతా గౌరవిస్తామని స్పష్టంచేసారు.

# అన్ని వర్సిటీల్లో లిబరేషన్ డే నిర్వహించాలి

## ఏడాది పొడవునా విమోచన దినోత్సవాలు

## దేశంలోని అన్ని యూనివర్సిటీలకు యుజిసి ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** దేశంలోని అన్ని యూనివర్సిటీలు,కాలేజీల్లో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు అన్ని యూనివర్సిటీల వీసీలు,కాలేజీ ప్రిన్సిపాళ్లకు యుజిసి కార్యదర్శి ప్రొఫెసర్ రజ్నీశ్ జైన్ లేఖలు రాశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి 2023 సెప్టెంబర్ 17 వరకు ఏడాది పాటు ఈ ఉత్సవాలను నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ విమోచన పోరాటంలో పాల్గొన్న అమరవీరుల చరిత్రను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలన్నారు. ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 17న లిబరేషన్ డేను పురస్కరించుకుని ఉదయం ప్రభాత భేరి,ప్రముఖులతో ఉపన్యాసాలు నిర్వహించాలని యుజీసీ కార్యదర్శి లేఖలో పేర్కొన్నారు. వీధి నాటకాలు,ఎగ్జిబిషన్,క్విజ్,వ్యాస రచన,డాక్యుమెంటరీ ఫిల్మ్స్, పెయింటింగ్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించాలని కోరారు. ఏడాది పొడవునా నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని,కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తమతో పంచుకోవాలని యుజిసి తెలిపింది.

# 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇన్విటేషన్: కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** సెప్టెంబర్ 17న నిర్వహించబోయే వేడుకలకు కేంద్ర,సాంస్కృతిక శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా చీఫ్ గెస్ట్‌గా,మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను ప్రస్తావిస్తూ ఇన్విటేషన్ వీడియోను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి రిలీజ్ చేశారు. 'హైదరాబాద్ విమోచన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకుందాం రండి' అంటూ వీడియో రిలీజ్ చేశారు. కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా హాజరుకానున్న ఈ వేడుకలకు సంబంధించి...తెలంగాణ సిఎం కెసిఆర్,కర్ణాటక సిఎం బస్వరాజు బొమ్మై,మహారాష్ట్ర సిఎంఎక్‌నాథ్ షిండే పేర్లను ప్రస్తావిస్తూ ఇన్విటేషన్ వీడియో ఉంది. 17న ఉదయం 8 గంటలకు పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను అమిత్‌షా ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత పారా మిలటరీ బలగాల ప్రత్యేక పరేడ్,సాంస్కృతికకార్యక్రమాలు,కళాఖండాల ప్రదర్శన, నృత్య రూపకాలు, దేశభక్తిని పెంపొందించే ప్రదర్శనలు ఉంటాయని కిషన్‌రెడ్డి తెలిపారు.

# విద్యుత్ బిల్లుపై కెసిఆర్ అసత్య ప్రచారం: కేంద్ర మంత్రి ఆర్కేసింగ్


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లుపై సిఎం కెసిఆర్ అసత్య ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ ఆరోపించారు. కెసిఆర్ చెప్పినట్లు విద్యుత్ బిల్లులో సబ్సిడీలు ఎత్తివేస్తున్నట్లు ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రైతులు,ఇతర వర్గాలకు ఇచ్చే సబ్సిడీలను ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్నారు. ప్రజలకు మేలు చేసేందుకే విద్యుత్ బిల్లును తీసుకొచ్చామని పేర్కొన్నారు. తక్కువ ధరకు విద్యుత్ సేవలు అందించడమే బిల్లు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యుత్ బిల్లు వల్ల కంపెనీల మధ్య పోటీ తత్వం పెరిగి... తక్కువ ధరకే నాణ్యమైన కరెంట్ లభిస్తుందని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ సంస్కరణ బిల్లును వెనక్కి తీసుకునేది లేదని ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. కెసిఆర్ మోనోపోలీ కోరుకుంటున్నారని, అబద్దాలు మానుకొని రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** రాష్ట్రంలో మరో 2 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ ప్రాంతం నుంచి తక్కువ ఎత్తులో రాష్ట్రంలోకి బలమైన గాలులు వీస్తున్నాయని వీటి ప్రభావంతో అక్కడక్కడ వర్షాలు పడే చాన్స్ ఉందని ప్రకటించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల పాటు కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వానలకు భద్రాచలం దగ్గర గోదావరి నది మరోసారి ఉగ్రరూపం దాల్చింది. ఎగువున కురుస్తున్న భారీ వర్షాలతో వరద పెరిగింది, భద్రాచలం దగ్గర నీటి మట్టం 51 అడుగులు దాటింది. ప్రస్తుతం 13లక్షల 55వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి ఉగ్రరూపం దాల్చటంతో భద్రాచలం నుంచి పలు ఊర్లకు రాకపోకాలు నిలిచిపోయాయి. నిర్మల్ జిల్లాలో కురిసిన వర్షానికి కడెం ప్రాజెక్టు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఒక గేటు ఎత్తి నీటిని వదులుతున్నారు. ఆదిలాబాద్‌లో లోని సాత్నాల ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. మరోవైపు పెన్‌గంగా నదికి వరద కొనసాగుతోంది.

# ధనుష్ 'నేనే వస్తున్నా'

తమిళస్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం తన సోదరుడు, విలక్షణ దర్శకుడు సెల్వరాఘవన్ దర్శకత్వంలో 'నానే వరువేన్' చిత్రాన్ని చేసిన సంగతి తెలిసిందే.. తాజాగా షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.. విడుదలకు రెడీ అయ్యింది. కాగా ధనుష్ , సెల్వ రాఘవన్ కలయికలో వస్తున్న నాల్గవ చిత్రమిది.. యోగి బాబు, ఇందుజా రవిచంద్రన్, ఎల్లి అవ్రామ్ నటించారు.. కలైపులి ఎస్ థాను నిర్మిస్తున్న ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అంది స్తున్నారు. ఈచిత్రం తెలుగులో 'నేనే వస్తున్నా' పేరుతోరిలీజ్ చేయనున్నారు. ఈచిత్రాన్ని తెలుగులో అగ్ర నిర్మాణ





సంస్థ గీతా ఆర్ట్స్ సమర్పిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది.. ఈసందర్భంగా కలైపులి ఎస్. థాను,గీతా ఆర్ట్స్ అధినేత ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌ను కలిశాను.. నేనే వస్తున్నా చిత్రం సెప్టెంబర్ నెలలోనే విడుదల కానుంది..

# 'సకల గుణాభిరామ'..

బిగ్‌బాస్ ఫేమ్ విజె సన్నీ, ఆషిమా హీరోహీరోయిన్లుగా శ్రీనివాస్ వెలిగొండ దర్శకత్వంలో సంజీవ్‌రెడ్డి నిర్మించిన చిత్రం 'సకల గుణాభిరామ'.. ఈచిత్రానిన సెప్టెంబర్ 16న ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ ఎస్‌కె ఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. ఈసంధ్బంగా నటులు సోహైల్, మానస్, జెస్సి , హమీద, యాంకర్ రవి యూనట్ సభ్యులు పాల్గొన్నారు..సోహైల్ మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందన్నారు.




ప్రేక్షకులు అందరూ చూడాలని అన్నారు.. ఇలాంటి చిత్రాలు విజయం సాధించితే మరిన్నిచిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తాయన్నారు.. ఈచిత్రాన్ని అదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్న చిత్రాలు రిలీజ్‌కు చాలా ఇబ్బంది పడుతున్నాయని, కానీ మా నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని నిర్మించారన్నారు.. కార్యక్రమంలో యాంకర్ రవి, జెస్సి, నటుడు మానస్, హీరోయిన్ ఆషిమా, డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ , హీరో సన్నీ తదితరులు మాట్లాడారు.

# 'బాక్సు బద్దలౌద్ది'..

చందన మూవీస్ బ్యానర్‌లో సీడీ నాగేంద్ర నిర్మాతగా, తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం బాక్సు బద్దలౌద్ది.. వివేకానంద విక్రాంత్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సుధాన్‌కుమార, ప్రవీణ్, ప్రధానతారాగణంగా ఈసినిమా తాజాగా తుమ్మపల్లి బర్త్‌డే సందర్భంగా షూటింగ్ ప్రారంభమైంది.. నిర్మాతలమండలి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ క్లాప్ ఇచ్చారు. మరో ప్రధానకార్యదర్శి మోహన్ వడ్లపట్ల కెమెరా స్విచ్చాన్‌చేశారు.



ఎస్.కుమారస్వామి మొదటిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.. తాజాగా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది.. ఈచిత్రం షూటింగ్ నిర్విరామంగా 35 రోజులపాటు కొనసాగనుంది.. దర్శకుడు మాట్లాడుతూ, కరోనా అనంతరం సినిమా పరిశ్రమలో నెలకొన్న సంఘటనల ఆధారంగా ఒక ఫిల్మ్ మేకర్ కలను సినిమా రూపంలో చూపించబోతున్నామన్నారు.. రామానాయుడుగారి ఆలోచన విధానంలో ఉన్న ఆర్కేనాయుడు అనే పాత్రలో నిర్మాత తుమ్మపల్లి గారు నటించటం చాలా సంతోషంగా ఉందన్నారు.. తుమ్మలపల్లి రామసత్యనారయణ మాట్లాడుతూ, నిజజీవితంలో నిర్మాతగా ఉన్న తనను ఈ సినిమాలో ముఖ్యమైన పాత్రలో దెరపైకి తీసుకువస్తున్న సినిమా బృందానికి శుభాభినందనలు అని అన్నారు. హీరో వివేకానంద్ విక్రాంత్ మాట్లాడుతూ, సినిమా లో సినిమా తీయటమే కాన్సెప్ట్ ఇప్పటికీ ఎవర్‌గ్రీన్ అన్నారు. కార్యక్రమంలో సుధాన్ కుమార్, పెరుమాళ్ల ప్రవీణ్, సతీష్, చరణ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# 'మాస్ మహారాజా'తో బ్యూటీ!





మాస్ మహారాజా రవితేజ కొత్త చిత్రం గురించి తెలిసిందే.. కెమెరా మెన్ కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించ నున్నారని తెలిసింది..తాజా అప్‌డేట్ ప్రకారం చిత్రంలో అను పమ పరమేశ్వరన్ నటించనుందని తెలిసింది. కాగా అనుపమ కార్తికేయ2 సక్సెస్ తర్వాత ఈ చిత్రంతో రాబోతోంది.. అనుపమ పరమేశ్వరన్న 'రౌడీ బాయ్స్‌తో ఒక రకమైన మేకోవర్ చేసి తన లిప్‌లాక్‌తో మంచి టాక్‌తో ఉన్న ఆమెకు యూత్‌లో అంతకుమించి ఫాలోయింగ్ సంపాదించుకున్న సంగతి తెలిసిందే.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..



నాచురల్‌స్టార్ నాని హీరోగా, మరోనాచురల్ స్టార్ హీరోయిన్ నజ్రియా ఫహద్ హీరోయిన్‌గా రూపొందిన చిత్రం 'అంటే సుందరానికి'.. వివేక్ ఆత్రేయ తెరకెక్కించారు. మంచి అంచనాల మధ్య వచ్చిన ఈచిత్రం భారీ వసూళ్లు సాధించింది.. ఓవర్సీస్ లో హిట్ అయ్యింది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజైంది.. ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా టెలికాస్ట్ అవ్వటానికి రెడీ అయ్యింది.. ఈచిత్రం శాటిలైట్ హక్కులను జెమినీ ఛానల్ సొంతం చేసుకుంది.. ఈచిత్రాన్ని అతి త్వరలో ప్రసారంచేయనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది.




# స్టార్ హీరోతో సెల్ఫీ ...సంతోషం



రష్మిక మందన్నా ఇపుడు తెలుగు, తమిళంలో పాటు హిందీలో కూడ బిజీగా ఉంది.. కాగా తమిళంలో విజయ్ సరసన 'వారసుడు'చిత్రంలో నటించటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఈమేరకు ఫొటోలను షేర్ చేసింది.. దిల్ రాజు నిర్మాణంలో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది.. షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.. కాగా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుందని తెలుస్తోంది. తాజాగా ఈచిత్రం షూటింగ్ లో విజయ్‌తో ఆమె దిగిన సెల్ఫీ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది.. కాగా స్టార్‌హీరో విజయ్ తో సెల్ఫీతో ఆమెలో సంతోషం కన్పించింది.. కెరీర్ పరంగా చూస్తే రష్మిక తెలుగు, తమిళంలో రూపొందుతున్న వారసుడు,పుష్ప 2లో ఆమె శ్రీవల్లి గా అలరించనుంది.. ఇదిలా ఉండగా హిందీ లో కూడ నటిస్తోంది. అంతేకాదు పలు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని తెలిసింది.

# బాలీవుడ్‌లో హాట్ టాపిక్..!

బాలీవుడ్ స్టార్ భామ కత్రినా కైఫ్ సోదరుడు సెబాస్టియన్‌తో ఇలియానా ఫ్రెండ్‌షిప్, సాన్నిహిత్యం కొద్దిరోజులుగా బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.. కాగా గత జూలైలో కత్రిన పుట్టినరోజు వేడుకలోకత్రినా భర్త, నటుడు విక్కీ కౌశల్, ఇలియానా బృందం మాల్దీవుల్లో, సెబాస్టియన్‌తో కలిసి ఎంజాయ్ చేసిన ఫొటోలు వైరల్ అయిన సంగతి విదితమే.. వెకేషన్ స్నాప్‌లు వైరల్‌గా మారిన



అనంతరం..ఇలియానాతో..కత్రినా..స్నేహం..పై..రకరకాల..ఊహాగానాలు..వచ్చాయి.....అంతేకాకుండా కత్రినా సోదరుడు, మోడల్ అయిన సెబాస్టియన్‌తో ఇలియానా సన్నిహితంగా మెలుగుతోందని దీని కారణ:గా ఇలియానా, కత్రినా దగ్గరై స్నేహానికి దారితీసిందని బాలీవుడ్‌లో టాక్ విన్పిస్తోంది.. ఇదిలా ఉండగా తన పెళ్లి కోసం ఇలియానా షాపింగ్‌లు చేస్తూ బిజీగా ఉందని కూడ అంఉటన్నారు..

# థియేటర్లలోకి రాబోతున్న 'అం అః'



ఆడియెన్స్‌ను ఆకట్టుకోవటం.. థియేట ర్లకు రప్పించటం చాలా కష్టంగా మారిం ది.. డిఫరెంట్ కంటెంట్ ఉంటే తప్పా ప్రేక్షకులు సినిమాలను ఆదరి ంచంటం లేదు. ఇలాంటి తరుణంలోనే డిఫరెంట్ టైటిల్ నేటితరం ఆడియెన్స్ కోరుకునే థ్రిల్లింగ్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది 'అం అః'. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ కథతో డైరెక్టర్ శ్యామ్ మండల ప్రయోగం చేస్తున్నా రు. సుధాకర్ జంగం, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. రంగస్థలం మూవీ మేకర్స్, శ్రీ పద్మ ఫిలిమ్స్ బ్యానర్లపై జోరిగె శ్రీనివాసరావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్‌కు మార్కంగుల సంగీతం అందిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా రీసెంట్‌గా ఈ మూవీ పోస్టర్ నీ మనససే నాదని ..వీడియో సాంగ్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే..మూవీ నుంచి వచ్చిన టీజర్ అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. సస్పెన్స్ కు తోడు రొమాంటిక్ సన్నివేశాలు యూత్‌ఆడియెన్స్ మెచ్చే అంశాలతో రూపొందిన ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ తాజాగా ప్రకటించారు. సెప్టెంబర్ 16న రిలీజ్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# హీరో సాయిరామ్ శంకర్ బర్త్‌డే

యంగ్ హీరో సాయిరామ్ శంకర్ హీరోగా తెరకెక్కిస్తున్న చిత్రం 'వేయి దరువేయి'.. సినిమా కార్యాలయంలో ఆయన బర్త్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి.. శంకర్ పిక్చర్స్ సమర్పణలో సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సాయిరామ్‌శంకర్, యషా శివకుమార్ జంటగా నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పొత్తూరు నిర్మిస్తున్న చిత్రం వెయ్ దరువెయ్... హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈసినిమాలో సాయిరామ్‌శంకర్‌కు జోడీగా యషా శివకుమార్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సునీల్,సత్యం రాజేష్ కీలకపాత్రల్లో నటిస్తునాన్నరు..తాజాగా హీరో



సాయిరామ్‌శంకర్ పుట్టినరోజువేడుకను ఘనంగా నిర్వహించారు.. నిర్మాత దేవరాజు మాట్లాడుతూ, ఇప్పటికే ఈచిత్రం టాకీపార్ట్ షూటింగ్ పూర్తయిందన్నారు. ప్రస్తుతం ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు.. ఈసినిమా రషెస్ చూశాక సినిమా సూపర్‌హిట్ అవుతుందనే నమ్మకం వచ్చిందన్నారు. హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, సాయిరామ్‌శంకర్ అద్భుతంగా నటించారన్నారు..నిర్మాత సపోర్ట్ చేస్తూ ఖర్చువిషయంలో వెనుకాడలేదన్నారు. ఈసినిమాను చాలా బాగా తీర్చిదిద్దుతున్నామని, మరిన్ని విశేషాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# మాస్ ప్రాజెక్టుగా 'దసరా'



నాచురల్‌స్టార్ నాని హీరోగా నటిస్తున్న తాజా భారీ చిత్రం 'దసరా'..ఈచిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి... దర్శకుడు ఓదెల శ్రీకాంత్ తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం పాన్ ఇండియా ప్రాజెక్టుగా తెరకెక్కుతోంది.. నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.. ఈసినిమాపై ఎప్పటికపుడు మంచి ఎగ్జయిటింగ్ అప్‌డేట్స్ సినిమాపై మంచి అంచనాలు పెంచుతున్నాయి.. ఇపుడు మరో ఇంట్రెస్టింగ్ బజ్ విన్పిస్తోంది. ఈచిత్రం ఆల్‌రెడీ నాని కెరీర్‌లోమోస్ట్‌ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా తెరకెక్కుతుండగా, థియేట్రికల్ బిజినెస్ కూడ ఆ స్థాయిలోనే ఓవరాల్‌గా జరుగుతున్నట్టు తెలిసింది. ఈసినిమాపై అయితే నాని కెరీర్‌లోనే అత్యధిక రేట్‌కు ఈసినిమా హక్కులు అమ్ముడుపోయినట్టు సమాచారం.. కాగా ఓపెనింగ్స్‌కూడ సాలిడ్‌గా ఉంటాయని అంటున్నారు..



# నమ్మకున్న నేతవారికి అండగా..

పెద్ద చదువులు చదవలేదు. వ్యాపారమంటే తెలీదు. కానీ బతుకు మార్చుకోవాలన్న తపన ఆమెది. ధైర్యం చేసి వ్యాపారంలోకి అడుగుపెట్టింది. మెలకువలు, సృజనాత్మకతను అందిపుచ్చుకొని పదుల కుటుంబాలకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది. ఈ క్రమంలో ఎన్నో అనుమానాలు.. తోడు నిలిచిన భర్త దూరమయ్యాడు. అయినా ధైర్యం చెప్పుకొంది. తనని నమ్ముకున్న పిల్లలు, నేతవారికి అండగా నిలిచింది. వేలతో మొదలుపెట్టిన వ్యాపారాన్ని లక్షలకు పెంచగలిగింది. వేముల శ్రీదేవి నేత ప్రయాణం తెలుసుకుందాం..

పుట్టింది వరంగల్. అమ్మానాన్నలది నేత పనే. ముగ్గురం ఆడపిల్లలం. పదో తరగతి చదువుతున్నప్పుడే పెళ్లి చేశారు. దాంతో తొలిసారి ఊరుదాటి అడుగు బయటపెట్టా. అత్తగారిది కరీంనగర్ పక్కన చిన్న పల్లె. మావారు శ్రీనివాస్. వ్యవసాయ కూలీ. 1995లో మగవాళ్లకే పాతిక రూపాయలిచ్చేవారు. మహిళలైతే రూ.15. ఆ కొద్ది మొత్తంతో ఏం బతుకుతాం? మావారితో సొంతంగా చేనేత పని మొదలు పెడదామన్నా. ఇంట్లో వద్దన్నారు. ఆయన నాకు తోడు నిలిచారు. రూ.5 వేలు పెట్టుబడితో వరంగల్ నుంచి నూలు తెప్పించుకొని వస్త్రాలు, దుప్పట్లు నేసివ్వడం మొదలుపెట్టాం. 2003 వరకూ ఇలాగే చేశాం. ఇలా ఒకరికింద ఎంత కాలం? సొంతంగా చేసుకుంటే ఇంకొందరికీ ఉపాధి కల్పించొచ్చు అనిపించింది. కానీ పెట్టుబడి సమస్య! చిన్నప్పటి నుంచి దేన్నైనా లోతుగా తెలుసుకోవడం అలవాటు. ఆ గుణమే మాకు పెట్టుబడీ తెచ్చింది. రుణం కోసమని ఐకెపి బృందంలో సభ్యురాలినయ్యా. ఓసారి జమ్మికుంటలో సమావేశం జరుగుతోంటే వెళ్లాం. అక్కడికొచ్చిన మంత్రికి మా సంస్థ గురించి చెప్పి లోను ఇప్పించమని కోరా. చుట్టూ ఉన్నవాళ్లు అలా అడగొచ్చా అన్నారు. కానీ నేను భయపడలేదు. నా చురుకుదనం చూసి మంత్రి అక్కడిక్కడే రూ.లక్ష మంజూరు చేశారు. ఆ మొత్తంతో ముడిసరకు, యంత్రాలను కొని ఉత్పత్తులు ప్రారంభించాం. కూలీ రూ.30 ఇస్తుండటంతో చాలామంది చేరారు. సొంతంగా చేసుకుంటామన్న వాళ్లకీ సాయం చేశా. వాళ్ల ఉత్పత్తులకు మార్కెటింగ్ నేను చేసిపెట్టే దాన్ని. ఇప్పుడు చుట్టుపక్కల పది గ్రామాలకు ఇదే జీవనోపాధి. నేను 84 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నా. మా దగ్గర చేసేవారిలో 80 శాతం గృహిణులే.

**ఆ సవాలును...** మేం చేసేవాటికి, మార్కెటింగ్‌కు తీసుకున్నదీ తోడై పెద్దమొత్తంలో సరకు పోగుపడింది. అమ్మడమెలాగో తెలియలేదు. వాటిని చూసి అత్తామామలు దెప్పిపొడిచేవారు. అయినా వెనకడుగు వేయలేదు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఎ) వారిని కలిశా. ప్రభుత్వ కార్యక్రమాలు, ఉత్సవాలు, ఎగ్జిబిషన్లలో స్టాల్స్ పెట్టుకొనే అవకాశమిచ్చారు. వరంగల్ ఎగ్జిబిషన్‌లో మా ఉత్పత్తులన్నీ అమ్ముడయ్యాయి. ఆ రోజు నా ఆనందానికి అవధుల్లేవు. అప్పట్నుంచీ ఇంట్లో వాళ్లకీ నమ్మకం కుదిరింది. మా స్టాళ్లకు ఇతర రాష్ట్రాల వారూ వచ్చే వారు. వాళ్ల రాష్ట్రాల్లోనూ స్టాల్స్ పెట్టమనేవారు. డిఆర్‌డిఎ వాళ్లని అడిగితే 'నీకు హిందీ రాదుగా' అన్నారు. నాకు వచ్చునీ, మాట్లడగలనని చెప్పా. నిజానికి అప్పటికి నాకూ పెద్దగా తెలీదు. ధైర్యమల్లా.. నేనేదైనా అనుకుంటే ఎంత కష్టమైనా నేర్చుకోగలను. అలా ఢిల్లీ వెళ్లే అవకాశం వచ్చింది. ఇప్పుడు ఢిల్లీ. ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, బిహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లోనూ స్టాల్స్ నిర్వహిస్తున్నాం. విజయవాడలోనూ ఒక యూనిట్ నడిపిస్తున్నాం.


**తనతోపాటే వెళదామనుకున్నా..** మావారికి హిందీ తెలియదు. కానీ టికెట్లు, రవాణా నుంచి స్టాల్ సర్దడం వరకూ అన్నీ చూసుకునే వారు. 2011లో ఆయన అకస్మాత్తుగా చనిపోయారు. ఆయనతో పాటే నేనూ చనిపోదామనుకున్నా. కానీ నన్ను నమ్ముకున్న పిల్లలు, నేతవాళ్లను చూసి సముదాయించుకొన్నా.. వాళ్లలోనూ ధైర్యాన్ని నింపా. వాళ్లూ నాకు తోడు నిలిచారు. వ్యాపార మెలకువలతోపాటు సాంకేతికతను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో కలంకారీ నేర్చుకున్నాను. అప్పటిదాకా సాధారణ మ్యాట్‌లు, దుప్పట్లను తయారుచేసి ఢిల్లీలోని ఓ సంస్థకు పంపే వాళ్లం. తిరిగి వాళ్లు చేసివ్వడానికి సమయం పట్టేది. దీనివల్ల కొన్ని సార్లు నష్టపోయాం. నేర్చుకున్నాక మేమే స్వయంగా చేసుకుంటున్నాం. ఎక్కడికెళ్లినా మా ఉత్పత్తులపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటా. ఏడాదికి రూ.75-85 లక్షల వ్యాపారం చేస్తున్నాం. ఇద్దరు పిల్లల్నీ పిజి చదివించా. బాబు వ్యాపారంలో సాయం చేస్తున్నాడు. అమ్మాయికి పెళ్లి చేశా. ఇప్పుడు హిందీ అనర్గళంగా మాట్లాడతా, ఇంగ్లీష్, కన్నడ అర్థమవుతాయి. ఈ ప్రయాణంలో ఎన్నో పురస్కారాలనీ అందుకున్నా. ఇటీవల కరీంనగర్‌లో మంత్రి కెటిఆర్ సన్మానమూ చేశారు. ఆన్‌లైన్ వ్యాపారమూ ప్రారంభించాం. నాబార్డ్, టెస్కోలకూ విక్రయిస్తున్నాం. శ్రీకాంత్, ఊహ, నాజర్, మంగ్లీ, సుమ ఇలా ఎంతోమంది సినీ, టివి తారలూ మా కస్టమర్లే. భవిష్యత్‌లో మరింతమంది మహిళలకు ఆర్థికంగా చేయూతనివ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా. మహిళ అనుకుంటే ఏదైనా సాధించగలదు. కాస్త ఓపిక, పరిస్థితులకు బెదరక ధైర్యంగా ఉండగలిగితే ఎవరైనా విజయం సాధించొచ్చు. నా జీవితమే దానికి ఉదాహరణ. ❑

# అమ్మాయిల అందానికీ.. గర్భిణుల ఆరోగ్యానికీ ..



ఈ తరం అమ్మాయిల్లో ఎక్కువగా కనిపిస్తోన్న సమస్య. హార్మోనుల్లో అసమతుల్యత. దీనికి పొద్దు తిరుగుడు విత్తనాలతో చెక్ చెప్పొచ్చంటున్నారు నిపుణులు. ఇదేకాదు కొవ్వును తగ్గించడం, అందాన్ని సంరక్షించడం.. ఇంకా ఎన్నో రకాలుగానూ ఇవి సాయపడతాయి.

- వీటిల్లో విటమిన్ ఇ, సెలెనియం ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఇవి చర్మకణాలను రిపేర్ చేయడంలో సాయపడతాయి. విటమిన్ ఇ లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణ అందించి, మెరిసేలా చేస్తాయి.
- ఈ విత్తనాల్లో 100 భిన్న రకాల ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి హార్మోనుల్లో అసమతుల్యతను క్రమబద్ధీకరిస్తాయి. గర్భిణుల్లో కనిపించే థైరాయిడ్, మార్నింగ్ సిక్‌నెస్ వంటివాటినీ దూరంగా ఉంచుతాయి. పుట్టబోయే పిల్లల్లో మెదడు, వెన్నెముక సమస్యలు రాకుండా చూస్తాయట. ఫోలిక్ ఆసిడ్ రక్తహీనతను రాకుండా చూస్తుంది.
- వేళలకు తినకపోవడం, జంక్ ఫుడ్‌కు ఆకర్షితులవడం కూడా అధిక బరువుకు కారణమవుతాయి. దాని వల్ల వచ్చే చెడు కొలెస్టరాల్‌ను పొద్దు తిరుగుడు విత్తనాలు తగ్గిస్తాయి. ఎక్కువ సేపు కడుపు నిండినట్లుగా అనిపించి, త్వరగా ఆకలవ్వనివ్వవు. అంతేకాదు శరీరంలో విషపూరిత పదార్థాలను బయటకు వెళ్లగొడతాయి. వీటిల్లోని మెగ్నీషియం గుండె జబ్బుల్నీ దరిచేరనివ్వదు.
- పొద్దుతిరుగుడులో ఫ్లావనాయిడ్స్ అధిక మోతాదులో ఉంటాయి. ఇవి రోగనిరోధకతను పెంచి త్వరగా జబ్బుల బారిన పడకుండా రక్షిస్తాయి దీనిలో యాంటీ డయాబెటిక్, కార్సినోజెనిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. మదుమేహం, రక్తపోటు, అల్జీమర్స్‌నీ దరి చేరనివ్వవు. దీనిలోని మెగ్నీషియం జీర్ణప్రక్రియతోపాటు మెదడు, ఎముకల ఆరోగ్యాన్నీ కాపాడుతుంది. ❑







# ఆభరణాల్లో 'గవ్వ'లు

ఈ కాలపు అమ్మాయిలూ ఆభరణాల్లోనూ కొత్త దనం కోరుకుంటున్నారు. ఫ్యాషనబుల్‌గా, ఆధునికంగా కనిపించాలనే ఆరాటపడుతున్నారు. అందుకు అనుగుణంగానే డిజైనర్లూ ట్రెండీ జ్యుయలరీతో మగువల మనసు దోచుకుంటున్నారు. అలాంటి జ్యుయలరీలో గవ్వల నగలు గత కొంత కాలంగా ట్రెండ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. సముద్రపు గవ్వల్ని. త్రెడ్, సిల్వర్, రంగురంగుల పూసలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్. మిర్రర్ జ్యుయలరీని జతచేస్తున్నారు. గవ్వలతో పర్సనలైజ్‌డ్ నగల్నీ తయారు చేయించుకుంటున్నారు.

అలాంటి కొన్ని మోడ్రన్, స్టైలిష్ గవ్వల నగల డిజైన్లపై మీరూ ఓ లుక్కేయండి.






















# చినుకుల్లో కురులు జాగ్రత్త !

రోజుకో రకంగా మారుతోంది వాతావరణం. ఒకసారి ఎండైతే మరో నిమిషంలో వర్షం. ఇది మనల్నే కాదు కురుల్నీ ఇబ్బంది పెడుతుంది. ఫలితమే వెంట్రుకలు పొడిబారడం, గడ్డిలా తయారవడం, మాడుపై దురద, చుండ్రు వంటివన్నీ. వీటికి దూరంగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు పాటించేయాల్సిందే.

- . కొబ్బరినూనెలో అలోవెరా లేదా గ్రీన్‌టీ ఆకులు వేసి వేడిచేసి, తలకు పట్టించండి. దీన్ని వారానికి రెండుసార్లు రాస్తే వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా తయారవుతాయి. పొడిబారడం, చివర్లు చిట్లడం వంటి సమస్యలూ ఉండవు.
- వర్షాలకు తడిశారా? కాల్షియం, మెగ్నీషియం వంటి మినరల్స్ వాన నీటి ద్వారా వచ్చి చేరతాయి. ఇవి మాడుపై చేరి కుదుళ్లకు తేమ అందకుండా అడ్డుకుంటాయి. దీంతో జుట్టు గడ్డిలా తయారవడమే కాదు. ఊడటానికీ కారణమవుతాయి. కాబట్టి తడిచిన తర్వాత మైల్డ్ షాంపూతో తలస్నానం తప్పక చేయాలి. కండిషనర్ ఉపయోగించడమూ తప్పనిసరే.
- ఈ కాలం డ్రయర్‌లను వాడకపోవడమే మంచిది. అవి కురుల్లో తేమను దూరం చేస్తాయి. తువ్వాలును చుట్టి ఉంచి, నీరు కారడం ఆగాక గాలికి ఆరబెట్టడం మంచిది. సరైన దువ్వెనను ఎంచుకోవడమూ ప్రధానమే. చెక్క లేదా పెద్ద పళ్లున్న వాటినే ఉపయోగించాలి. ❑



**చెలి చిట్కా**

గులాబ్‌జామూన్‌పాకం మిగిలిపే అందులో కాసిన బ్రెడ్డు ముక్కలు వేయండి. పాకం వృథా కాదు.. కొత్త వంటకం రెడీ!

# అపోహాలు మాని చికిత్స చేయించుకోండి..


**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్ర: నా జీవితం నాకే భరంగా ఉంది. మానసిక కృంగుబాటు శారీరక బాధలు తట్టుకోలేక పోతున్నాను. భయం ఆందోళన, దిగులు, ఒత్తిడి, డిప్రెషన్ నన్ను పీల్చిపిప్పి చేస్తున్నాయి. ఇది టబుల్ బవుల్ సిండ్రోమ్ (ఐబిఎస్) గ్యాస్టిక్ ట్రబుల్, గుండెదడ, నీరసం నిస్సత్తువ వదలకుండా వేధనకు గురి చేస్తున్నాయి. మొత్తంగా చెప్పాలంటే నేనొక రోగాల పుట్టలా, సమస్యల గుట్టలా తయారయ్యాను. ఇవన్నీ వెరసి నాలో అనుమానం, అపనమ్మకం పెంచి పోషిస్తున్నాయి. ఇలాంటి జీవితం ఆత్మహత్యతో అంతం చేసుకుందామని ఒక్కొక్కసారి అనిపిస్తుంది. అయితే మా బాబుకు దిక్కులేకుండా పోతుందన్న భయంబ్రతికిస్తోంది. సైకియాట్రిస్టు ఇచ్చిన మందులు వేసుకుంటే తలతిరుగుతుంది. నిద్ర మత్తు వదలదు. అయితే వేసుకోకుంటే ఆలోచనలు, ఆందోళన ఆగడం లేదు. ఈ దశలో నా సమస్యలకు పరిష్కారం ఉందో లేదో తెలియడం లేదు. నా వయస్సు 35 సంవత్సరాలు. బి.టెక్ చదివాను. పదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాను. పెళ్లయిన ఏడాదికి బాబు పుట్టాడు. అతనికి ఇప్పుడు ఆరేళ్ళు. నా భర్త కూడా బిటెక్ చదివి ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నారు. నేను కూడా పెళ్లికి ముందు ఉద్యోగం చేసేదానిని. గర్భందాల్చిన తరువాత దాదాపు ఎనిమిది నెలలు ఉద్యోగం చేశాను. బాబు పుట్టిన తరువాత మానసిక శారీరక సమస్యలు ముసురుకోవడంతో ఉద్యోగం చేయలేక తిరిగి ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు ఉదయమే భర్త ఆఫీసుకు, బాబు స్కూలుకు వెళ్ళిపోతే ఒంటరిగా ఉండవలసివస్తోంది. ఒంటరిగా ఉన్నప్పుడు ప్రతికూల ఆలోచనలు మరింత ఎక్కువ అవుతున్నాయి. వంట చేస్తున్నా, టివి చూస్తున్నా ఏవోవో పిచ్చి ఆలోచనలు మదిలో మెదలి భయపెడుతున్నాయి. మూడేళ్ళ క్రితం ఒక సైకియాట్రిస్టును కలిసి చికిత్స తీసుకున్నాను. ఆయన ఇచ్చిన మందులు వేసుకుంటే విపరీతమైన నిద్రమత్తు ఆవహించేంది. అలాగే తల తిరిగేది. దాంతోఒకటి రెండు సార్లు ఆయన వద్దకు వెళ్ళితే డోస్ తగ్గించారు. అయినా ఆయన ఇచ్చిన మందులు నాకు పడక పోవడంతో మానేశాను. ఒక ఆయుర్వేద డాక్టరును కలిసి మందులు వాడుతున్నాను. ఆయన ఇచ్చిన మందులవల్ల ఐబిఎస్ గ్యాస్ కొంత తగ్గింది తప్ప మిగిలిన బాధలు ఏ మాత్రం తగ్గలేదు. తరువాత ఒక గురువుగారితో కలసి యోగ, ధ్యానం సాధన చేస్తున్నాను. ధ్యానం చేసినంతసేపు కొంత ప్రశాంతత కనిపిస్తోంది తప్ప పూర్తి ఉపశమనం కనిపించడం లేదు. మామూలు వైద్యుల వద్దకు వెళితే ఏవో మందులు రాసిచ్చి, సైకియాట్రిస్టును కలవమని సలహా ఇస్తున్నారు. నా స్నేహితులు కొందరు సైకియాట్రిస్టు కంటే సైకాలజిస్టు మేలని చెపుతున్నారు. సైకియాట్రిస్టు అయితే మత్తుమాత్రలు ఇస్తారని, సైకాలజిస్టు కౌన్సెలింగ్ చేసి తగ్గిస్తారని అంటున్నారు. ఎవరి దగ్గరకు వెళ్లాలన్నా భయం వేస్తోంది పైగా నా బాధలను ఎవరు తీరుస్తారో అర్థం కావడం లేదు. ఈ సమస్యల వల్ల నేను భర్త, అత్త, మామలను పట్టించుకోవడం లేదు. పైగా వారికి నేను ఒక సమస్యగా మారిపోయాను. ఈ దశలో నాకు సరైన మార్గం చూపగలరు. **- లక్ష్మీప్రియ, కర్నూలు.**


జ: అమ్మా, మీరు తీవ్రమైన మానసిక, శారీరక రుగ్మతలతో బాధపడుతున్నారని అర్థమవుతున్నది. దీనికి ప్రధాన కారణం రసాయనాల అసమతుల్యత, ప్రతికూల ఆలోచనలు అని చెప్పవచ్చు. మీ సమస్యల చరిత్ర పరిశీలిస్తే మీ బాబు పుట్టిన తరువాతనే ప్రారంభమయ్యాయని అర్థమవుతున్నది. ఇందులో కొన్ని సమస్యలు మీరు గర్భవతిగా ఉన్నప్పుడే ప్రారంభమై ఉంటాయని నా భావన. అంటే మీరు ప్రీనేటర్ డిప్రెషెన్ ఎదుర్కొని ఉంటారని అనుకుంటాను. బాబు పుట్టిన తరువాత పోస్ట్ నేటల్ డిప్రెషన్ కొనసాగింది. అని భావించవలసింది. భయం, ఆందోళన, ఒత్తిడి, నీరసం, నిస్సత్తువ లంటి సమస్యలన్నీ ఆ లక్షణాలే. కాగా తీవ్రమైన ఆందోళన వల్ల మీలో ఇది టబుల్ బవుల్ సిండ్రోం తలెత్తి ఉంటుంది. అలాగే ఒత్తిడి ఆహార లోపాలవల్ల గ్యాస్టిక్ సమస్య వచ్చి ఉంటుందని భావిస్తున్నాను. అయితే డాక్టరు లేదా క్లినికల్ సైకాలజిస్టు పరీక్షలు చేస్తే తప్ప స్పష్టమైన కారణాలు చెప్పలేము. కారణాలు ఏవైనప్పటికి మీ లక్షణాలను బట్టి మీరు డిప్రెషన్‌తో బాదపడుతున్నారని చెప్పక తప్పదు. సాధారణంగా మానసిక సమస్యలలో ఎక్కువ భాగం ప్రాథమికదశలో గుర్తించి కౌన్సెలింగ్ చేయించుకుంటే తగ్గే అవకాశాలు ఉంటాయి. అది కూడా ఒక మోస్తరు సమస్యగా ఉన్నప్పుడు మాత్రమే కౌన్సెలింగ్ సరిపోతుంది. మానసిక రుగ్మతలు తీవ్రస్థాయికి చేరుకున్నప్పుడు తప్పని సరిగా



సైకియాట్రిస్టు ద్వారా చికిత్సచేసుకోవాలి. సైకియాట్రిస్టు నిద్రమాత్రలు, మత్తుమందులు ఇస్తారన్నది కేవలం అపోహ మాత్రమే. కొన్ని మందుల వల్ల నిద్రరావడం మత్తుగా ఉండటం సహజమే. అంత మాత్రాన అవి నిద్రమాత్రలు కావు. మీలోని రసాయనాల అసమతుల్యతను తగ్గించడానికి ఆ మాత్రలు లేదా మందులు ఉపయోగపడుతాయి. గుర్తించండి. కాగా యోగ, ధ్యానం సహామకారిగా ఉపయోగపడుతాయి. తప్ప మందులకు ప్రత్యామ్నాయం కాదు. కౌన్సెలింగ్ ద్వారా మంచి ప్రయోజనాలు ఉంటాయి తప్ప తీవ్రమైన రుగ్మతలను మందులు వాడకుండా తగ్గించలేము. ఇతర వైద్య పద్ధతులకంటే ఆల్లోపతి వైద్యం మానసిక రుగ్మతలకు మంచిదని నా భావన. కాబట్టి అపోహాలు మాని సైకియాట్రిస్టు ద్వారా చికిత్సప్రారంభించండి. కౌన్సెలింగ్ చేయించుకుంటూ యోగ, ధ్యానల సాధన చేయండి. ❑

**ఆధ్యాత్మికం**

# శిక్ష తప్పదు గాక తప్పదు !



**శతృత్వము,** ఖూనీ చేసిన దోషము చెల్లించి తీరవలయును. దాని నుంచి తప్పించుకొను మార్గమే లేదు' అన్నారు. ఈ మూడు అనగా రుణము, శతృత్వము, ఖూనీలను చేసిన, ఆ కర్మల నుండి ఆ జన్మలో తప్పించుకొని, మరు జన్మలో తప్పించుకొనుట అసాధ్యము. 'రుణనుబంధ రుపేణా పశుపత్ని సుతాలయా' అని అంటారు. శతృత్వము విచిత్రంగా ఉంటుంది.

బాబా ఆ విషయమూ జనవరి 18,1012న ఒక కథను వినిపించారు.

'ఒక చోట ఒక అంధుడు ఉండేవాడు. అతను తకియా దగ్గరే ఉండేవాడట. ఒక మనిషి అతని భార్యకు ఆశ చూపి వశపరచుకొని ఆ అంధుడిని హత్యచేశాడట. చావడి వద్ద నాలుగు వందల మంది గుమిగూడి అతడిని తిట్టి అతని తలను తీయించదలచుకున్నారట. ఉరి తీసేవాడు ఈ అజ్ఞను పాలించాడట. కానీ దాన్ని కేవలం తన విధి నిర్వహణగా గాక, ఏదో ఉద్దేశం మనసులో పెట్టుకుని చేశాడట. కనుక తరువాత జన్మలో ఆ హంతకుడు ఉరి తీసేవాడి కొడుకుగా పుట్టాడట'. ఇది సాయి చెప్పిన కథ. ఇక్కడ ఒక వ్యక్తి దుష్టుడు వేరొకరి భార్యను లొగదీసుకున్నాడు. ఇంకా హత్య చేశాడు. ఆ దుష్టుడు తన దుష్టకార్యానికి ఈ జన్మలోనే శిక్షను పొందాడు. చేసిన హత్య నుండి తప్పించుకొను మార్గమే లేదు. ఈ జన్మలో తప్పించుకొన్నను రాబోవు జన్మలలో అందుకు తగిన శిక్షను అనుభవించవలెను. ఆ దుష్టుడు ఉరి తీయబడ్డాడు. ఇంకను సాయిబాబా కథను చెప్పుచున్నాడు. కనుక ఆ తరువాత జరిగిన జన్మను కూడా చెప్పగలడు. కనుక ఈ కథను సాగించినాడు. ఇప్పుడు ఉరితీయువాని ప్రక్తి వస్తుంది. ఉరి తీయుట అతని వృత్తి . ఉరి తీయువానికి, ఉరి పడిన వానికి వైరము ఉన్నది. ఉరి తీయువాడు ఆ వైరమును మనసులో ఉంచుకొని కక్ష సాధింపు చర్యగా ఉరి తీసినాడు. ఇది శిక్షార్హమే. ఉరి తీయువాని ద్వేషమునకుతగిన ఫలితమును ఈ జన్మలోనే కలిగినది. తనకు అయిష్టమైన వ్యక్తియే కుమారుడుగా పుట్టినాడు. ఉరి తీయువాడు అట్లుగాక నిర్వహణగా ఉరి తీసిన ఈ విరోధికి బదులు వేరొక సజ్జనుడు పుట్టి ఉండేవాడు. ఇప్పుడు తప్పనిసరిగా తాను అయిష్టపడి విరోధిగా భావించిన వానినే కుమారునిగా భావించి, ప్రేమించి, పోషించవలసిన స్థితి కలిగింది. కాబట్టి ఎట్టి పరిస్థితులలోను హత్యను, రుణమును, శతృత్వమును మనసులోనికి, మాటలలోనికి, ఆచరణలోనికి రానీయకుందురు గాక!

**- యం.పి.సాయినాథ్**






## ఐసిసి ర్యాంకింగ్స్‌లో కోహ్లీ ర్యాంక్ పైపైకి!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి విడుదల చేసిన టి20 ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ పైపైకి ఎగబాకాడు. 10290 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు ఆసియాకప్ 2022లో సెంచరీచేసిన కోహ్లీ ఆటోర్నీలో ఐదు మ్యాచ్‌లు ఆడి 276 పరుగులుచేసాడు. ఇందులో రెండు అర్ధశతకాలుకూడా ఉన్నాయి. దాంతో టి20 ర్యాంకింగ్స్‌లో ఏకంగా 14 స్థానాలు పైకి ఎగబాకిన విరాట్‌కోహ్లీ 15వ స్థానంలో నిలిచాడు. టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 810 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. భారత్‌నుంచి సూర్యకుమార్‌యాదవ్‌కి మాత్రమేటాప్10లో చోటు దక్కింది. ఆతడు 755 పాయింట్లతో నాలుగోస్థానంలో నిలిచాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 606 పాయింట్లతో 14వ స్థానంలో ఉండగా విరాట్‌కోహ్లీ ఖాతా లో 599 పాయింట్లు వచ్చాయి. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్ 682 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. గతవారంవరకూ ఆరోస్థానంలో ఉన్న భువీ ఒకస్థానం దిగజారాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ 692 పాయింట్లతో ఏడునుంచి ఆరోస్థానానికి వచ్చాడు. ఇక ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్ధిక్ పాండ్య ఒక్కటే టాప్‌పదిలో భారత్‌తరపున చోటు దక్కించుకున్నాడు.

## అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు రాబిన్ ఉతప్ప గుడ్‌బై

**ముంబై:** భారత వెటరన్‌క్రికెటర్ రాబిన్ ఉతప్ప బుధవారం తాను క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్‌ప్రకటిస్తున్నట్లుప్రకటించాడు. 2006లో భారత జట్టులోకి ప్రవేశించిన రాబిన్ 2015లో చివరిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కానీ ఐపిఎల్ లోమ ఆత్రం ఈ ఏడాదివరకూ రాబిన్ ఊతప్ప కొనసాగాడు. సుదీర్ఘ క్రికెట్‌కెరీర్‌లో రాబిన్ ఊతప్ప 46 వన్డేలు, 13 టి20 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే ఐపిఎల్‌లో 205 మ్యాచ్‌లు ఆడాడు. ఓపెనర్‌గా కెరీర్‌ని ప్రారంభించిన రాబిన్ ఊతప్ప ఆ తర్వాత ఫస్ట్‌డౌన్ మిడిలార్డర్‌కి మారాడు. జట్టు అవసరాలమేరకు ఏస్థానంలో బ్యాటింగ్‌చేయగల ప్లేయర్‌గా గుర్తింపుపొందాడు. కానీ గాయాలు పేలవ ఫామ్ ఆతని కెరీర్‌ని దెబ్బతీసింది.

## బిసిసిఐ అధ్యక్షకార్యదర్శుల పదవీకాలం పెంపు

### బిసిసిఐ రాజ్యాంగ సవరణలకు సుప్రీం ఆమోదం




**న్యూఢిల్లీ:** బిసిసిఐ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, సెక్రటరీ జైషాల పదవీకాలం పొడిగించేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈమేరకు కూలింగ్ ఆఫ్ పీరియడ్‌ను తొలగిస్తూ బిసిసిఐచేసిన రాజ్యాంగసవరణలకు సర్వోన్నత న్యాయస్థానం ఆమోదముద్రవేసింది. రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్ల పాలక మండలిలో పనిచేసినప్పటికీ బిసిసిఐలో వరుసగా రెండుసార్లు పదవుల్లో కొనసాగవచ్చని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. బిసిసిఐ రాజ్యాంగం ప్రకారం ఏ ఆఫీస్ బేరర్ అయినా రెండు వరుసపర్యాయాల తర్వాత తప్పనిసరి విరామం తీసుకో వాలి. రాష్ట్రసంఘం అయినా బిసిసిఐలో అయినా లేదా రెండింటిలో కలిపి అయి నా వరుసగా రెండుసార్లు మూడేళ్లచొప్పున పదవుల్లో ఉన్నవాళ్లు అదేక్రమంలో మూడోసారి పదవుల్లో ఉండేందుకు వీలులేదు. మూడేళ్లు విరామం తీసుకుని మళ్లీపోటీచేయవచ్చు. రాష్ట్రంలో ఒక పర్యాయం ఆ వెంటనే బిసిసిఐలో ఓ పర్యాయం ఆఫీస్ బేరర్‌గా ఉంటే వరుసగా రెండుపర్యాయాలు పదవిలో ఉన్నట్లే లెక్క. ఈ నిబంధనలను అమలుచేస్తే అధ్యక్షుడు గంగూలీ కార్యదర్శి జైషా పదవుల్లో కొనసాగలేరు. ఈ క్రమంలోనే ఈ కూలింగ్ పీరియడ్‌ను తొలగిస్తూ 2019 డిసెంబరులోజరిగిన బిసిసిఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదనలుచేసారు.

దీంతో 70 ఏళ్ల వయోపరిమితినికూడా బిసిసిఐ వ్యతిరేకించింది. ఈ మేరకు కొత్తప్రతిపాదనలకు సుప్రీంకోర్టుఅనుమతికోరుతూ 2020 ఏప్రిల్‌లో బిసిసిఐ పిటిషన్‌దాఖలుచేసింది. కరోనాకారణంగా రెండేళ్లపాటు ఆలశ్యం అయిన ఈ పిటిషన్‌పై సుప్రీం విచారణ చేపట్టి బుధవారం తీర్పుచెప్పింది. ప్రస్తుతం బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్న సౌరభ్ గంగూలీ, 2019 అక్టోబరులో ఈ బాధ్యతలుచేపట్టారు.

ఇద్దరికీ వచ్చే అక్టోబరు నాటికి పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడం గమనార్హం. ఈ పదవిచేపట్టేందుకుముందు గంగూలీ బెంగాల్‌క్రికెట్‌అసోసియేషన్‌లోపనిచేసారు. అటు సెక్రటరీజైషా కూడా గుజరాత్‌క్రికెట్ అసోసియేషన్‌లో పనిచేసారు. బిసిసిఐ రాజ్యాంగంలోప్రస్తుతం అమలులో ఉన్న లోథా కమిటీ సిఫారసులమేరకు రాష్ట్ర అసోసియేషన్, బిసిసిఐలో పదవుల్లో ఉన్నవారు వెంటనే పోటీచేయడానికి వీలులేదన్న నిబంధన ఉంది. సవరించేందుకు బిసిసిఐ సుప్రీంను ఆశ్రయించింది. విచారణచేపట్టిన న్యాయస్థానం బుధవారం కీలక తీర్పుచెప్పింది. ఆఫీస్‌బేరర్లు వరుసగా 12 ఏళ్లపాటు రాష్ట్ర అసోసియేషన్‌లో ఆరేళ్లు, బిసిసిఐలో ఆరేళ్లు పదవుల్లో కొనసాగవచ్చని ఉత్తర్వులు జారీచేసింది.



## పెళ్లిపీటలెక్కుతున్న క్రికెటర్ వేదా

**ముంబై:** భారత మహిళా క్రికెటర్ వేదా కృష్ణమూర్తి త్వరలో పెళ్లిపీటలు ఎక్కుతోంది. కర్ణాటక రంజీ ప్లేయర్ అర్జున్ హోయసలను ఆమె వివాహమాడుతోంది. సోషల్‌మీడియాలో ఆ జంట స్వయంగా పంచుకుంది. ఇద్దరు కలిసి ఉన్న ఫోటోలను కూడా షేర్‌చేసారు. కర్ణాటకలోని ప్రకృతి అందాలమధ్య వేదా అర్జున్ దిగిన ఫోటోలు అభిమానులను ఆకర్షిస్తున్నాయి. 18వ తేదీ బెంగళూరులో వీరి వివాహనిశ్చితార్థం జరుగుతుంది. ఈ వేడుకకు ముందు అర్జున్, వేద తీసుకున్న ఫోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. వేదకృష్ణమూర్తి ముందు మోకరిల్లి ఆమెకు అర్జున్‌ప్రపోజ్‌చేస్తున్న ఫోటోను ఫ్యాన్స్ ఎక్కువ లైక్‌చేస్తున్నారు. ఆఫోటోకు ఆమె ఎస్‌చెప్పింది అని అర్జున్ క్యాప్షన్‌పెట్టాడు. ఎడమచేతి బ్యాటర్ అయిన అర్జున్ రంజీలో కర్ణాటక తరపున ఆడాడు. రంజీలో చివరిసారిగా 2016లో మహారాష్ట్ర, కర్ణాటకమధ్య మొహాలిలోని పంజాబ్‌క్రికెట్ అసోసియేషన్, బింద్రా స్టేడియంలో జరిగినమ్యాచ్‌లో ఆడాడు. చివరిసారిగా శివమొగ్గ లయన్స్ తరపున కర్ణాటక ప్రీమియర్‌లీగ్‌లోకనిపించాడు. వేదా కృష్ణమూర్తి ప్రస్తుతం మహిళా జట్టులోలేదు. ఇప్పటివరకూ మొత్తం 48 వన్డేలు, 76 టి20లు ఆడింది. ఇంగ్లండ్‌మహిళల ప్రపంచకప్, 2020 మహిళల టి20 కప్‌లో ఫైనల్‌కు చేరిన భారత్ టీమ్‌లో ఆమెసభ్యురాలు.

## మాజీ కెప్టెన్ ధోనీపై క్రికెటర్ పాండే ఆరోపణలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీకెప్టెన్, సిఎస్కేకెప్టెన్ ఎంఎస్‌ధోనీవల్లనే తన కెరీర్ నాశనం అయిందని ధోనీ తనకు ఛాన్స్‌లు ఇచ్చి ఉంటే ఇపుడు తన కెరీర్ మరోలా ఉండేదని క్రికెటర్ ఈశ్వర్‌పాండే ఆరోపణలుచేసాడు. టీమిండియా ఆటగాడు ఈశ్వర్‌పాండే అంతర్జాతీయ క్రికెట్‌కు ఫాస్ట్‌బౌలర్‌గా గుడ్‌బై చెప్పాడు. ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే రిటైర్మెంట్ ప్రకటించాడు. 2013లతో భారత జట్టులోకి వచ్చిన ఈమధ్యప్రదేశ్‌క్రికెటర్ పాండే అన్ని పార్మాట్లనుంచి రిటైర్ అయ్యాడు. భారతజట్టులోకి ఎంపికయినా ఒక్క అంతర్జాతీయ మ్యాచ్‌కూడా ఆడలేకపోవడానికి ధోనీయే కారణమన్నాడు. ధోనీ నాకు అవకాశాలు ఇచ్చి ఉంటే తన కెరీర్ మరోలా ఉండేదని, అప్పుడు నా వయసు 24 ఏళ్లని, ఫిట్‌నెస్ గొప్పగా ఉందని, అప్పుడు ధోనీబాయ్‌నాకు టీమ్ ఇండియాలో ఛాన్స్ ఇస్తే నేను నాదేశంకోసం రాణించేవాడినని కానీ సరైన అవకాశాలు రాలేదన్నాడు. ఒక్క అంతర్జాతీయ మ్యాచ్‌కూడా ఆడని పాండే దేశవాళీ మ్యాచ్‌ల్లోమాత్రం పర్లేదనిపించాడు. ఐపిఎల్‌లో 25 మ్యాచుల్లో 18వికెట్లు తీసి, 75ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌ల్లో 263 వికెట్లు తీసాడు. 2013లో న్యూజిలాండ్‌పర్యటనలో ఈశ్వర్‌పాండే టెస్టుజట్టులోచోటు సాధించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడని, కానీ తుదిజట్టులో తనకు ఛాన్స్ ఇవ్వలేదన్నాడు. తర్వాత మళ్లీజట్టులోకి రానేలేదు. ఐపిఎల్‌లో2014లో సిఎస్కే, 2016లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ జట్లతరపున ఆడాడు. అక్కడకూడా రాణించలేకపోవడంతో అవకాశాలు రాలేదు.



## మిడిలార్డర్ వైఫల్యంపై బిసిసిఐ సీరియస్

### కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పైనా గుస్సా

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లో దారుణంగా విఫలం అయిన టీమిండియా ఆటతీరును బిసిసిఐ సమగ్ర సమీక్షచేసింది. బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, సెక్రటరీజైషాలు కప్ వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తేలింది. మిడిల్ ఓవర్లలో స్లోబ్యాటింగే భారత జట్టును దెబ్బతీసిందని తమ సమీక్షలో గుర్తించారని కోచ్ రాహుల్‌ద్రవిడ్‌ను కూడా మందలించినట్లు సమాచారం. టి20 ప్రపంచకప్‌సమీపిస్తున్న నేపథ్యంలో ఈసమస్యను తక్షణమే పరిష్కరించాలని బోర్డు పెద్దలు టీమ్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ప్రపంచకప్‌ముందు ఈపరాజయం టీమిండియా లోపాలను ఎత్తిచూపించింది. ఓటమిని సీరియస్‌గా తీసుకున్న బిసిసిఐ పెద్దలు సెలక్టర్లు, టీమ్‌మేనేజ్‌మెంట్‌తోకలిసి సమీక్ష చేసారు. ఆసియాకప్ వైఫల్యంపై సమీక్షించిన బోర్డు సమస్యలకంటే పరిష్కారాలకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. టి20 ప్రపంచకప్‌లో మరింత మెరుగ్గారాణించడానికి కావాల్సిన విషయాలేచర్చించింది. మిడిల్ ఓవర్లలో స్లోబ్యాటింగ్‌పై దృష్టిపెట్టింది. ఏడునుంచి 15 ఓవర్లమధ్య స్పిన్నర్లను ఎదుర్కొనడంలో బ్యాటర్లు ఇబ్బందులుపడుతున్నట్లు గుర్తించింది. ఈసమస్య తక్షణమే పరిష్కారం కావాలని బిసిసిఐ ఆదేశించింది. ఆసియాకప్ 2022 టోర్నీలో భారత్ మిడిల్ ఓవర్లలో నెమ్మదిగా ఆడింది. పాకిస్థాన్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఏడునుంఇచ 15 మిడిల్‌ఓవర్లలో 59 పరుగులుచేసి మూడు వికెట్లునష్టపోయింది. హాంకాంగ్‌పై 62 పరుగులుచేసిన రోహిత్‌సేన సూపర్‌ఫోర్‌లో పాక్‌తో వికెట్‌నష్టానికి 62 పరుగులేచేసింది. శ్రీలంకతో 78 పరుగులుచేసింది. మిడిల్‌ఓవర్లలో ఇదే మంచి బ్యాటింగ్ అని చెప్పాలి. అయితే కోహ్లీక్రీజులో ఉండటంవల్లనే ఈపరుగులువచ్చాయి. అయితే మిడిలార్డర్‌లో పంత్, హార్ధిక్ వైఫల్యాలు జట్టును ముంచేసాయి.

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 14:** తాజాగా మార్కెట్లోకి ఐపిఒగా వస్తున్న కంపెనీ హర్ష ఇంజినీర్స్ ఇంటర్నే షనల్. ఐపిఒ బుధవారం పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. సెప్టెంబరు 17 వరకు ఈ ఇష్యూలో ఇన్వెస్టర్లు షేర్ల కోసం అప్లై చేయవచ్చు. హర్ష ఇంజినీర్స్ ఇంటర్నేషనల్ ఐపిఒ ధర ఒక్క షేరుకు రూ.341-330గా నిర్ణయించబడింది. కంపెనీ ఐపిఒలో రూ.455 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయనుంది. ఐపిఒలో

### హర్ష ఇంజినీర్స్ ఐపిఒ

ఇప్పటికే ఉన్న వాటాదారుల ద్వారా రూ.300 కోట్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం హర్ష ఇంజినీర్స్ షేర్లు బుధవారం గ్రే మార్కెట్లో రూ.210 ప్రీమియంతో అందుబాటులోకి వచ్చింది. కంపెనీ షేర్లను సెప్టెంబరు 26, 2022 బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయవచ్చు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా రాజేంద్ర షా




రూ.66.75 కోట్లు, హరీష్ రంగ్‌వాలా రూ.75 కోట్లు, పిలక్ షా 16.50 కోట్ల రూపాయల చారుశీల రంగ్‌వాలా రూ.75 కోట్లు, నిర్మలా షా 66.75 కోట్ల రూపాయల షేర్లను విక్రయించనున్నారు. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయన్ని అప్పుల చెల్లింపులు, కొత్త యంత్రాల కొనుగోలు, మౌలిక సదుపాయాల మరమ్మతులు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, ఇప్పటికే ఉన్న ఉత్పత్తి సౌకర్యాల పునరుద్ధరణ వంటి అవసరాల కోసం వినియోగించనుంది.

## 11 నెలల కనిష్టానికి టోకు ధరల సూచి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. ఆగస్టులో పదకొండు నెలల కనిష్టస్థాయి 12.41 శాతానికి దిగొచ్చింది. ఆహార పదార్థాలు, తయారీ ఉత్ప త్తుల ధర లు దిగిరావడంతో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు పేర్కొన్నాయి. అయిన ప్పటికీ వరుసగా 17వ నెల కూడా రెండంకె లపైనే ఉండడం విశేషం. అంతకు ముందు జులైలో డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం 13.93 శాతంగా, గతేడాది ఆగస్టులో 11.64 శాతంగా నమోదైంది. ఈ యేడాది మేలో టోకు ద్రవ్యోల్బణం రికార్డుస్థాయిలో 15.88 శాతానికి చేరుకున్న తర్వాత క్రమంగా తగ్గ ముఖం పడుతోం ది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మినరల్ ఆయిల్స్, ఫుడ్ ఆర్టికల్స్, ముడి పెట్రోలియం, సహజవాయువు, బేసిక్ మెటల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రోడక్ట్స్, విద్యుత్, ఆహారపదార్థాల ధరలు గత నెలలో పెరిగాయి. ఆహార పదార్థాలకు సంబంధించి టోకు ధరల ద్రవ్యోల్బణం 12.37 శాతానికి పెరిగింది. ఆగస్టులో కూరగాయల ధరలు 22.29 శాతం పెరిగాయని గణాంకాలు పేర్కొన్నాయి. తయారీ వస్తువుల విభాగం 7.51శాతంగా ఉంది. ఇక సమీక్షించిన నెలలో ఇంధన, విద్యు త్ ద్రవ్యోల్బణం జులై 43.75 శాతం నుంచి 43.75శాతం నుంచి 33.67శాతానికి తగ్గింది. కాగా ఇటీవల విడుదలైన ప్రభుత్వ గణాం కాల్లో ఆగస్టు నెల రిటైల్ ద్రవ్యోల్బణం వరుసగా ఎనిమిదో నెలా ఆర్‌బిఐ లక్ష్యం కంటే ఎక్కువగా 7శాతానికి పెరిగిన సంగతి విదితమే.

## ఐఫోన్ యూజర్లకు అలర్ట్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** ఐఫోన్ వాడే వాళ్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అప్పు చేసైనా ఐఫోన్ కొనాలనుకునే వారు కూడా పెరుగుతున్నారు. అయితే తాజాగా ఐఫోన్ యూజర్లకు భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కొన్ని ఆపిల్ ప్రొడక్ట్స్‌లో బలహీనతల కారణంగా సైబర్ దాడులకు దారి తీస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్-ఇన్) ఆపిల్ యూజర్లకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రతి ఆపిల్ వినియోగదారుడు తమ తమ ప్రొడక్ట్స్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలని కోరింది. ఆపిల్ ప్రొడక్ట్స్‌లో అనేక బలహీనతలు కనిపించాయి. వాటి కారణంగా సైబర్ దాడులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. వాటి కారణంగా దాడి చేసిన వ్యక్తి మీ డాటాను దొంగలించడమే కాకుండా మీ వస్తువుపై పూర్తి అధికారం సాధించగలుగుతాడు. ఆర్బిటరీ కోడ్‌ను క్రియేట్ చేయగలుగుతాడు. వాటితో పాటుగా టార్గెట్ చేసిన వస్తువు సెక్యూరిటీ నిబంధనలను బైపాస్ చేయగలుగు తాడు' అని ఏజెన్సీ తన అడ్వైసరీలో పేర్కొంది. అంతే కాకుండా ఐఫోన్ 8 మోడల్‌తో వచ్చిన ఐఓఎస్ 16 కన్నా ముందు ఐఓఎస్ వెర్షన్ ఫోన్‌లలో ఈ బలహీనతలు ఉన్నాయని, ఈ పరికరాల జాబితలో ఐఓఎస్, ఐపాడ్‌ఓఎస్ వెర్షన్ 15.7 కన్నా తక్కువ డివైస్‌లు ఉన్నాయని ఏజెన్సీ తెలిపింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 130 |
| డ్రెస్డ్ | (Dressed) | 152 |
| విత్ స్కిన్ | (with skin) | 220 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 251 |

## దిగివస్తున్న వంటనూనె ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశంలో పండగల సీజన్ మొదలైంది. దీపావళికి వంటనూనెల విషయంలో సామాన్యులకు ఊరట కలిగే అవకాశం ఉంది. దేశంలో ఎడిబుల్ ఆయిల్ ధరలు భారీగా తగ్గనున్నాయి. భారత్‌లో ఆగస్టు నెల నాటికి పామాయిల్ దిగుమతి 87 శాతం పెరిగింది. సెప్టెంబర్ నెలలో 10 లక్షల టన్నుల వంటనూనెల దిగుమతి అయ్యే అవకాశం ఉంది. అందువల్ల దేశంలో పెద్ద సంఖ్యలో ఎడిబుల్ ఆయిల్ అందుబాటులో ఉంటుంది. ఇది నూనెల ధరపై ప్రభావం చూపుతుంది. ఆగస్టులో జరిపిన నూనె దిగుమతులు గత 11 నెలలోనే అత్యధికం. పండగల డిమాండ్‌కు అనుగు ణంగా వ్యాపారులు ముందుగానే తగిన ఏర్పాటు చేసు కుంటున్నారు. ఇండస్ట్రియల్ వినియోగదారుల నుంచి మాత్రమే కాకుండా రిటైల్ వినియోగం కూడా భారీగానే పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.